*Volume III*

*No.* 2

12*th March*, 1963.

(*Tuesday*)

21*st Phalgun* 1884 *S. E.*

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

—:o:—

## Official Report

—:o:—

CONTENTS.

| | PAGES |
|---|---|
| Oral Answers to Questions: .. | 199-233 |
| Papers laid on the Table: | |
| Rules and Amendments under Section 69 (1) of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act 1959 .. | 233-234 |
| The Andhra Pradesh (Telangana Area) District Municipalities (Payment of Bills and Charges) Rules 1962 ... | 234 |
| Annual Financial Statement (Budget) for the year 1963—1964-Voting of Demands for Grants: | |
| Demand No. XXIX-Interest on Capital Outlay on Multipurpose River Schemes Rs. 3,39,41,000.<br>Demand No. XXX-Irrigation Rs. 7,89,09,700.<br>Demand No. XLVI-Capital Outlay on Multipurpose River Schemes-Rs. 18,53,70,600.<br>Demand No. XLVII-Capital Outlay on Irrigation-Rs. 6,81,27,000.<br>Demand No. XXXI-Electricity-Rs. 3,26,88,000.<br>Demand No. XLVIII-Capital Outlay on Electricity Rs. 6,09,66,600.<br>(Not concluded). | 234-299 |

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES

## OFFICIAL REPORT

*Twenty-eighth day of the Second Session of the Andhra Pradesh Legislative Assembly*

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

**Tuesday, the 12th March, 1963.**

The House met at Half past Eight of the Clock.

[*Mr. Speaker in the Chair*]

### ORAL ANSWERS TO QUESTIONS

*Laoni Land in Telangana Region.*

1323—

*1567 (1516) Q.—*Sri A. Ramachandra Reddy (Bhoongiri)* :- Will the hon. Minister for Revenue be pleased to state :

(a) the taluk-wise extent of laoni land in Telangana region for which pattas have been issued so far in favour of the cultivators of the said lands;

(b) the extent of the land (still available) for which pattas have not been issued;

(c) whether it is a fact that penalty at the rate of ten times has been levied on the poor ryots and agricultural labourers cultivating the laoni lands, during the jamabandi this year ;

(d) whether it is a fact that no penalty was levied so severely in Telangana so far ;

(e) whether the Government will consider to cancel the said penalties levied this year during jamabandi in view of economic backwardness of Telangana; and

(f) the steps proposed to be taken by the Government for issuing the pattas to the cultivators of the said laoni lands ?

*The Minister for Revenue* (*Sri N. Ramachandra Reddy*) (a), (b), (c), (d), (e), and (f), A statement is placed on the Table of the House.

*Statement Placed on the Table of the House.*

INFORMATION REGARDING EXTENT OF LAONI

| Sl. No. | The talukwise extent of laoni land in Telangana region for which pattas have been issued so far in favour of the cultivators of the said lands. | | | | The extent of land (still available) for which pattas have not been issued. | |
|---|---|---|---|---|---|---|
| | Name of the Taluk | Dry. | Wet. | Dry & Wet Total | Dry. | Wet. |
| 1. | 2 | 2(a) | 2(b) | 2(a)&2(b) | 3 | 3(a) |
| 1. | *Hyderabad.* | | | | | |
| | Hyderabad (west) | 3,919.11 | 48.00 | 3967.11 | | |
| | Chevella | 3,912.18 | nil | 3912.18 | | |
| | Vicarabad | 8,470.10 | nil | 8470.10 | | |
| | Pargi | 8,226.04 | nil | 8266.04 | 6427.12 | 5.04 |
| | Tandur | 4,153.09 | 160.00 | 4313.09 | | |
| | Medchal | 2,846.35 | 121.22 | 2968.17 | | |
| | Hyderabad (East) | 3,809.08 | nil | 3809.08 | | |
| | Ibrahim-patam | 6,242.18 | 39.06 | 6281.24 | | |
| | | 41,619.33 | 368.28 | 41988.21 | | |

LAND FOR WHICH PATTAS HAVE BEEN ISSUED

| Dry & Wet Total. | Whether it is a fact that penalty at the rate of 10 times has been levied on the poor ryots and agricultural labourers cultivating the laoni lands during the Jamabandi this year. | Whether it is a fact that no penalty was levied so severely in Telangana so far. | Whether the Govt. will consider to cancel the said penalties (*ie.* item 5 & 6) levied this year during Jamabandi in view of economic backwardness of Telangana. | The steps proposed to be taken by the Govt. for issuing the pattas to the cultivators of the said laoni lands. |
|---|---|---|---|---|
| 3&3(a) | 4 | 5 | 6 | 7 |
| 6482.16 | No | No | Does not arise. | No patta of the remaining land can be granted in view of the general ban on grant of land. |

| 1. | 2 | 2(a) | 2(b) | 2(a)&2(b) | 3 | 3(a) |
|---|---|---|---|---|---|---|
| 2. | *Nalgonda.* | | | | | |
| | Nalgonda | — | — | 4912.08 | ... | ... |
| | Suryapet | — | — | 1440.18 | ... | ... |
| | Miryalaguda | — | — | 1734.81 | | |
| | Huzurnar | — | — | 3553.05 | | |
| | Devarkonda | — | — | 5997.32 | | |
| | Bhongir | — | — | 4158.02 | | |
| | Ramannapet | — | — | 2065.26 | | |
| | | | | 23862.02 | | |
| 3. | *Karimnagar.* | | | | | |
| | Karimnagar | 3356.29 | 832.27 | 4189.16 | 25.34 | 53.24 |
| | Huzurabad | 1586.07 | 457.00 | 2043.00 | 224.38 | ... |
| | Sultanabad | ... | 4844.17 | 4844.17 | ... | ... |
| | Sircilla | 8544.12 | 635.25 | 9189.37 | 374.04 | 8.35 |
| | Jagtial | 3612.22 | 245.11 | 3857.33 | 1219.35 | 253.20 |
| | Metpalli | ... | 4536.28 | 4536.28 | ... | ... |
| | Manthani | ... | 12403.27 | 12403.27 | ... | ... |
| | | 17109.30 | 23955.15 | 41065.05 | 1844.31 | 315.39 |
| 4. | *Mahabubnagar.* | | | | | |
| | Mahboobnagar | 4292.21 | 19.28 | 4312.09 | 257.21 | 13.36 |
| | Shadnagar | 2739.04 | ... | 2739.04 | 30.36 | ... |
| | Kalwakurthi | 12229.28 | 83.15 | 12313.03 | 3927.26 | ... |
| | Achampet | 6219.36 | 77.18 | 6299.14 | 287.25 | ... |
| | Nagar-kurnool | 10878.21 | 307.02 | 11185.23 | 166.08 | ... |
| | Kollapur | 6209.26 | 52.06 | 6261.32 | 113.15 | ... |
| | Gadwal | 4676.19 | 282.17 | 4958.36 | 165.02 | ... |

| 3&3(a) | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|
| 1717.33<br>58.19<br>956.30<br>9078.02<br>6741.05<br>1025.30<br>285.21 | No | No | -do- | No patta of the remaining land can be granted in view of the general ban on assignment. |
| 19863.20 | | | | |
| 79.18<br>224.38<br>...<br>382.39<br>1473.15<br>...<br>... | No | No | Does not arise. | No patta of the remaining area can be granted in view of the general ban. |
| 2160.30 | | | | |
| 271.17<br>30.36<br>3927.26<br>287.25<br>166.08<br>113.15<br>165.02 | No | Yes | Since huge penalties have not been imposed during the current year, Jamabandi, the question of | In view of the ban on assignment of land no patta certificate can be issued. |

| 1 | 2 | 2(a) | 2(b) | 2(a)&2(b) | 3 | 3(a) |
|---|---|---|---|---|---|---|
| | Narsapur | ... | ... | 11272.06 | ... | ... |
| | Siddipet | ... | ... | 9625.38 | ... | ... |
| | Gajwal | ... | ... | 9853.07 | ... | ... |
| | Zahirabad | ... | ... | 8029.33 | ... | ... |
| | Narayankhed | ... | ... | 5643.22 | ... | ... |
| | | | | 61826.12 | ... | ... |
| 8. | *Adilabad.* | | | | | |
| | Adilabad | ... | ... | 3947.24 | ... | ... |
| | Utnoor | ... | ... | 10769.01 | ... | ... |
| | Boath | ... | ... | 3210.01 | ... | ... |
| | Nirmal | ... | ... | 3734.15 | ... | ... |
| | Mudhol | ... | ... | 2619.03 | ... | ... |
| | Khanapur | ... | ... | 2130.02 | ... | ... |
| | Luxettipet | ... | ... | 2478.06 | ... | ... |
| | Chinnur | ... | ... | 1412.36 | ... | ... |
| | Sirpur | ... | ... | 8630.14 | ... | ... |
| | Asifabad | ... | ... | 6448.28 | ... | ... |
| | | ... | ... | 45400.10 | ... | ... |
| 9. | *Khammam.* | | | | | |
| | Khammam | ... | ... | 499.37 | ... | ... |
| | Madhira | ... | ... | 1532.00 | ... | ... |
| | Burgampad | ... | ... | 3719.10 | ... | ... |
| | Yellandu | ... | ... | 905.24 | ... | ... |
| | Kothagudem | ... | ... | 17845.27 | ... | ... |
| | | ... | ... | 24502.18 | ... | ... |

* There has been no imposition of severe penalty is so one time penalty was levied on the ryots who were not eligible for assignment of land and who had occupied the land unauthorisedly.

| 3&3(a) | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|
| 1197.22 | | | | called for. |
| 420.29 | | | | |
| 1068.12 | | | | |
| nil | | | | |
| 937.28 | | | | |
| 11976.03 | | | | |
| 1129.27 | No | Yes | Does not arise | Due to ban on assignment of land no action is called for. |
| 189.11 | | | | |
| 150.15 | | | | |
| 510.19 | | | | |
| 2098.22 | | | | |
| 259.17 | | | | |
| 2049.27 | | | | |
| 9213.22 | | | | |
| 7357.00 | | | | |
| 5648.07 | | | | |
| 28606.07 | | | | |
| 148.20 | No | No | -do- | Due to general ban on assignment of land, pattas cannot be granted. |
| 122.00 | No | No | -do- | |
| 29146.05 | No | No | -do- | |
| 12120.05 | No | No | -do- | |
| 29120.16 | No | No | -do- | |
| 70676.06 | | | | |

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి (భోనగిరి) :- మొత్తము అన్ని జిల్లాలలో ఎన్ని ఎకరాలు కట్టి ఇచ్చారండి.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:- 2, 54, 964, లెక్కలు ఇదివరకు పంపిణీ జరిగింది. 1, 27, 300 ఎకరాల పంపిణీ జరగవలసియున్నది.

శ్రీ ఎం. పిచ్చయ్య (పేకారావుపేట):- ఒకవైపునేమో emergency అనేది వారికి పట్టాలు ఇవ్వడానికి అడ్డము వస్తున్నది. రెండవవైపునేమో భూస్వాముల కొన్ని వేల ఎకరాలు బంజరుభూములు lease కు ఇవ్వడానికేమో—ఈ emergency అడ్డము రాదు. ఒక గుంటూరు జిల్లాలోనే 2,551 ఎకరములు మొన్న జూన్ వరకు lease కు ఇవ్వడం జరిగింది. మరి పెద్దవాళ్ళకు పట్టాలు ఇవ్వడానికి ఇష్టం లేకపోతే, భూస్వాములు lease కు ఇవ్వడం అనేదైనా మానివేసే పద్ధతి ప్రభుత్వము అనుసరించిందా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:- పట్టాలు ఇవ్వడానికిని, lease కు ఇవ్వడానికిని చాలా భేదము ఉన్నది. ప్రత్యేకంగా భూస్వాములకు lease కు ఇస్తున్నాము అనేటటువంటిది నా దృష్టికి రాలేదు. ప్రధానంగా societies కి lease కు యివ్వాలని ప్రభుత్వము వుత్తరువు చేసింది. ఎక్కడయినా ప్రత్యేకంగా వారు చెప్పిన విధంగా జరిగితే జరిగి వుండవచ్చు. కాని ప్రభుత్వముయొక్క policy మాత్రము అది పెద్దవాళ్లకు ఇవ్వాలని కాదు.

శ్రీ జి. రామారావు (గుడివాడ):-వరంగల్ జిల్లాకు సంబంధించినంత వరకు పర్కాల్ తాలూకాకు ఒకదానికే figures ఇచ్చారు. మిగతా తాలూకాలకు figures ఇవ్వలేదు. దీనినిబట్టి అక్కడ పట్టాలు ఇవ్వడానికిగాను దరఖాస్తులు ఇవ్వలేదని అనుకోవలసి యుంటుందా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :- Collectors నుంచి వచ్చిన సమాచారం అందజేయబడింది. మిగతా lands ఉంటె, compact blocks ఉంటె ఉండవచ్చు ఆ compact blocks figures మాత్రం దాంట్లో చూపించబడలేదు.

శ్రీ యం. పిచ్చయ్య :— ప్రధానంగా సొసైటీలకే భూములు lease కు ఇస్తామని చెపుతున్నారు. కనుక ఇకనుంచి, ముఖ్యంగా డబ్బు కలిగి, భూమి ఉన్న వ్యక్తులకు కౌలుకు ఇచ్చే పద్ధతి మానుకుంటారా ?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి :— ఇదివరకుకూడా ప్రభుత్వముయొక్క policy అది కాదండి. Reference మాత్రం తప్పకుండా సొసైటీలకే ఇస్తున్నారు. ఇంక వేరే లంకలు ఎక్కడయిన ఉన్నప్పుడు, వాటికి auction పెట్టినప్పుడు, పెద్దవాళ్ళు పాడి అవి తీసుకొని ఉంటే తీసుకొని ఉండవచ్చు.

శ్రీ పి. సుబ్బయ్య (యర్రగొండిపాలెం) :— అయిదు ఎకరాలు లోపుగా వుండే చిన్న రైతాంగం కొంత భూమిని చేసుకొంటె, దానికి penalties విధిస్తున్నారు. రాయలసీమలోను, తెలంగాణాలోను, 5 ఎకరాల రైతు అంటె చాల బీద రైతుగా వుంటాడు. కనుక 5 ఎకరాలకు మించకుండా చేసుకొనేటటువంటి బీద రైతులకు penalties వేయకుండా చేయడానికి ఆలోచిస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి:— ఇప్పుడు ఉన్న rules ప్రకారం five acre dry 2½ acres wet land కు హెచ్చుగా వున్నట్లయితే, penalties వేయాలని ఉన్నది. దానికి ఎక్కడో ఒకచోట restrication పెట్టకపోయినట్లయితే, పెద్దవాళ్ళు ఇంకా హెచ్చుగా చేయడానికి అవకాశం వుంటుంది. కనుక నే ఆవిధంగా ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) :— మంత్రిగారు పిచ్చయ్యగారి ప్రశ్నకు సమాధానం చెప్పుతూ, పెద్దవాళ్ళకు, ఆస్తి ఉన్నవాళ్లకు ఇవ్వడం లేదని చెప్పారు. కాని, సుమారు 2800 ఎకరాలు రేపల్లి, గుంటూరు ప్రాంతములలో ఉండేటటువంటి భూమిని ఆ ప్రాంతములో ఉండే బీదవాళ్ళకు కాకుండా, గుంటూరులో పొగాకు వ్యాపారం చేస్తున్నటువంటి, చాలా ఆస్తి ఉన్నవాళ్ళకు ఇచ్చినారు. అది బహుశా మంత్రిగారి దృష్టికి వచ్చినట్లయితే, వాటిని cancel చేసి అవి బీదవాళ్లకు ఇప్పిస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి :— అది ప్రభుత్వానికి రాదు. కలెక్టరు మరి ఏవిధంగా యిచ్చారో తెలియదు. Lease కు యివ్వడానికి, మరి పట్టా యివ్వడానికిని భేదము వున్నదని ఇదివరకే మనవి చేశాను. Leases విషయంలో, సొసైటీలకే prefer-

ence ఇవ్వవలసిందని అన్నారు. ఒకవేళ సొసైటీలు ముందుకు రాకపోతే, ఆ విధంగా ఇచ్చారేమో!

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :— తెలంగాణాలో 9 జిల్లాలలో పదింతలవరకు penalties వేశారు. మరి గత పది సంవత్సరాలలో ఎప్పుడు వేయనంత ఈ సంవత్సరం ఈ విధంగా ఇంత ఎక్కువగా వేశారు. కనుక దానిని మాఫ్ చేయడానికి చర్య తీసుకొంటారా, అని నా ప్రశ్నలో అడిగాను. దానికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— Ten times వేసినట్లయితే, మరి ఆవిధంగా కలెక్టరునుంచి రాలేదు. But under Section (1) (c), it is the discrimination of the Collector to levy penalty.

శ్రీ యం. పిచ్చయ్య :— ఇప్పటికి భూస్వాములయొక్క ఆక్రమణలో కొన్ని వందలు, వేలు ఎకరాలు బంజర్లు ఉన్నట్లుగా అనేకసార్లు ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది. కనుక వారిని ఆ భూములనుంచి కాళీ చేయించడానికి ప్రభుత్వము ఎటువంటి చర్య తీసుకొంటుంది?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :- అది నాకు అంతగా తెలియదండి. ఎక్కడెక్కడ అటువంటివి ఉన్నాయో మరి ప్రత్యేకంగా వ్రాసి పంపిస్తే, అవి చాలా పెద్ద భూస్వాముల స్వాధీనంలో వున్నట్లయితే తప్పకుండా వాళ్ళను తొలగించి పేదవాళ్ళకు ఇచ్చేందుకు చర్య తీసుకొంటుంది ప్రభుత్వము. అదే ప్రభుత్వముయొక్క policy.

శ్రీ పి. సుబ్బయ్య :— ఒక సెంటు భూమికూడా లేనటువంటి పేదవాళ్ళు, వనం పోరంబోకులని, కాలవ పోరంబోకులని, వాగు పోరంబోకులని ఇటువంటివాటిని, నీటి పారుదలకు ఎటువంటి అభ్యంతరం లేనటువంటి వాటిని, చేసుకొంటున్నప్పటికి కూడా, వారిమీదకూడా penalties వేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వము అట్లాంటి పేదవారిపైన penalties పడకుండా ఆలోచన చేస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :- దీనిని ప్రత్యేకంగా ఆలోచన చేయవలసిన అవసరం లేదండి. Un-objectionable గా వున్నట్లయితే, penalties వేయకూడదు. Objectionable గా వున్నట్లయితే, వేయాలి అని ఇదివరకే ఉత్తరువులు వున్నాయి.

శ్రీ టి. కె. ఆర్. శర్మ (కర్నూలు) :— Compact blocks ఇట్లాంటివి వుండేటటువంటి స్థలాలలో co-operative farming కు వీలుగా వుండే విధంగా సొసైటీలు పెట్టడానికి ఏమైనా ప్రభుత్వము ఆలోచిస్తోందా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :- దానిని అనుసరించే ఆ విధంగా 250 compact blocks ఏర్పాటు చేయడం జరిగింది. కనుక అది ప్రభుత్వము ఆలోచిస్తూనే వున్నది.

శ్రీ వి. శ్రీకృష్ణ :- ఇప్పుడు ఒంగోలు తాలూకాలో ఉప్పుగుండూరు, అమ్మనబ్రోలు అనేచోట్ల ఒక పెద్ద బంజరు area ఉన్నది. దానిని ఆ మధ్య ఒక రంగుల వ్యాపారికి, చీరాలలో ఉన్న అతనికి, ద్రాక్షారం చంద్రమౌళి అనే అతనికి 1100 ఎకరాలు lease కు యిచ్చారు. అతను ఆ lease conditions కూడా fulfil చేయకపోతే అది రద్దు చేయకుండా ఇప్పటికికూడా ఆ పాత బకాయీలు కట్టితే మీకే ఉంటుందని అంటున్నారు. ఆ చుట్టుప్రక్కల చాలామంది బీదవాళ్ళు ప్రయత్నం చేసినప్పటికీ వారికి ఇవ్వడంలేదు. కనుక దానిని రద్దుచేసి బీదవాళ్లకు యిచ్చేటటువంటి ఏర్పాటు చేస్తారా?

*Sri N. Ramachandra Reddy*:- I do not know about the specific case. Any way I take the information.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారి దృష్టికి 1, 2 కేసులు తీసుకొనివస్తే ఆ భూస్వాములను బేదఖలు చేయడానికి వుత్తరువులు చేశారు. దానిని implement కూడా చేశారు. కాని వారు High Court కు వెళ్ళి writ petition పెట్టారు. దానికి సంబంధించినంతవరకు ప్రభుత్వానికి స్పష్టమైన rules లేవు, చట్టము లేదు. కనుక ప్రభుత్వము ముందు అయినప్పటికీ, వీటిని legal గా చేయడానికి ఒక సమగ్రమైన చట్టమును తీసుకొని వస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— Rules ఉండనే ఉన్నాయండి. మరి High Court intervention జరిగితే, ప్రభుత్వము ఏమి చేయగలుగుతుంది ?

### *Survey operations in Telangana Area.*

1324

*1886Q.*Sri P. Rajagopal Naidu*: [*Put by Sri Ramachandra Rao Desapande*] (*Narayankhed*): Will the hon. Minister for Revenue be pleased to state:

(a) whether the survey operations were started in Telangana area; and

(b) if so, in which districts?

*Sri N. Ramachandra Reddy*: a) Yes Sir,

b) The Survey operations are in progress in the seven districts of Nalgonda, Khammam, Mahbubnagar, Hyderabad, Nizamabad, Karimnagar and Warangal.

*Irregularities in Settlement operations in Srikakulam and Visakhapatnam Districts.*

1325—

*2784 Q. *Sri K. Govinda Rao* (*Narasannapet*) (*Put by Sri S. Jagannadham*) :-Will the hon. Minister for Revenue be pleased to State:

(a) whether it is fact that serious irregularities have been found in the settlement operations conducted in ex-zamindari areas during his tour to Visakhapatnam and Srikakulam districts in the month of October 1962; and

(b) if so, the steps taken by the Government so far to rectify the defects?

*Sri N. Ramachandra Reddy*:

(a) It is a fact that some defects have been complained of; but they are remediable in nature.

(b) Government have issued press notes inviting applications from such of the ryots of the taken over Estate villages who have any complaints to prefer, and time

limit prescribed for filing the applications has been allowed upto 31—1—1963. Special staff has also been employed where ever necessary for rectification of the alleged defects complained of by the ryots and the work is in progress.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ):–Remedied irregularities ఉన్నాయని చెప్పారు. Why are they not remedied ?

*Sri N. Ramachandra Reddy* :—They are being rectified now.

శ్రీ యస్. జగన్నాథం :—శ్రీకాకుళం జిల్లాలో, విశాఖ పట్నం జిల్లాలో, ఈ settlement operations ఇంకా పూర్తికాలేదు. దానికి కారణం ఏమో చెప్పుతారా ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :–Settlement operations జరుగుతున్నాయి. Defects కూడ rectify చేయ బడుతున్నాయని మనవి చేస్తున్నాను.

శ్రీ యస్. జగన్నాథం :—కొన్ని ఇనాం గ్రామాలలో operations ఇంకా పూర్తికాలేదు. ఆ staffను ఎలాఆ జిల్లానుంచి మరొక జిల్లాకు తరలించారు. ఇప్పుడు staff లేక పోవడం మూలాన, operations పూర్తికాకుండా నిలచి పోయినాయి. కనుక special staffను ఏర్పాటు చేసి ఇనాం గ్రామాలలో settlement అయ్యే విధంగా చేస్తారా ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :—కొన్ని మిగిలి పోయినట్లయితే, తప్పకుండా special staffను వేయించడానికి అభ్యంతరం లేదు.

శ్రీ యం. పిచ్చయ్య:–ఈ సర్వేలో జరిగినటువంటి లోపాలవలన, చాలామంది రైతులకు చాలా ఇబ్బంది కలిగింది. దానికి time extend చేయాలని కోరుతున్నాము. రెండవది, మూడు ఎకరాలు వున్నచోట 8 ఎకరాలుగాను, 8ఎకరాలు ఉన్న రైతుకు 4 ఎకరాలుగాను నమోదు చేసినచోట, 3 ఎకరాలు ఉన్నరైతును 8 ఎకరాలకు శిస్తు కట్టవలసిందని నిర్బంధం చేస్తున్నారు. ఆ విషయంకూడ పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ యన్. రామచంద్రా రెడ్డి :–పరిశీలిస్తున్నాము. దాన్నిగురించి ప్రత్యేక సిబ్బంది వేయడము, ఒక dateకూడా ఏర్పాటు చేయడంకూడా జరిగింది. గౌరవనీయ సభ్యులు సూచించి నందువల్లనే, ఇదివరకు రెండుసార్లు date extend చేసినాను. ఆ date ఈ మధ్యనే అయిపోయింది. ఇదివరకు applications వచ్చినాయి దాన్ని గురించి, వాటన్నింటిని పరిశీలన చేయడం జరిగింది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :– (నందిగామ) అధ్యక్షా, ఏ ఏ ఇరెగ్యు లారిటీస్ రెమిడీ చేశారు ?

శ్రీ యన్. రామచంద్రా రెడ్డి :–నేచర్ ఆఫ్ డిఫెక్ట్స్ బట్టి ఉంటుంది రాంగ్ రిజిష్ట్రీ ఆఫ్ నేమ్స్ చాల వరకు రెక్టిఫై చేయబడినవి. ఎక్స్టెండ్ విషయంలో కొంత విచారణ జరగవలసి ఉంటుందిగనుక కొంత ఆలస్యం జరుగుతుంది.

శ్రీ పి. వి. రమణ :–(కొండకర్ల) ఇనాము భూములను ఇనామ్–బి రిజిష్టర్ లోను, సర్వే అయిన తర్వాత సెటిల్ మెంట్ రిజిష్టర్ లోను రిజిష్టర్ చేసి ఒకే భూమికి రెండు పన్నులు వసూలు చేయటం జరుగుతున్నది. అప్లికేషన్ పెట్టే విషయం రైతులకు తెలియదు కాబట్టి టైమ్ ఎక్స్టెండ్ చేసి, వారికి ఆ అవకాశం కలుగ చేస్తారా ?

శ్రీ యన్. రామచంద్రా రెడ్డి :–చాలా వ్యవధి ఇవ్వటం జరిగింది. 31—5—62వ తేదీన ప్రథమ పర్యాయం లచ్చన్నగారు ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చారు. దానిమీద జనవరి 63 వరకు టైమ్ పొడిగించ బడింది. ఈ రోజు వరకు కూడ చాలామంది అప్లికేషన్స్ పెట్టారు. అవన్నీ జాగ్రత్తగా చూస్తున్నాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :– ఇంకా కొంతమంది అప్లికేషన్స్ పెట్టుకోనట్లు తెలుస్తున్నది. వారికికూడ అవకాశం ఇవ్వటానికి ప్రభుత్వానికి అభ్యంతరం ఏమిటి ?

శ్రీ యన్. రామచంద్రా రెడ్డి :–ఎంతవరకు టైమ్ ఇవ్వాలి ? ఒక టైమ్ లిమిట్ ఉంటేనే కార్యక్రమం కొంత జరుగుతుందికాని–పది సంవత్సరాలు టైమ్ ఇచ్చినా, ఇంకా మిగిలేవారు మిగులుతూనే ఉంటారు. ఇంకో మూడుమాసాలు ఎక్స్టెండ్ చేస్తున్నాము గనుక మీరుకూడ రైతులకు నచ్చచెబితే బాగుంటుదని ప్రెస్ నోట్ తోబాటు గా, శాసన సభ్యులందరికి కూడ వ్రాసి పంపించాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— ఇంకా దరఖాస్తులు పెట్టుకోవలసినవారు శ్రీకాకుళంలాంటి వెనుకబడిన జిల్లాలలో చాలామంది ఉన్నారు. కృష్ణాజిల్లాలోనే

కొందరు అప్లికేషన్స్ పెట్టుకోనటువంటి ఘటనలున్నవి. కాబట్టి కనీసం ఒక సంవత్సరమైనా టైమ్ ఎక్స్టెండ్ చేయటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ యన్. రామచంద్రా రెడ్డి :—ఇదివరకే రెండు గడువులివ్వటం జరిగింది. మొదట అసిస్టెంట్ సెటిల్ మెంట్ ఆఫీసర్ దగ్గర అప్లికేషన్ పెట్టుకోలేదు. ఆ వ్యవధి గడిచిపోయింది. మళ్ళీ మరల అవకాశం కల్పించబడింది. అప్పుడు కూడ పెట్టుకోలేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:—(మాడుగుల) ఇప్పుడు పొరపాట్లు జరుగుతున్నవి. సెటిల్ మెంట్ ఆపరేషన్స్, ఎసెస్ మెంట్స్ మామూలుగా కంటిన్యూయస్ గా జరుగుతూ ఉండేవే. రెగ్యులర్ గా సెటిల్ మెంట్ కాగానే అవి బోర్డ్ ఆఫ్ రెవిన్యూ వారు చూస్తూ ఉండాలికదా? కాబట్టి వారెప్పుడు అప్లికేషన్ పెట్టుకొంటే అప్పుడు దానిని విచారించడానికి ఎందుకు అవకాశం ఇవ్వకూడదు ? ఫలానా తేదీ లోపల ధరఖాస్తు పెట్టుకొంటేనే సవరిస్తాము లేకపోతే పేరు తప్పుఉన్నప్పటికి, ఎక్స్టెంట్ తప్పు ఉన్నప్పటికీ అలా అనుభవించవలసిందే అని అనటంకన్నా వారెప్పుడు అప్లికేషన్ పెట్టుకుంటే అప్పుడు విచారణ చేసే పద్ధతి చూస్తారా?

శ్రీ యన్. రామచంద్రా రెడ్డి :—ఇందుకు ప్రత్యేకంగా సిబ్బంది ఏర్పాటు చేశాము. చాలా రోజులక్రితంనుండి ఇది జరుగుతూ ఉండెను. కాలపరిమితి లేకుండా, ఎప్పుడు అప్లికేషన్ పెట్టుకొన్నా, ఈ కార్య క్రమం జరగవలెనంటే చాలా రోజులు పడుతుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:- అసలు ఇందులో కొంత టైమ్ లిమిట్ పెట్టటం వల్లనే ఈ పొర పాట్లు అన్నీ జరుగుతున్నవి. ఫలానా వ్యవధిలోపల వచ్చిన అప్లికేషన్స్ మాత్రమే మేము చూస్తాము; మిగిలినవి చూడము అనేటప్పటికి-ఆఫీసర్స్‌కు తొందరై, అప్లికేషన్స్ పెట్టుకొనేవారికి తొందరై, చాలా వికృతమైన పొరపాట్లు జరుగుతున్నవి. ఒకే కుటుంబంలో 90 ఏళ్ళుగా ఆ భూమి అనుభవంలో వస్తుంటే, ఆ భూమి, మరొక పేరు మీద వ్రాయడం జరిగింది. అప్లికేషన్ పెట్టుకోటానికి టైం అయిపోయిందన్నారు. అతడు ఎప్పుడో వెళ్ళినపుడు చూస్తే-తప్పువ్రాసినట్లు తెలిసింది. అప్పటికి అప్లికేషన్ పెట్టటానికి టైం దాటిపోయింది దానికప్పుడు లిమిటేషన్స్, అబ్‌జక్షన్స్ వస్తాయి. పిటీషనర్ ఎప్పుడు ఇరెగ్యులారిటీస్. నోట్ చేస్తే అప్పుడు గవర్నమెంట్ దగ్గరకు రావటానికి, అప్పుడు గవర్నమెంట్ ఆలోచనచేసి న్యాయం చేయటానికి మార్గం సూచించాలని కోరుతున్నాను.

శ్రీ యన్. రామచంద్రా రెడ్డి :—ఇప్పటికే చాలా అప్లికేషన్స్ వచ్చాయి అవన్నీ పరిష్కారమైన తర్వాత చూడవచ్చును.

*Removal of Presidents of Panchayat Samithis.*

1326—

*1385 Q.—*Sri E. Ayyapu Reddy (Midthur)*:- Will the hon. Minister for Planning be pleased to state:

(a) the number of Panchayat Samithi Presidents against whom notices for removal were issued so far; and

(b) whether any action has been taken against them?

*The Minister for Planning (Dr. M. Chenna Reddy)*:-

(a) So far, notices under section 34 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959 (i.e. for removal of Presidents of Panchayat Samithis from office) were issued in six cases.

(b) In one case action was dropped as the President himself resigned after the issue of show cause notice. In the other cases the Government after scrutinising the explanation and considering all the aspects of the matter admonished the President wherever it was necessary.

*Shri E. Ayyapu Reddy*: What were the main charges on which notices were issued to these six Panchayat Samithi Presidents? Was the misuse of the jeep or misappropriation of funds, anyone of the charges for which notices were issued. What are the gravamen of the charges against these six Presidents?

*Dr. M. Chenna Reddy*: Mr. Speaker, Sri, they are of a variety in nature. One thing is that the meetings were not convened or the general body of the Panchayat Samithi was not Convened to have the elections of the Standing committees, or the misuse of the jeeps or sometimes proper accounts were not maintained of the several monies under different heads. So in each case, there are different types of reasons.

*Shri E. Ayyapu Reddy*: In how many cases were the Presidents of the Panchayat Samithis given notice for the

misuse of the jeeps; If so, will the hon Minister give the name of the President or at least mention the name of the Panchayat Samithi whose President has been given notice for the misuse of the jeep?

*Dr. M. Chenna Reddy*: One Panchayat Samithi President of Pallapatla was reported to have used the jeep for the purpose of attending a conference of Panchayat Samithi Presidents. And this was considered as objectionable. But after he submitted his explanation, the Government condoned.

*Shri E. Ayyapu Reddy*: The hon. Minister was pleased to state that notice was issued to one of the Presidents of the Panchayat Samithi because he took the jeep to attend the conference of the Presidents of Panchayat Samithis. Is that a misuse of the jeep? In a number of cases, the jeeps are taken for private purposes, for example, for attending marriages, going to Thirthayatra and such other things. Is merely taking the jeep to attend conference of the Presidents of the Panchayat Samithis, a misuse of the jeep?

*Dr. M. Chenna Reddy*: Sir, there are 5 allegations against that particular President. I have all the details before me but I thought this information was enough and particularly the use of jeep was not for an Official Conference but a private conference for which the jeep was used and it was in the department's opinion an improper use.

శ్రీ వి. శ్రీకృష్ణ :—మంగళగిరి పంచాయితీ సమితి ఏరియాలోని కొలనుకొండ పంచాయితీ బోర్డు ప్రెసిడెంట్ పంచాయితీ బోర్డు సమావేశము జరపకుండానే, పంచాయితీ సభ్యులు సమావేశానికి రావటంలేదనే మిషతో వారి సభ్యత్వమును రద్దు చేయటము; డిస్ట్రిక్టు పంచాయితీ ఆఫీసర్ ఆ సభ్యుల మెంబర్‌షిప్ రద్దుచేయటం తప్పని, వారిని సమావేశానికి పిలవాలని, వారిసభ్యత్వం రెస్టోర్ అవుతుందని, వారు పంచాయితీ సభ్యులేనని చెప్పటం—ఆ తర్వాతకూడ ఆ ప్రెసిడెంట్ వారికి నోటీసు

లివ్వక పోవటంకూడ మంత్రిగారి దృష్టికి వచ్చింది. ఇంత ఇరెగ్యులారిటీస్ ఉన్న ప్రెసిడెంట్ విషయంలో మంత్రిగారు ఎందుకు చర్యతీసుకోలేదు ?

డా. యం. చెన్నారెడ్డి :—ఇది పంచాయితీ సమితి ప్రెసిడెంట్ కు సంబంధించిన ప్రశ్న. గౌరవసభ్యులు చెబుతున్నది పంచాయితీ బోర్డు ప్రెసిడెంట్ గురించి. ఆ సమాచారం నాదగ్గర లేదు.

శ్రీ బి. హెచ్. నాగభూషణ రావు :—(వరంగల్) షోకాజ్ నోటీసు ఇవ్వగానే తమంతటతాము వాలంటరీగా ప్రెసిడెంట్ పదవి విరమించుకొన్నారని మంత్రిగారు చెప్పారు. వారెవరో చెబుతారా ?

డా. ఎం. చెన్నారెడ్డి :—గౌ. సభ్యుని జిల్లాకు చెందిన కొడకొండ్ల బ్లాకు పంచాయితీ సమితి అధ్యక్షుడు. 1962 మొదట్లో వారు ప్రెసిడెంట్ పదవి విరమించుకొన్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— సమితి సభ్యులను అక్రమంగామీటింగ్ కు రానివ్వకుండా ఉండినందుకు ఏ సమితి ప్రెసిడెంట్ పైన అయినా చర్య తీసుకున్నారా ?

డా. ఎం. చెన్నారెడ్డి :—గౌ. సభ్యులు—తమ మనసులో ఉన్న పేరు చెబితే నేను కనుక్కొని చెబుతాను.

శ్రీ కె. ఎల్. నరసింహారావు :—(యల్లందు) షో కాజ్ నోటీసు ఇవ్వటంతోటి ఒక పంచాయితీ సమితి ప్రెసిడెంట్ గారు రాజీనామా ఇచ్చారన్నారు. వారికిచ్చిన షోకాజ్ నోటీసులో ఉన్న కారణాలు ఏమిటి ?

డా. ఎం. చెన్నారెడ్డి :—పంచాయితీ సమితి సమావేశం జరిపి స్టాండింగ్ కమిటీ ఎన్నికలు జరుపవలసిన బాధ్యత వారు పూర్తి చేయలేక పోయినందుకు -వారికా విధంగా షోకాజ్ నోటీసు ఇవ్వబడింది.

శ్రీ పి. సుబ్బయ్య :—ఆరుగురు పంచాయితీ సమితి అధ్యక్షులు-అని మంత్రిగారన్నారు. వారెవరు ? వారికి ఎందుకుగాను నోటీసు లిచ్చారో సెలవిస్తారా ?

డా. ఎం. చెన్నారెడ్డి :—తేదీవారీగా నేను మనవి చేస్తున్నాను. 21 జనవరి 1961—పంచాయితీ సమితి కొడకొండ్ల—వరంగల్ జిల్లా. వెస్ట్ గోదావరి జిల్లా దెందులూరు 12 అక్టోబరు 1961, మెదక్ జిల్లా నర్సపూర్ 14 అక్టోబరు 1961. మల్లారెడ్డి వేదనగర్ 3 జనవరి 1962. గజ్వేల్ 27 మార్చి 1962, కల్లపట్ల 26 జులై 1962.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—ఈ ఆరుగురి మీద ఏ రకమైనచర్య తీసుకున్నారు ?

డా. యం. చెన్నారెడ్డి :—నేను మొదలే మనవి చేశాను మొదటి వారు కొడకండ్ల పంచాయితీ సమితి స్వయంగానే రాజీనామా యిచ్చినారు మిగతావన్నీ condone చేయబడ్డాయి. వారికి చెప్పిన తరువాత వారు rectify చేసుకున్నప్పుడు యివి condone చేయ బడ్డాయి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఒక పంచాయితీ సమితిలో election జరుగుతూ ఉంటే ఈ పంచాయితీ సమితి ప్రసిడెంటుగారు ఆ car తీసుకుపోయినారని ప్రభుత్వానికి complaint వచ్చినదా ? గుంటూరు Districtలో రెండు మూడు చోట్ల అలా జరిగింది. జిల్లా కలెక్టరుగారికి, ప్రభుత్వానికి complaint యిచ్చారు. దానిమీద ఏమిచర్య తీసుకుంటారు ?

డా. ఎం. చెన్నారెడ్డి :—ఏ మైనా పంపిస్తే నేను విచారణ చేయిస్తాను Show cause notices ఎవరికి యిచ్చారు అనే ప్రశ్న సందర్భాన ఆరుచెప్పాను నేను.

శ్రీ టి. కె. ఆర్. శర్మ :—ఈ 6 కేసులలో cases of misappropriation charges ఉండే పంచాయితీ సమితి అధ్యక్షులు ఎవరైనా ఉన్నారా ? ఉన్నట్లయితే పేర్లు చెపుతారా ?

డా. ఎం. చెన్నారెడ్డి :—Misappropriation ఏమీలేదు. Misuse అంటే improper use. హరిజనుల యిండ్లకొరకు యిచ్చిన డబ్బును వెంటనే distribute చేయకుండా, లేక treasuryలో పెట్టకుండా చేతిలో పెట్టుకున్నారు అనే ఆక్షేపణ వచ్చినది. అది ఎందుకు పెట్టావు అని చెప్పగానే నాకు తెలియదు అని వెంబడే మరునాడే treasuryలో వేశాడు. ఈ ఆరుకేసులలో misappropriation కేసులు ఏమీలేవు.

శ్రీ వి. రామచంద్రరావు :—పంచాయితీ రాజ్ కు సంబంధించిన institution ఉన్నాయి. Office bearersకు వ్యతిరేకంగా Anti-corruption department వ్యవహరించేందుకు అవకాశం ఉన్నదా ?

డా. ఎం. చెన్నా రెడ్డి :—తప్పకుండా ఉన్నది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—సమితి ప్రసిడెంట్సు విషయంగదా ! పంచాయితీ సమితి ప్రెసిడెంట్ డబ్బుచేతిలో ఉంచుకోవడం ఏమిటి ? B.D.Os., Officers అంతా ఏమిచేస్తున్నారు. President private conference అన్నారు. Officialగా President అంటున్నారు Presidents ఇక్కడ Official హోదాలో అయినప్పుడు private conference ఎలాగ ఉంటుంది. Public conference ఎలా ఉంటుంది. ఇందులో department వారు ఏమి ఆలో చించారో చెప్పండి.

డా. ఎం. చెన్నా రెడ్డి :—నర్సాపురం పంచాయితీ సమితిలో జరిగినవ్యవహారం విశ్వనాథంగారు చెప్పినట్లు డబ్బు draw చేసినప్పుడు అతని దగ్గరకు పోకూడదు, B. D. O., దగ్గర ఉండవలసిందే. రెండువేల అయిదువందలో ఎంతో amount సరిగా తెలియదు. డబ్బుచేతిలో ఉన్నది. Distribute చేయడానికి అని తీసుకు వెళ్ళి ఆవిధంగా పెట్టడం తప్పు అని చెప్పగానే వెంబడే ఆయన credit చేయడం జరిగింది. పంచాయితీ ప్రెసిడెంట్సుదో మరెవరిదో conference గవర్నమెంటు department వారో లేక జిల్లా పరిషత్ వారో సమావేశ పిలిస్తే అదివేరు. ఇది అట్లాకాకుండా వారి వారి Political Partiesకు సంబంధించినవారు సమావేశాలు ఏర్పాటు చేసుకొన్నప్పుడు పంచాయితీ ప్రసిడెంటులో, పంచాయితీ సమితి ప్రెసిడెంటులో conference చేసుకొని చర్చించుకోవడం జరుగుతున్నది. విశ్వనాథం గారు అనుకున్నట్లే ప్రెసిడెంటు conference గదా నేను జీపు తీసుకపోతే అభ్యంతరం లేదేమో అనుకున్నాడు. అదిసరికాదు. Departmentగాని, జిల్లాపరిషత్ గాని పిలవ లేదు కాబట్టి యిదిపొరపాటు అని వారిదృష్టికి తేబడ్డది. అది నేను మనవిచేశాను.

శ్రీ కె. యల్. నరసింహారావు :—సమితి చైర్మన్‌లు జీప్సును దురపయోగ పరిచారు అని notice యివ్వడం జరిగిందా ? అట్లాంటివి జిల్లా పరిషత్ ప్రెసిడెంటుకు ఏమైనా యిచ్చారా ? ఈ ఊళ్ళో జిల్లాపరిషత్ వాన్స్ ఎప్పుడూ కనబడుతుంటాయి. అసెంబ్లీకి వస్తూఉంటాయి, quarterకు వస్తూఉంటాయి. హైదరాబాద్ జిల్లాపరిషత్ తో నిమిత్తంలేని vans కూడ చాల కనబడుతూ ఉంటాయి. ఇట్లాంటి నోటీస్ ఏమైనా జిల్లా పరిషత్ కు కూడ యిచ్చారా ?

డా. ఎం. చెన్నా రెడ్డి :—ఇది ఈ ప్రశ్నతో సంబంధంలేదు.

శ్రీ యం. పిచ్చయ్య :—పల్లపట్ల పంచాయితీ సమితి అధ్యక్షులు జీపులు ఉపయోగించే పద్ధతులలో 5, 6 రకాల charges ఉన్నాయి అన్నారు. అవిఏవో తెలవిస్తారా ?

డా. ఎం. చెన్నారెడ్డి :-జీప్ ఉపయోగించేదానిలో 5,6 రకాలుకావు. జీప్ ఉపయోగించేదానిలో ఒకటే ఉన్నది. అది నేను యిదివరకే మనవిచేశాను.

శ్రీ టి. కె. ఆర్. శర్మ :-ఈ విధంగా తీసుకుని నోటీసులు యిచ్చిన తరువాత డబ్బు కట్టడం అయిందని చెప్పారు. ఈ మధ్యకాలం ఎంత ? వారు draw చేసిన దానికి, మరల remit చేసినదానికి అయినకాలం ఎంత ? ఒకవేళ తీసుకున్నట్లయితే Temporary misappropiation అవుతుందా కాదా ?

డా. ఎం. చెన్నారెడ్డి :-ఎక్కువకాలం కాదు. దగ్గర పెట్టుకోకూడదని తెలియదు. తెలియకుండా చేసినది. తెలియగానే మరునాడో మూడవరోజో ఆయన credit చేశారు.

శ్రీ టి. బాల కృష్ణ :-(సత్యవీడు) :- పంచాయితీ ప్రెసిడెట్సు జీప్ misuse చేయడం powerను misuse చేయడం, డబ్బును misappropriation చేయడం యీలాంటి charges వస్తున్నాయని యిక్కడవింటున్నాముగనుక ఇలాంటిఅధికారులు లేకుండా కేవళం వాళ్ళను advisory bodyగా పెట్టడానికి ప్రభుత్వం యోచిస్తుందా ? ఈ అధికారాలంతా అధికారులకిచ్చి వాళ్ళపైన supervision చేస్తే బాగా ఉంటుంది కాబట్టి దానినిగురించి యోచిస్తారా ?

డా. ఎం. చెన్నారెడ్డి :-ఇది hypothesis. That presumption is wrong.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :-ఒకరోజున మాత్రమే డబ్బు దగ్గర పెట్టుకున్నారు, వెంటనేకట్టారు అని చెప్పారు. ఒక్కరోజు మాత్రమే డబ్బు దగ్గర పెట్టుకున్నారుఅని ప్రభుత్వదృష్టికి ఎవరు తీసుకువచ్చారు ?

డా. ఎం. చెన్నారెడ్డి :-ప్రక్కన ఉండేటటువంటివారు complaint చేస్తారు. యధార్థం ఏమిటంటే-B. D. O., స్వయంగా గుర్తుపట్టి ఇదిదగ్గర పెట్టుకోకూడదు. ఈ డబ్బు credit చేయాలంటే చేసివేశాడు. డబ్బుతీసుకపోయినాడు అని ప్రక్కన ఉండే గౌరవసభ్యులు రాజకీయపార్టీలలో పనిచేసే కార్యకర్తలు complaint పంపిస్తే విచారణ చేసినాము విచారణ ప్రభుత్వానికి వచ్చేవరకే అది credit అయిపోయింది.

## *Constitution of Panchayat in Tirumalai.*

1327—

* 1432 Q.—*Sri P. Rajagopal Naidu* [*Put by Sri Ramachandra Rao Deshpande*]:-Will the hon. Minister for Planning be pleased to state :

(a) whether there is any proposal with the Government to constitute a Panchayat in Tirumalai; and

(b) if not, the reasons therefor?

*Dr. M. Chenna Reddy* :-(a) No, Sir.

(b) It is considered not desirable due to administrative reasons.

శ్రీ ఎ. పి. వజ్రవేలు చెట్టి :-(కుప్పం) :-Administrative reasons ఏమిటో తెలవిస్తారా ?

డా. ఎం. చెన్నారెడ్డి :-తిరుమలై ప్రాంతములో దేవస్థానంవారు మిగతా ఏర్పాట్లుచేస్తున్నారు. Sanitationకు సంబంధించిగాని accommodationకు సంబంధించిగాని, water supplyకి సంబంధించిగాని యివన్నీవారు చేస్తున్నప్పుడు అక్కడ ఒక పంచాయితీ ఏర్పాటుచేసి వారికి ఈ బాధ్యత అప్పజెప్పడం administrative reasonలో సాధ్యంకాదు వారికిఆదాయముఉన్నది. వారుఈపనిచేస్తున్నారు. పని సక్రమంగా జరుగుతూఉన్నది. కాబట్టి అవసరంలేదనిప్రభుత్వంవారుభావిస్తున్నారు.

శ్రీ టి. కె. ఆర్. శర్మ :-దేవాలయానికి సంబంధించిన కట్టడాలు మొదలైనవి గాక అక్కడ permanentగా settle అయినవారు కొంతమందిఉంటున్నారు. వాళ్ళకుకావలసిన యితర అవసరాలు ఉంటాయి. వాటన్నిటిని దృష్టిలోపెట్టుకొని పంచాయితీ ఏర్పాటుచేయటానికి వీలు పడుతుందా ?

డా. ఎం. చెన్నారెడ్డి:-Permanentగా settle అయినవారియొక్క అవసరాలను కూడ దేవస్థానం administration వారు చూస్తున్నారు.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :- పంచాయితీలు, local boards ఏర్పరచేది మొత్తం ప్రజానీకంకొరకని లేక ఎవరైనా సౌకర్యం కల్పిస్తే సరిపోతుందా ? అలాఅయితే యిప్పుడు యాదగిరి గుట్టఉన్నది. యాదగిరిగుట్ట దేవాలయాన్ని పంచాయితీ area నుంచి exclude చేస్తారా ? ఆంధ్ర యూనివర్శిటి campus ఉన్నదానిని మునిసిపాలిటీలోనుంచి exclude చేస్తారా ? ఎందుకంటె Sanitary arrangement వాళ్ళే చేసుకుంటున్నారు. అది policy అయితే ఆవిధంగా చేస్తారా ?

డా. ఎం. చెన్నారెడ్డి :-ఔవునండి. ఆవిధంగా చేస్తాము. యాదగిరి గుట్ట ప్రాంతం పంచాయితీనుంచి exclude అయింది. ఆంధ్రయూనివర్శిటి గాని, మిగతా యూనివర్శిటీ ప్రాంతాలుగాని exclude అయ్యే ఉన్నాయి. Townships

అనేవి ఏర్పాటు చేసుకోవడం అవసరమా, ఉపయోగకరమా అనేవిషయం **Integrated Panchayat Act**లో ఆలోచించబడుతున్న సంగతికూడ గౌరవ సభ్యులకు తెలుసునని నేను మనవిచేస్తున్నాను.

వావిలాల గోపాలకృష్ణయ్య :–నేనుఅడిగినదానిలో వారు సగం ఒప్పుకున్నారు. ఇంకాసగం ఉన్నది. వాళ్ళదగ్గర tax వసూలుచేయకుండా ఉంటారా? పంచాయితీలు మునిసిపాలిటీలు ఎప్పుడైతే **facilities** యివ్వడంలేదో అప్పుడు tax యివ్వాల్సిన అవసరం కూడలేదు. **Township** ఏర్పరచేలోగా దానిని **exempt** చేశారా ?

డా. ఎం. చెన్నారెడ్డి :–Exempt అయ్యేఉన్నాయి. యాదగిరిగుట్టలో గుట్టమీద ఉండే **exclude** అయిన **area**లో పంచాయితీవారు **tax** వసూలు చేయడంలేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :–మంత్రిగారు చెప్పినట్లుగా ఏ యూనివర్సిటీ కూడ ఆవిధంగా ఎక్స్‌క్లూడ్ చేయదు. మరి, మంత్రిగారు ఏ భోగట్టాపై యిస్తున్నారు?

డా. యం. చెన్నారెడ్డి :–ఉస్మానియా యూనివర్సిటీ యొక్క కేంపస్‌లో మునిసిపాలిటీగాని, పంచాయితీగాని ఆపరేషన్ చేయడంలేదు. మామూలుగా ఒక పంచాయితీ ఏరియాలోగాని వుండే ధోరణిలో అక్కడ టాక్సేషన్ సిస్టమ్ ఉండదు. ఇటువంటి ప్రాంతాలలో టౌన్‌షిప్స్ ఏర్పాటుచేయడం వలన ఉపయోగంఉంటుందా, లేదా అవేవిషయం కూడా ఇంటిగ్రేటెడ్ ఆక్టుకు సంబంధించిన ఆలోచనలోఉన్నది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :–మా ఇంటి కాంపౌండులోకి రానట్లే యూనివర్సిటీ కాంపస్‌లోకి కూడ మునిసిపాలిటీ వారు వెళ్ళరు. కానివారు అద్దెలు వసూలు చేసుకుంటూవుంటే మునిసిపాటీలిని వారు టాక్స్‌యిస్తారా, యివ్వరా ?

డా. యం. చెన్నారెడ్డి :–నేను మనవి జేశాను. ఆంధ్రయూనివర్సిటీ ఏరియాకు సంబంధించి నాకు వివరాలు తెలియవుగాని, ఉస్మానియా యూనివర్సిటీ కేంపస్‌లో మాత్రం పంచాయితీ, మునిసిపాలిటీ ఆక్ట్సు ఆపరేషన్‌లో లేవు. వాటర్ సప్లయ్, శానిటేషన్ మొదలైనవన్నీ వారేచూసుకుంటున్నారు.

*Narsampet as best Panchayat*

1328-

* 1468 Q.-*Sri A. Venkateswara Rao (Narasampet)*:- Will the hon. Minister for Planning be please to state :

whether Narsampet Panchayat Committee was awarded a prize of Rs. 1000 as the best Panchayat in Warangal District in Narsampet area ?

*Dr. M. Chenna Reddy*:-Yes Sir., This Panchayat was selected as the best in Samithi and not in the district.

శ్రీ ఎ. రామచంద్రా రెడ్డి :- ఆ పైకం యిచ్చారా ?

డాక్టరు యం. చెన్నా రెడ్డి :- ఇవ్వబడింది.

*Amount given towards Minor Irrigation to Zilla Parishad, Chittoor.*

1329-

* 2301 Q.-*Sri P. Rajagopal Naidu (Put by Sri Ramachandra Rao Deshpande)*: -Will the hon. Minister for Planning be pleased to state :

(a) the amount given towards Minor Irrigation to Zilla Parishad, Chittoor, during 1961-62; and

(b) the amount lapsed ?

*Dr. M. Chinna Reddy* :-

(a) Rs. 13,18,200;

(b) Rs. 32,938.

శ్రీ టి. బాలకృష్ణయ్య:- ఆ మొత్తం (రు. 32,938) lapse కావడానికి గల కారణాలేమిటి ?

డాక్టరు యం. చెన్నా రెడ్డి :- మొత్తం పైకంలోనుండి యీ మొత్తాన్ని చూసినప్పుడు 3% ఎంతో అవుతుంది. ఇంతతక్కువశాతం lapse అయినదంటే ఆ జిల్లాపరిషత్తు చాలా చురుగ్గా పనిచేస్తున్నదని అర్థం. ఇంతకంటే ఎక్కువగా lapse

కావడం జరుగుతూ వుంటుంది. దీనినిబట్టి మంచి performance చేశారనే చెప్పవలసి వుంటుంది.

*Compensation paid to the Share-holders of Chittoor Electric Corporation.*

1330-

* 1028 Q.–*Sri P. Rajagopal Naidu* (*Put by Sri Ramachandra Rao Desapande*) :—Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(a) whether compensation was paid to the share-holders of the Chittoor Electric Corporation after taking it over by the Government ; and

(b) if so, the amount of compensation paid?

*The Minister for Irrigation and Power* (*Sri A. C. Subba Reddy*) :

(a) & (b) : An Amount of Rs. 5,10,268/- was deposited in the State Bank of Hyderbad towards the compensation payable in respect of the electrical undertaking. The District Judge Chittoor was appointed as the Special Officer, for disbursement of the compensation. The Official Liquidator has raised certain objections to the amount of final compensation as declared by the Government. The matter is under examination in consultation with the Electricity Board.

శ్రీ ఎ. పి. వజ్రవేలు చెట్టి:– ఆ కార్పొరేషన్ యొక్క మూలధనం ఎంతో మంత్రిగారు చెప్పగలరా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:– ఇన్ ఫర్ మేషన్ లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :– హైదరాబాదు స్టేట్ బ్యాంక్ లో దీనిని డిపాజిట్ చేయడంవలన చిత్తూరుజిల్లా వారికి చాలా ఇబ్బందిగావున్నది. అందువలన అక్కడనే వుండే బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని మరొకచోటగాని ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

*Floating of Loan by the State Electricity Board.*

1331–

* 2047 Q.–*Sri P. Rajagopal Naidu* (*Put by Sri Ramachandra Rao Desapande*) :—Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(a) whether the State Electricity Board is going to float a separate loan this year as in Madras State ; and

(b) if not, the reasons therefor?

*Sri A. C. Subba Reddy*:– (a) No, Sir.

(b) It is reported that the State Electricity Board has not felt the need for an open market loan in view of loans from Government and other sources.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:– స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదులో ఎందుకు డిపాజిట్ చేశారో ఇక్కడ ఇన్ ఫర్మేషన్ లేదు. ఏమైనా, ప్రజలకు సౌకర్యంగా వుండేచోట తప్పక ఈ డిపాజిట్ చేయడానికి ఆలోచించవచ్చును.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:– అయిదు కోట్లు వసూలు చేయడానికి పర్మిషన్ యిచ్చామన్నారు. ఇది ఏవిధంగా ఫ్లోట్ చేశారు; ఇందులో కొంత అయినా చేశారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:– ఈ ప్రశ్న జరిగిన సంవత్సరానికి సంబంధించినది. జరగబోయే సంవత్సరంలో అయిదుకోట్ల రూపాయిలు ఎట్లాగు లోన్ గా తీసుకుంటామనే విషయం సభ్యులకు తెలుసు.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:– ప్రశ్నలో whether the State Electricity Board is going to float a separate loan this year. దానికి సమాధానంగా 'లేదు' అంటే మాకు కొంత కన్ఫ్యూజన్ గా వుంటుంది.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:– 'దిస్ ఇయర్' అంటే– మార్చి నెలవరకు వుంటుంది. మార్చి నెల తరువాత వచ్చే సంవత్సరం ప్రారంభమవుతుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:– ముందుగానే వచ్చే సంవత్సరం గూర్చి అడిగితే హైపాథెటికల్ అంటారు. మామూలుగా అడిగితే జరిగిపోయింది. ఇదంతా గతంలోది అంటారు. ప్రతిదానికి సున్న చుడితే మేము ఏమిచేయగలం; కనుక తమరు ప్రశ్నలకు సరియైన సమాధానాలు యివ్వించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ యన్. సంజీవరెడ్డి:- ప్రశ్న 62–63కు సంబంధించి గౌరవసభ్యులు అడిగినప్పుడు అది 63–64కు సంబంధించి అడిగివుంటారని ఎలా భావించుకోమంటారు; ఏ సంవత్సరానికి సంబంధించి ప్రశ్న అడిగితే ఆ సంవత్సరానికి సంబంధించే సమాధానం యివ్వబడుతుంది.

*Mr. Speaker*:- When the member sent the question, he could have said 1962–63 or 1963–64. The question could have been made clear.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- అది నిజమే. మా చిక్కు కూడ వారు గ్రహించాలి. 1961–62 వ సంవత్సరంలో ప్రశ్న అడిగితే అది 65 లో వస్తుంది, ఇప్పటినుండే ఆ సంవత్సరానికి సంబంధించి అడగమంటారా ? వారు జాగ్రత్తగా త్వరగా సమాధానం తెప్పిస్తామంటే మేము మామూలుగా అడుగుతాను. లేకపోతే ఇంకొకవిధముగా అడగమంటే ఆవిధంగా అడగవలసి వస్తుంది.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:- అడిగిన ప్రశ్నకు సరియైన సమాధానం తెప్పించడానికే ప్రయత్నము చేస్తున్నాము. కాని, వారు లోపల అనుకునే ప్రశ్నలకు సమాధానాలు తెప్పించడం మాత్రం కష్టమని మనవిజేస్తున్నాను.

*Depreciation reserve by Andhra Pradesh Electricity Board.*

1332–

* 2077 Q.–*Sri P. Rajagopal Naidu* (*Put by Sri Vavilala Gopala Krishnayya*) :–Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(a) whether the Andhra Pradesh Electricity Board created any depreciation reserve after its formation; and

(b) if so, the amounts paid to the reserve till now?

*Sri A. C. Subba Reddy*:–Yes, Sir.

Rs. 1,58,18,145–37 nP.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- ఎంత మొత్తమో మరొకసారి తెలియజేయమనండి.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:- రు. 1,58,18,145–37 నయాపైసలు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- శాతం ఎంత ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:- $2\frac{1}{4}$ శాతం.

*Provisions of Electricity Supply Act*, 1948.

1333–

* 2068 Q.–*Sri P. Rajagopal Naidu* (*Put by Sri Ramachandra Rao Deshpande*) :–Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(a) whether all the provisions of the Electricity Supply Act, 1948 came into force in Andhra Pradesh; and

(b) if so, the provisions of the Act, that have not come into force?

*Sri A. C. Subba Reddy* :–(a) Yes Sir,

(b) Does not arise.

*Sri E. Ayyapu Reddy* :- May I know when the Act of 1948 came into force.

*Sri A. C. Subba Reddy* :- The provisions of this Act were brought into force from 31–3–1948.

*Sri E. Ayyapu Reddy* :- There is a general complaint that the tariff rules are changed often and are causing confusion among the consumers. Will the Government make it convenient that whenever tariff rules are changed, they are placed on the Table of the House ?

*Sri A. C. Subba Reddy* :- If they want, I have no objection to place them on the table of the House.

గెజిట్ లో ప్రచురిస్తున్నాము. గెజిట్ లో వేస్తే ఫ్లార్ ఆఫ్ ది హౌస్ లో వుండినట్లే అవుతుందనుకుంటాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :– గెజిటులో ప్రచురిస్తున్నా మన్నారు. సాధారణంగా ప్రజానీకానికి గెజిటు చూసే అలవాటు లేదు. కనుక తెలుగు పత్రిక లలో ప్రచురించేటట్లు చూస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :– ఇంచుమించుగా పత్రికలన్నింటిలో యిది వచ్చినది. గెజిటులో వేసిన ప్రతిదీ పత్రికలలో రావాలంటే అడ్వర్ టైజ్ మెంట్ చార్జెస్ క్రింద చాలా యివ్వవలసి వస్తుందేమో.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:- ప్రజలకు తెలియడం ముఖ్యం. పత్రికలలో ప్రకటిస్తే నష్టమేమి వుంటుంది.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :- గెజిటు చదవకపోతే, అలవాటు చేసుకోవాలి. ఇటువంటి హార్డ్‌షిప్స్ వస్తేనేగాని వారు అలవాటుపడరు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- టేబుల్‌పై పెట్టటం అంటే హౌస్‌లో విధిగా పెట్టాలి. గెజిట్ చదవడం అలవాటు చేసుకోమన్నారు. గెజిటు సకాలంలో వస్తే తప్పకుండా అలవాటు చేసుకుంటాము. పదిహేనుమాసాలుగా గెజిటు రాని సందర్భాలుగూడా వున్నాయి. ఎన్నోసార్లు కంప్లెయింట్స్ చేయడంకూడా జరిగింది. అందుకనే పత్రికలలో ప్రకటించమని అడుగుతున్నాము. కనీసం శాసనసభావేదిక పైనైనా పెడతారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :- వేదికపై పెట్టడానికి నాకు అభ్యంతరం లేదని చెప్పాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :- ఇక్కడ పెట్టితే శాసనసభ్యులకు తెలుస్తుంది. కాని కన్‌స్యూమర్స్ లక్షలకొలది వున్నారు. రైల్వే రేట్సు హెచ్చు చేసినప్పుడు పేపర్లలో వేస్తుంటారు. అడ్వర్‌టైజుమెంట్ చార్జెస్ అయినప్పటికి తప్పకుండా పేపర్స్‌లో వేయిస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :- ఇది ఆలోచించవలసిన విషయమే. ఇప్పుడు చెప్పడానికి వీలులేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:- ఏ తేదీ గెజిట్‌లో పడ్డదో చెప్పగలరా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :- సపరేట్ క్వశ్చన్ సర్.

*Shifting of Construction Division from Chittoor.*

1334—

*2408 Q.*Sri P. Rajagopal Naidu*: (*Put by Sri. Ramachandra Rao Deshpande*) Will the hon. Minister for Irrigation and Power be pleased to state:

(a) the reasons for shifting the construction division (Executive Engineer's Office) from Chittoor during May 1962; and

(b) whether sanction has been accorded for this division for 1962-63?

*Sri. A.C. Subba Reddy*:-The subject relates to the State Electricity Board. As ascertained from them, the answer is as follows :-.

(a) After due consideration of the works position as also the low budget provision during this year (62-63) for rural electrification, it was decided to shift the construction division at Chittoor to Gooty and redesignate it as T.L.C. Division to be incharge of works relating to construction of 132 K. V. lines etc., entrusting the continuing works in Chittoor area to Gudur Division.

(b) Sanction to Transmission Line Construction division exists upto 28—2—1963.

*Bangareddypalle Electricity Extension Scheme.*

1335—

*2446 Q:-*Sri C. D. Naidu* (*Put by Sri Ramachandra Rao Deshpande*):—Will the hon. Minister for Irrigation and Power be pleased to state:

(a) the stage at which Bangareddypalle Electricity Extension Scheme in Chittoor taluk and district stands; and

(b) when it will be completed?

*Sri A.C. Subba Reddy*: It has been reported that a scheme for extension of supply to Banagareddipalle and 6 other villages in Chittoor Taluq was received from the Superintending Engineer, Operation, Anantapur and is under consideration by the Chief Engineer for Electricity (Board).

(b) Does not arise. now.

*Bridge on Kanigiri-Kandukur Road.*

1336—

*939 Q.—*Sri K. Guruswamy Reddy* (*Kanigiri*) :— Will the hon. Minister for Buildings and Highways be pleased to lstate:

(a) whether estimates have been prepared for the construction of a bridge over Nerella Vagu near Ganga on Kanigiri–Kandukur road in Kanigiri taluk, Nellore district ;

(b) if so, when; and

(c) the estimated expenditure therefor?

*The Minister for Buildings and Highways* (*Sri Mir Ahmed Ali Khan*):—(a) No, Sir.

(b) Does not arise.

(c) Does not arise.

*Construction of a bridge on Kanigiri-Pamuru Road.*

1337—

*941 Q.-*Sri K. Guruswamy Reddy*:—Will the hon. Minister for Buildings and Highways be pleased to state:

(a) whether estimates have been prepared for the construction of a bridge over the river Manneru on Kanigiri-Pamuru Road in Kanigiri taluk, Nellore district;

(b) if so, the estimated expenditure therefor; and

(c) if so, when the work will be taken up?

*Sri Mir Ahmed Ali Khan*:—(a) No, Sir.

(b) Does not arise.

(c) Owing to inadequency of III Plan provision for 'Roads' the works under reference cannot be accommodated in the III Plan. It may however be considered for inclusion in the IV Plan.

*Agricultural Farm at Gundlapalli Village.*

1338—

* 487 (2150) Q.—*Sri P. Parvatareddy (Peddavoora)*—Will the hon. Minister for Agriculture be pleased to state:

(a) the reasons for not paying compensation to the ryots for the land acquired nearly 15 years ago by the Government for starting of an Agricultural Farm at Gundalapalli village, Devarakonda taluk, Nalgonda district;

(b) whether any lease amount has been paid to the ryots every year from the date of taking possession of the said land; and

(c) whether the Government propose to return the said land to the ryots?

*The Minister for Agriculture (Sri A. Balarami Reddy)*:-

(a) The parties submitted several petitions for compensation in the shape of land. The award was delayed for some time and finally it was given in 1958 for Rs. 22,123.93 nP. which was not accepted by the parties, who went in appeal to the Session Court.

(b) No, Sir.

(c) No, Sir.

శ్రీ పి. పర్వతరెడ్డి :- 1950 వ సంవత్సరములో ప్రభుత్వం ఆ భూమిని వ్యవసాయ క్షేత్రానికి తీసుకున్నారు. మంత్రిగారు కొంత డబ్బు యిచ్చినట్లు చెబుతున్నారు. మార్కెటు వాల్యూ యివ్వాలన్నా— ఇంతవరకు డబ్బు యివ్వలేదు. ఈ కేసు కోర్టుకు వెళ్ళింది. ఎకరం రెండుపుట్ల ధాన్యం పండే భూమి రైతులనుంచి దాదాపు 15 సంవత్సరాల క్రితం తీసుకోబడ్డది. ప్రతి సంవత్సరం యింత కౌలు అనే పద్ధతిలోనైనా చెల్లించే అవకాశం వున్నదా అని అడిగాను. మంత్రిగారు వివరంగా చెప్పలేదు. ఆ కేసుకూడ డిస్పోజ్ కాలేదు. రైతులకు డబ్బు దొరకలేదు. తొందరగా వారికి డబ్బు యిప్పించే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :- రైతులకు డబ్బు చెల్లించామని నేను చెప్పలేదు. కాని ఇందులో ప్రభుత్వం ఆలస్యం ఏమీలేదు. భూమి తీసుకున్నమాట వాస్తవము. రైతులు మాకు కాంపెన్సేషను అక్కరలేదు, దానికి సరిపోయే భూమి ప్రతిఫలంగా కావాలని కోరడంవల్ల ఈ అవార్డు యివ్వడమే ఆలస్యమయింది. ఆ అవార్డు వచ్చిన తరువాత రైతులు సెషన్సు కోర్టుకు అపీలుకు పోయినందువల్ల ఆలస్యమయిందని మనవి చేశాను.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :- ఇప్పటికి 12 సంవత్సరాలైంది. వెంటనే వారికివ్వవలసిన డబ్బు యివ్వడానికి ప్రభుత్వం యికముందైనా చర్యలు తీసుకుంటుందా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :- ఎందుకు ఆలస్యమైనదో చెప్పాను. మొట్టమొదట వారు భూమే కావాలని కోరడంవల్ల ఆలస్యమయింది. అవార్డు పాస్ కావడం జరిగాక, డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టులో ఛాలెంజి చేయడం, అవార్డులో నిర్ణయించిన పైకం చెల్లించడం జరిగింది. ఆ తరువాత సెషన్ కోర్టుకు పోయారు, అక్కడ 22 వేలు ఖరీదుచేసే భూమికి 76 వేల రూపాయల చిల్లర కాంపెన్సేషనుగా యివ్వాలని నిర్ణయించబడింది. ఇంటరెస్టుకూడ ఆ పీరియడ్‌నుంచి యివ్వాలని కోర్టు ఉత్తరువు చేయడం జరిగింది. అది ఎక్కువ అని ప్రభుత్వం భావించి హైకోర్టుకు అపీలుకు వెళ్ళింది. అందువల్ల ఆలస్యం అయింది.

శ్రీ వి. శ్రీకృష్ణ :— ప్రభుత్వం 22 వేలు అనుకుంటే కోర్టు 76 వేల రూపాయలు యివ్వాలని నిర్ణయించినందువల్ల ప్రభుత్వం మళ్ళా హైకోర్టుకు అపీలుకు వెళ్ళింది. అందువల్ల ఆలస్యమయిందంటున్నారు. లీజు అమౌంటు యివ్వకుండా, భూమిని తిరిగి యివ్వమన్నా యివ్వకుండా, కోర్టు నిర్ణయించిన రేటుకూడ యివ్వకపోవడం బాధ్యతతో చేసినట్లేనా ?

శ్రీ ఎ. బలరామరెడ్డి:- హైకోర్టులో ఆ అపీలు పరిష్కారం కాగానే యిస్తాము. కోర్టు చెప్పిన డబ్బు బాగా ఎక్కువఅని ప్రభుత్వానికి తోచినందువల్ల అపీలుకు పోవడం జరిగింది.

*Fingerlings supplied to the villages in Kurnool District.*

1339—

*949 Q. *Sri P.O. Satayanarayana Raju (Kosigi)*—Will the hon. Minister for Agriculture be pleased to state:

(a) the number of fingerlings supplied to the villages in Kurnool district during 1961–62;

(b) the amount spent for the purpose; and

(c) the steps taken for the development of inland fisheries there?

*Sri A. Balarami Reddy* :–

| | | |
|---|---|---|
| (a) Seed supplied to Blocks | ... | 82,606 |
| Supplied to private pisciculturists. | ... | 4,398 |
| | | 87,004 |

(b) Rs. 2,000/- for Kurnool division.

(c) The activities of the department centre round conservation, exploitation and development of Inland fisheries. During 1961–62, the 34 tanks under the control of Department, were surveyed from the point of view of development of fisheries. Fish seed is imported from other divisions and stocked in the tanks. Deep Water neetting experments are undertaken. Licences are issued for fishing in Cumbum tank. The scheme for Expanded Nutrition Programme with the aid of UNICF is under implementation in Kodumuru Block.

*Sri P. O. Satyanarayana Raju*: Will the hon. Minister be pleased to give the reasons for the slow development of inland fisheries ?

శ్రీ ఎ. బలరామ రెడ్డి :- ఆ జిల్లాలో పెద్ద చెరువులు ఎక్కువగా లేవు. కంభం టాంక్ ఒకటి వున్నది. అక్కడ ప్రయత్నం చేస్తున్నాము. 34 చిన్న చిన్న చెరువులు వున్నాయి. వాటిలో ఈ కార్యక్రమం కొనసాగించడానికి ప్రభుత్వం పూనుకుంది. పని జరుగుతూ వుంది.

* Q. No. 1340

*Compounding fees in respect of Forest Offences.*

1341 —

* 2107 Q.–*Sri P. Rajagopal Naidu* (*Put by Sri T. K. R. Sarma*) :—Will the hon. Minister for Agriculture be pleased to state:

whether there is any proposal with the Government to empower the Forest Range Officers to Collect Compounding fees for the forest offences, with special reference to Chittor East Division?

*Sri A. Balarami Reddy* :– Forest Range Officers are already empowered to collect compounding fees in respect of Forest Offences.

*Development of Minor Produce in the Forests.*

1342—

* 2321 Q.—*Sri P. Rajagopal Naidu* (*Put by T. K. R. Sarma*) : - Will the hon. Minister for Agriculture be pleased to state:

(a) whether any officer was appointed during 1960–61 to suggest ways and means to develop minor produce in the forests in the State;

(b) whether any report was submitted by him to the Government;

(c) wherther the report was published; and

(d) the action taken by the Government on the report.

*Sri A. Balarami Reddy*: - (a) An Assistant Conser vator of Forests with two Range Officers and other Ministerail staff to assist him

*Not put and not answered in the House. Hence the question and answer are included in the proceedings at the end of the Question Hour.

was appointed during 1959–60 and 1960–61 to conduct Economic Survey of Minor Forest Produce and its utilisation to the best advantage of the State.

(b) The answer is in the affirmative.

(c) The answer is in the negative.

(d) Action is being taken to print and distribute copies of the report among all Forest Officers for taking action on the verious suggestions contained in the report.

శ్రీ జి. గంగారెడ్డి (మధోల్):- అధ్యక్షా, ఈవేళ రాజగోపాల నాయుడుగారివి పది ప్రశ్నలున్నాయి. మూడు ప్రశ్నలకంటే ఒక మెంబరువెక్కువ వేయకూడదని వున్నదికదా. ఇకముందైనా ఇట్లా రానీయకుండా చూస్తారా ?

మిస్టర్ స్పీకర్ :- ఆ రూలును రిలాక్స్ చేశాము. వారు ఎక్కువ ప్రశ్నలు పంపిస్తున్నారు. రోజూ 20 ప్రశ్నలు వేయాలి. ఈనాడుమాత్రం వారివి పది ప్రశ్నలు వేశారు, అంతే.

శ్రీ కె. ఎల్. నరసింహారావు:- అధ్యక్షా, ప్రభుత్వంవారు అధికోత్పత్తి, పశుగణ పోషణ, మన ప్రణాళికలు, ప్రాథమిక లక్ష్యాలు మున్నగు ఐదారు పుస్తకములు మాకు డిస్ట్రిబ్యూట్ చేశారు. అవి ఫిబ్రవరి, మార్చి, ఎప్రిల్ 1962 లో అచ్చు వేయబడి గ్రామసీమలలోకి వచ్చేశాయి. సభ్యులకు మాత్రం మార్చి 63లో యిస్తున్నారు. ఇట్లా ఆలస్యం కావడానికి కారణం ఏమిటి? వీలున్నంత తొందరగా యిచ్చే ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను.

మాకు ప్రతి సంవత్సరం డైరీలు యివ్వడం అలవాటుగా వుంటున్నది. మార్చి 12 వ తేదీ వచ్చినా యింతవరకు మాకు డైరీలు యివ్వలేదు. అసలు జనవరి నెల నుంచి డైరీలు వ్రాసుకోవాలికదా. ఇట్లాగే గవర్నమెంటు పబ్లికేషన్స్ ఏమివచ్చినా ఎం. ఎల్. ఎలకు సంవత్సరం, అర్ధసంవత్సరం గడచినతరువాత వస్తున్నాయి గాని సమయానికి అందడంలేదు. ఇకముందైనా సమయానికి యిచ్చే ఏర్పాటు చేయించవలసిందిగా ప్రార్థిసున్నాను.

*Cold storage facilities for Mangoes in Chittoor District.*

1340—

* 1022 Q.— *Sri P. Rajagopal Naidu.*—Will the hon. Minister for Agriculture be pleased to state:

(a) whether the Government are contemplating to create cold storage facilities for mangoes in Chittoor district; and

(b) if so, when they will be created?

(a) The answer is in the negative.

(b) Does not arise.

## PAPERS LAID ON THE TABLE.

*Rules and amendments made under Section* 69(1) *of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act.* 1959.

The *Minister for Agriculture* (*Sri. A. Balarami Reddy*)- With your permission, Mr. Speaker, on behalf of the Minister for Planning and Panchayat Raj, I beg to lay on the Table under sub-section (2) of Section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959 a copy of the following rules and amendments made in exercise of the powers conferred by sub-section (1) of section 69 of the said Act and notified in the following issues of the Andhra Pradesh Gazette.

| *Rules issued in-* | *Published in Gazetted dated.* |
|---|---|
| 1. G.O. Ms. No, 936 P & LA dated 17—7—1962 | Rules Suppleemnt Part I, dated 13—9—1962 |
| 2. G·O. Ms. No. 1233 P & LA dated 26—9—1962 | Part I, dated 1—11—1962 |
| 3. G.O. Ms. No. 1245 P & LA dated 27—9—1962 | Rules Supplement Part I, dated 25—10—1962 |
| 4. G.O. Ms.No. 1394 P & LA dated 8—11—1962 | Rules Supplement Part I, dated 29—11—1962 |

5. G.O. Ms. No. 1470, P & LA Part I dated 13—12—1962
   dated 24—11—1962

6. G.O. Ms. No. 1471 P & LA Part I dated 13—12—1962
   dated 24—11—1962

7. G.O. Ms.No. 1521 P & LA Rules Supplement Part I,
   dated 11—12—1962 dated 27—12—1962

8. G.O. Ms. No.1522 P & LA Part I dated 27—12—1962
   dated 11—12—1962

*Mr. Speaker*:- Paper laid on the Table

*The Andhra Pradesh (Telangana Area) District Municipalties (Payment of Bills and Charges) Rules* 1962.

*The Minister for Municipal Administration (Sri A. Venkataramaiah)*: Mr. Speaker, Sir, I beg to lay on the Table a copy of G.O. Ps. No. 1392, Municipal administration dated 26—10—1962 containing the Andhra Pradesh (Telangana Area) District Municipaities (Payment of Bills and charges) Rules, 1962, applicable to the Municipailties in Telangana Region, as required under section 308 (1) of the Andhra Pradesh (Telangana Area) District Municipalities Act, 1956.

*Mr. Speaker* :- Paper laid on the Table.

*Annual Financial Statement (Budget) for the year*, 1963–64. *Voting of Demands for Grants*:

Demand No. XXIX–Interest on Capital Outlay on Multipurpose River Schemes—Rs. 3,39,41,000.

Demand No. XXX–Irrigation—Rs. 7,89,09,700.

Demand No. XLVI–Capital Outlay on Multipurpose River Schemes—Rs. 18,53,70,600.

Demand No. XLVII–Capital Outlay on Irrigation—Rs. 6,81,27,000.

Demand No. XXXI -Electricity—Rs. 3,26,88,000.

Demand No. XLVIII–Capital Outlay on Electricity Schemes—Rs. 6,09,66,600.

శ్రీ ఎ. రామచంద్రా రెడ్డి :- అధ్యక్షా, మన రాష్ట్రంలో మొత్తం 28,997 గ్రామాలు ఉన్నవి. ఇందులో 4,084 గ్రామాలకు మాత్రమే యింతవరకు విద్యుచ్ఛక్తి సప్లయి చేసినదని నిన్న మనవి చేసిన సందర్భంలో సమయం అయిపోయింది. ఈ సందర్భంలో ఇంకా 24,913 గ్రామాలకు అదనముగా ప్రభుత్వము విద్యుచ్ఛక్తి సప్లయి కావించవలసి ఉన్నది. 24,913 గ్రామాలలోని ప్రజలు అంధకారమయ జీవితమును అనుభవిస్తున్న సంగతి ప్రత్యేకంగా తెలుపవలసిన అవసరం లేదు. ఈ అణుయుగంలో ఆంధ్రరాష్ట్రంలో 24 వేల గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయడానికి సమగ్రమైన స్కీము తయారు చేయలేదని ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. కనీసం చతుర్థ పంచవర్ష ప్రణాళిక అంతం అయ్యేనాటికైనా 24 వేల గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి కావించడానికి ప్రభుత్వం సమగ్రంగా ఆలోచించి సమగ్ర పథకాన్ని రచించడానికి పూనుకోవలసినదిగా మరొకసారి ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను. శ్రీ జె.వి. నరసింగరావుగారు విద్యుచ్ఛక్తి మంత్రిగా ఉండగా కొన్ని స్కీములకు ప్రారంభోత్సవం చేశారు. ఆయన మంత్రిపదవి పోగానే ఆ స్కీములు ఆగిపోయాయని ఆవైపునుంచి మాట్లాడారు.

(*Sri P. V. Sivaiah in the Chair*)

వారి తరువాత శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు విద్యుచ్ఛక్తి శాఖకు మంత్రిగా ఉండగా కొన్ని స్కీములకు ప్రారంభోత్సవం చేశారు. వారు పోవడంతోనే ఆ స్కీమ్సు అన్నీ ఎగిరిపోయాయి. ఇప్పుడు మంత్రిగా శ్రీ సుబ్బారెడ్డిగారు వచ్చారు. శ్రీ సుబ్బారెడ్డిగారుండే నాలుగు సంవత్సరాలలో అదనముగా 24 గ్రామాలకు విద్యుచ్ఛక్తిసప్లయి చేయబోతున్నామని ప్రభుత్వం తీవ్రంగా తీసుకుని సమగ్ర పథకాన్ని రచించి ప్రకటించవలసినదిగా మనవి చేస్తున్నాను. విద్యుచ్ఛక్తి రేట్లు ఇతర రాష్ట్రాలలోకంటె మన రాష్ట్రంలో హెచ్చు రేట్లున్నాయని ప్రత్యేకముగా చెప్పవలసిన అవసరం లేదు.

అనేక సందర్భాలలో ముఖ్యమంత్రిగారు సమాధానం ఇస్తూ వాస్తవంగా ఇక్కడ విద్యుచ్ఛక్తి రేట్లు ఎక్కువగా ఉన్నాయని అంగీకరించిన విషయమే. అయితే వున్న రేట్లను కేన్సిలు చేస్తూ వాటి బదులు రేట్లను హెచ్చిస్తూ గెజిటులో ప్రకటించారు అని మార్చి మొదటి తేదీనుండి అమలులోకి వచ్చాయని తత్ఫలితముగా రు. 1,40,00,000 లు అదనముగా వస్తుందని పాలసీ స్టేటుమెంటులో మంత్రిగారు చెప్పారు. రేట్లను తగ్గించడం బదులు హెచ్చించడం విచారకరమైన విషయం. ఇతర రాష్ట్రాలన్నింటితో పోల్చి చెప్పడానికి సమయం లేదుగాని మచ్చుకి మైసూరు రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి రేట్లు ఏవిధముగా ఉన్నాయో తమద్వారా ప్రభుత్వదృష్టికి తేదలుచుకున్నాను. మైసూరు రాష్ట్రంలో మొదట 105 యూనిట్లకు 5 నయాపైసలు తీసుకోబడుతవి. 105 యూనిట్లకు పైబడితే ప్రతి యూనిటుకి 3 నయాపైసలు మాత్రమే. కాని మన రాష్ట్రంలో మొదటి 200 యూనిట్లకు ప్రతి యూనిటుకు 9 నయాపైసలు. 200 యూనిట్లకు పైన 500 యూనిట్లకు తక్కువ అయితే 8 నయాపైసలు 500 యూనిట్లకు ఎక్కువయితే ప్రతి యూనిటుకి 6 నయాపైసలు ఈ రేట్లను ప్రభుత్వం కేన్సిలు చేసి flat rate పెట్టారు. మార్చి మొదటి తేదీనుంచి 8 పైసలు ఇవ్వవలసి ఉంది. ఇంతకుముందు minimum charge ఒక H. P. కి 20 రూపాయలుంటే దానిని 45 రూపాయలకు పెంచారు. ఈ విధంగా హెచ్చించడంవల్ల రు. 1,40,00,000లు అదనంగా లభిస్తుందని మంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. ఈ విధముగా రేట్లను పెంచడంవల్ల బావులక్రింద తరి సేద్యం చేసేవారిపైన మోయరాని భారం పడుతుంది. 20 రూపాయలను 45 రూపాయలకు పెంచడంకూడా మోయరాని భారం అవుతుంది. మోటర్లు పెట్టుకుని 10 సంవత్సరాలకు అగ్రిమెంటు వ్రాసినవారు హెచ్చించడంవల్ల మోయజాలం మోటరు తీసివేసినా ఫరవాలేదంటున్నారు. ఈ విధమయిన ఉదాహరణలు అనేకం తీసుకురాగలను. అందుచేత ప్రభుత్వం పునరాలోచించి ఇంతకు పూర్వం ఉన్న రేట్లను అమలు పరచవలెనని మనవి చేస్తున్నాను. ఇంతకు పూర్వం ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటువారు స్కీములను సర్వే చేయడానికి గ్రామాలకు వెళ్ళినపుడు 3 H.P. కావలసి వుంటే remunerativeగా వుండదుకనుక ప్రభుత్వం ఇవ్వదని దానికి బదులు 5½ H.P. తీసుకోవలసినదని 5 H.P. అవసరమైతే 10 H.P. కి అంగీకరిస్తేనే మంజూరవుతుందని చెప్పడంవల్ల అగ్రిమెంటు వ్రాయించారు. 5 H.P. వ్రాసినప్పటికీ 3 H.P. తీసుకున్నారు. 10 H.P. వ్రాసినప్పటికీ 5 H.P. తీసుకున్నారు. అగ్రిమెంటులో ఉన్నదాని ప్రకారం 20 రూపాయలను 40 రూపాయలకు హెచ్చించడంవల్ల ఈనాడు రైతులు మోటరు లేకున్నా ఫరవాలేదు, ఈ పన్ను భారం మోయలేము అని రైతాంగంలో ఆందోళన వచ్చింది. కనుక అన్ని విషయాలను దృష్టిలో ఉంచుకుని ఏ బావికి ఎన్ని H.P. తీసుకున్నారో చూసి దాని

ప్రకారం పూర్వంవలె వుంచాలని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం సానుభూతితో ఆలోచిస్తుందని విద్యుచ్ఛక్తి మంత్రిగారు ప్లానింగు మంత్రిగారు రీజియనల్ కమిటీలో సబ్ కమిటీలో చెప్పారు. కాని పాలసీ స్టేటుమెంటులో కొచ్చింపువల్ల 1,40,00,000 రూపాయలు వస్తుందని చెప్పడం విచారకరంగా వున్నది. సావధానంగా సానుభూతితో ఆలోచించి ఇంతకు పూర్వం ఉన్న రేట్లే వుంచుతామని ప్రకటిస్తే రైతాంగానికి మేలు చేసినవారవుతారు. ఎన్ని H.P. set పెట్టుకున్నారో ఆ ప్రకారంగా తీసుకోవలసినదని మనవి చేస్తున్నాను. మంత్రిగారు రైతుబాంధవులని పేరుగలిగినవారు. రైతుల కష్టాలను తెలిసినవారు. రాయలసీమనుంచి వచ్చినవారు. రాయలసీమ తెలంగాణా వ్యవసాయ రంగంలో వెనుకబడి వున్నవి. ప్రభుత్వముయొక్క సర్వే రిపోర్టులో సర్కారు ప్రాంతం 3½ దామాషా తెలంగాణా 1½ రాయలసీమ 1% ఈ విధముగ గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి కావించబడినది. రిపోర్టులో సర్కారులో 2048 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడినదని, రాయలసీమలో 1200 గ్రామాలకు తెలంగాణాలో 833 గ్రామాలకు సప్లయి కావించబడినది. తెలంగాణా, రాయలసీమ ప్రాంతములు చాల వెనుకబడినవని కరువుకు గురి అవుతున్నవని తెలియని విషయం కాదు. అందుకని రాయలసీమ, తెలంగాణా లాంటి వెనుకబడిన ప్రాంతాలలో గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి కావించడానికి స్కీములు తయారుచేసి అమలు చేయవలసిన అవసరముంది. కృష్ణా, గోదావరిలాంటి పెద్ద పెద్ద ప్రాజెక్టులున్నాయి. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు రు. 138 కోట్లు ఖర్చుపెడుతున్నారు. ఈ పెద్ద ప్రాజెక్టులవల్ల సర్కారు జిల్లాలోని ప్రజలు రైతులు చాల బాధపడుతున్నారు. తెలంగాణాలోకాని రాయలసీమలోకాని పెద్ద ప్రాజెక్టులు కట్టే అవకాశాలు లేవు. అక్కడ ముందుకూడా ఎట్టి అవకాశాలు లేని సందర్భంలో ప్రభుత్వం కొన్ని కోట్లు ఖర్చుచేసి పెద్ద ప్రాజెక్టులుకూడా కడుతున్నపుడు విద్యుచ్ఛక్తిపై అదనంగా ఖర్చుచేసి అయినా తెలంగాణా రాయలసీమలలో ఎక్కువ గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయడం అవసరమని ప్రభుత్వం దానిని గుర్తించి తగిన చర్య తీసుకుంటారని మనవి చేస్తున్నాను. పోచంపాడు ప్రాజెక్టు విషయం ఆరవ పేజిలో చెప్పారు—ఈ సంవత్సరం 15 లక్షలు కేటాయించామని. ఈ ప్రాజెక్టుకు 15 కోట్లు ఖర్చు అవుతుందని ప్రభుత్వంవద్ద డబ్బు లేనందువల్ల తెలంగాణా నిధులనుంచి 50 లక్షలు అడిగామని ఇందులో ఉన్నది. పోచంపాడు ప్రాజెక్టు తెలంగాణా ప్రజలకు జీవగర్ర, బి. రామకృష్ణారావుగారు ఈ ప్రాజెక్టును కట్టితీరుతామని శాసనసభలో అంగీకరించారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడకపూర్వం విశాలాంధ్ర వాదులమైన మేము మనకు పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం కావాలంటే, ఆంధ్రప్రదేశ్ ఏర్పడితేనే ఖర్చులను తగ్గించుకుని తెలంగాణానుంచి వచ్చే ఎక్సైజ్ ఏడుకోట్ల రూపాయల డబ్బుతో కట్టుకోగలుగుతాము

అని వాదించినవారము మేము మా, పార్టీ. ఇంతకాలం [illegible]చినా పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణానికి 15 లక్షల రూపాయలు నామమాత్రంగా కేటాయించడం, 50 లక్షల రూపాయలనిధులు తెలంగాణా నిధులనుండి కావాలని బిచ్చం ఎత్తడం ఆశ్చర్యంగా ఉన్నది. తెలంగాణా నీరా నిధులనుండి 50 లక్షల రూపాయలు అడుగవలసిన అవసరం ఏమి వచ్చింది? తెలంగాణానుంచి వచ్చిన డబ్బు తెలంగాణా అభివృద్ధిపై ఖర్చు చేయడంలేదని గత మూడు నాలుగు సంవత్సరాలనుండి అనేకమైన విమర్శలు వచ్చాయి. ఇప్పటికైనా ప్రభుత్వం తెలంగాణా నిధులనుండి కాకుండా వేరే పద్దులనుండి తగ్గించి అయినా పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. చిన్నతరహా నీటిపారుదల నిర్వహణకై నాలుగుకోట్లు ఖర్చు చేస్తున్నామని ప్రకటించారు. చాలా సంతోషం. తెలంగాణాలోను రాయలసీమలోను ఎన్నో చిన్న చెరువులు గండ్లు పడి వున్నాయి, కట్టలు లేవు. నల్గొండ జిల్లాలోనే నాలుగైదు వందలవరకు ఉన్నాయి. ఈ నాలుగుకోట్ల రూపాయలు సరిపోవని మనవి చేస్తున్నాను. కనీసం కేటాయించిన డబ్బు అయినా సకాలంలో ఖర్చు చేసేందుకు ప్రభుత్వం తగు చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను. మూసీనది హైదరాబాదు మధ్యనుంచి ప్రవహిస్తోంది. దానిపై 22 ఆనకట్టలున్నాయి. అందులో రెండు ఆనకట్టలుమాత్రమే మంచి స్థితిలో వున్నాయి. తక్కిన కట్టలన్నీ సర్ సాలార్‌జంగ్ కాలంలో నిర్మించబడినవి. ఆ ఇరవై ఆనకట్టల మీద ఆనాటినుంచి ఈనాటివరకు ఒక్క రాగిపైస అయినా ఖర్చు చేయలేదు. కొన్ని వేల ఎకరాల భూమి ఉన్నది. ప్రతిరైతు గడ్డపారలతో గండ్లు పూడ్చుకుని నీరు తీసుకుని వెడుతుంటాడు. గత సంవత్సరం అదనపు శిస్తు చట్టం చేసిన ఫలితంగా రేట్లు చాలా వరకు పెరిగిపోయాయి. ఈ విధంగా అదనంగా వచ్చే ఆదాయంతోనైనా ఆనకట్టల నిర్మాణానికి పూనుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. గత సమావేశంలో ప్రశ్న వేశాను. సమాధానం చెప్పారు. 22 ఆనకట్టలున్నాయి; అందులో రెండు ఆనకట్టలు మాత్రమే పి.డబ్ల్యు.డి. వారు చేస్తున్నారు; తక్కిన 20 ఆనకట్టలపై ఏమీ ఖర్చు పెట్టలేదు; వాటికి స్కీము తయారవుతోంది. సర్వే అవుతోందని చెప్పారు. ఈనాడు 20 ఆనకట్టలు శిథిలావస్థలో వున్నాయి. వాటి విషయమై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. భోనగిరి తాలూకాలో గంధమల్ల చెరువు అని వుంది. పెద్ద చెరువు. గట్టు చూస్తేనే కండ్లు తిరుగుతాయి. వంద సంవత్సరాల క్రితమే ఆరేడు గండ్లు పడ్డాయి. జాగీరు పరిపాలనలో ఆ గ్రామం ఉండడంవల్ల గండ్లు పూడ్పించడానికి జాగీరుదారుకు శక్తి లేకపోవడంవల్ల అలాగే ఉండిపోయింది. గంధమల్ల చెరువు నిండితే వర్ధమానకోటకు నీరు వస్తుందనే సామెతకూడా వుంది. వర్ధమానకోట 70 మైళ్ళలో ఎత్తైన ప్రదేశంలో వుంది. ఈ చెరువును బాగుచేస్తే కొన్ని వేల ఎకరాలు సాగు అవుతాయి.

ఈ ప్రాజెక్టును ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్చారు; ద్వితీయ ప్రణాళికలో చేర్చారు; మూడవ ప్రణాళికలో చేర్చారు. ఇంతవరకు గంధమల్ల చెరువు అదేవిధంగా ఉండిపోయింది. జె. వి. నరసింగరావుగారు, మెహ్దీ నవాజ్ జంగ్ గారు, డాక్టర్ మేల్కోటేగారు—వీరందరి కాలాలలోను cut motions తీసుకురావడం, ఆందోళన చేయడం జరిగింది. మూడవ ప్రణాళిక అంతం అవుతున్నా గంధమల్ల ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకోకపోవడం చాలా విచారకరమైన విషయం. ఈనాడు విద్యుచ్ఛక్తి మంత్రిగారు ఆంధ్రలోను తెలంగాణాలోను అమలులో వున్న విద్యుచ్ఛక్తి రేట్లను హెచ్చు చేశారు. వాటిని కాన్సిల్ చేసి కనీసం గత సంవత్సరం ఉన్న రేట్లనైనా అదే ప్రకారంగా ఉంచాలని మనవి చేస్తున్నాను. మైసూరురాష్ట్రంలోని రైతు మూడు పైసలు ఇస్తున్నదానికి ఆంధ్రప్రదేశ్ లోని రైతు 8 పైసలు ఇవ్వవలసివస్తోంది. ఇది మోయరాని భారం అని వేరే చెప్పవలసిన అవసరంలేదు. అక్కడ H. P. కి రు. 18 లు అయితే ఇక్కడ రు. 45 లు—రెండింతలుకంటే ఎక్కువ. ఈ విధంగా గోళ్లు ఊడకొట్టి వసూలు చేస్తే రైతాంగంలో అసంతృప్తికి దారి తీస్తుంది. సానుభూతితో ఆలోచించి గత సంవత్సరం ఉన్న రేట్లనే అమలు చేయాలని మనవి చేస్తున్నాను. సమయం అయిపోయింది. నేను చెప్పిన ముఖ్య విషయాలపై చర్య తీసుకుంటారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :–అధ్యక్షా, ఈవేళ ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ సమస్య చర్చించే సమయంలో ఆంధ్రులకు చాలా విషాదమైన వార్త పత్రికలలో వస్తుంది. శ్రీశైలం ప్రాజెక్టుకూడా చేయడానికి ప్రత్యేక ప్రయత్నాలు ఢిల్లీలో జరుగుతున్నాయి. అందుకై మూడు రాష్ట్రాల పార్లమెంటుసభ్యులు కలిసి మాట్లాడుతున్నారు. అందులో నీళ్ళు ఎన్ని ఉన్నాయనే సమస్యపై వివాదాలు వచ్చాయని 1951 ఒడంబడికను విస్మరించి వ్యవహరించడానికి ఎవరికి అభ్యంతరం లేదని వార్తలు వస్తున్నాయి. ఈ వార్తలమీదనే మనం ఆధారపడవలసివస్తోంది. గుల్హాతీకమిషన్ రిపోర్టు ఎన్నిరోజులు రహస్యంగా ఉంటుందో, దానిలో విషయాలన్నీ విన్నవేతప్ప కళ్ళారా జూసినది లేనందువల్ల చర్చలన్నీ రహస్యంగానే ఉన్నందువల్ల ఈ విషయాలన్నీ వార్తలుగానే వున్నాయికాని ఏనాడు పిడుగువలె వార్తవస్తుందో తెలియని స్థితిలో వున్నాము. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1951 ఒడంబడికను మార్చేది లేదని చెప్పాము అన్నారు. సంతోషం. మహారాష్ట్ర, మైసూరు ముఖ్యమంత్రులు ఢిల్లీలో కూర్చుని కేంద్ర ప్రభుత్వంమీద తీవ్రమైన వత్తిడి చేస్తున్నారు. ఎందుకు ? శ్రీశైలం ప్రాజెక్టు ఆపుచేయాలని, జవహర్ లాల్ నెహ్రూ గారివద్దకు వెళ్ళారు. వారుకూడా ఆలోచన చేస్తామన్నారు. వారు అటు చెప్పారు అనికాని ఇటుచెప్పారు అనికాని

చెప్పను. దానికి తగిన pressure ఇవతలనుంచి వస్తున్నదా అంటే గట్టిగాచెప్పాను నే కాని తగిన pressure లేదేమో అనిపిస్తుంది.

ఈవివాదము గురించి ఆలోచిస్తే కొయనా ప్రాజక్టు పైన వున్నట్లుగా తోస్తున్నది. మైసూరు ప్రభుత్వము 1000 T.M.C.నీరు కావాలని అడుగుతున్నది. వాడుకలోవున్నది పోగా మిగిలిననీరు 1000 T. M. C అని 1951లో పెద్దలు అనుకొన్నారు దానిలో 1000 T. M. C. వారికి కావాలంటే ఎక్కడనుంచి వస్తుందో బోధపడడము లేదు. "మేము ఏమీ ప్రాజెక్టులు ఇవ్వలేదని చెపుతున్నారు". ఆ అగ్రిమెంటునాడే 127 T. M .C. కొయనా ఇర్రిగేషను ప్రాజెక్టు కోసము, హైడ్రో ఎలక్ట్రిక్ కోసం 46 T. M. C. వారు అడిగారు హైదరాబాదు ప్రభుత్వము పైన మైసూరువారు నేరము చేస్తున్నారు. Upper Krishnaకి నీరు హైదరాబాదు ప్రభుత్వము అడగ లేదు మమ్ములను మరచిపోయింది." అని అన్నారు. 125 T. M. C., కావాలని అడగడము జరిగినది. నిజలింగప్పగారు ఒకమాట చెప్పారు. So long as there is no sufficient water for irrigation in the thirsty and famine stricken areas, it is not morally justified to make the position worse, by diverting water into the sea. 226 T. M. C. సముద్రములో కలపడానికి కావలసివుంటుందని, గోదావరి నీరు 25 T. M. C. ఇవ్వవలసివుంటుందని గుల్హాతీ కమీషను రిపోర్టులో చెప్పినట్లు తెలుస్తున్నది. 226 T.M.C, ఎప్పుడయితే అక్కడకు పోతున్నదో అప్పుడు మైసూరు ప్రభుత్వము పోట్లాడడం న్యాయము. సముద్రములో కలపవద్దు Electricity కన్న ముందు Irrigation ముఖ్యము. ఈ రెండింటిని తీసుకొనిరాగలిగినది శ్రీశైలం ప్రాజెక్టు. దీనికి ఎందుకు నీరు ఇవ్వరు? నాగార్జునసాగర్ ప్రాజెక్టు వల్ల ఎక్కువ భూమి సాగవుతుంది మొత్తము పైన కొంత ఉపయోగపడుతుంది తక్కినవాటికి అభ్యంతరము లేదని అన్నాము. మైసూరు ప్రభుత్వము స్థితి కుడితిలోపడ్డ ఎలుక మాదిరిగా వుంది. కాబట్టి చెయ్యి కొరకడానికి ప్రయత్నిస్తోంది. రాష్ట్రాల విభజన తరువాత ఒక కాన్ఫరెన్సు జరిగినది. దానిలో వారికి తోచిన పరిస్థితి ఇది. గాడ్గిల్ గారి కోరికపైన కొయినాప్రాజెక్టుకు 67 T. M. C. ft. water మళ్ళించుకోవచ్చునని చెప్పాము. అప్పుడున్నది బొంబాయి ప్రభుత్వము. బొంబాయిస్టేటులోని బీజపూరు ప్రాంతము చాల బీద ప్రాంతము. అప్పటి బొంబాయి ప్రభుత్వము 121 T. M. C. ft. నీరు direct చేయడానికి ఆలోచించినది వీలైతే 180 T. M. C. feet water direct చేయడానికి 20 నుంచి 40 T.M.C. వరకు అక్కడ కరువు ప్రాంతానికి ఇవ్వాలని ఉద్దేశించబడినది. ఈ నీరు ఎక్కడనుంచి పోవాలంటే అది చదివి వినిపించాను.

The Bombay Engineers said water to be stored in Koyana Dam will have to come out of the allocations of Krishna waters to the Mysore State. Mysore Engineers agreed".

వారికి ఇచ్చిననీరు సముద్రములో కలపడానికి వారు అంగీకరించారు.

They further contended that in case 61 T. M. C. feet of water should be allocated in all the years not admitted by the Mysore Engineers for the present, the pro-rate charges of the capital cost should be on the basis of qualities of design utilisation.

Mysore Engineers also mentioned that they had under consideration the Upper Krishna Irrigation Project with the storage site at Sultanapur. They mentioned that if water could be stored at Koyana dam for the project, storage at Sultanapur could be reduced proportionately. Bombay Engineers pointed out that this proposal would put an entirely different aspect on the subject under discussion as it has all along been thought that those waters were to be used entirely for the benefit of Bijapur District for which no other source was possible-not elsewhere. Such a proposal of storage at Sultanapur could hardly be considered by Bombay Government as entitling to sharing the storage water. Mysore Engineers stated that upper Krishna Project benefits as also the Bijapur. Bombay Engineers clarified that the above project not being an ex-Bombay State project was not relavent to the discussion.

1951లో discuss చేసిన వాటిల్లో నిర్ణయము చేసుకొన్నది కాదుకనుక ఇప్పుడు రావడానికి వీలులేదని అన్నారు. మైసూరు ప్రభుత్వము ఇరకాటములోపడి ఏమిచేయడమా అని ఆలోచిస్తున్నది. మద్రాసు వారికి 5 T. M. C. మంచినీటి కొరకు ఇస్తాము అని మన ముఖ్య మంత్రిగారు చెప్పారు. గోదావరినుంచి వారి ఖర్చు తో వాళ్ళు మంచి

నీరు కొరకు నీళ్ళు తెచ్చుకుంటే అభ్యంతరములేదు అని చెప్పాముకాని ఇస్తాము అని ఎక్కడా చెప్పలేదని మైసూరు ముఖ్యమంత్రి నిజలింగప్పగారు స్టేటుమెంటుయిచ్చారు. మన పార్లమెంటు సభ్యులు, మైసూరు పార్లమెంటు సభ్యులు చర్చ చేస్తున్నారని పత్రికలలో వచ్చినది. ఒకమాట చదివి వినిపిస్తాను. **While differences have continued to persist, one thing it is clear that is that the 1951 agreement should not come in the way of discussions."** 1951 అగ్రిమెంటుకు **binding** అయివుండవలసిన అవసరములేదు. చర్చలు ప్రారంభించవచ్చునని వార్తచూస్తే చాల ప్రమాద పరిస్థితిలో పడ్డాము అని చెప్పవలసివుంటుంది. 1951 అగ్రిమెంటు ఏమి అయినట్లు అని ప్రశ్నిస్తున్నాను "మద్రాసుకు మంచి నీరు కాల్వద్వారా తీసుకొని రావడానికి వీలులేదు. ఆంధ్రప్రభుత్వము నీరు ఇస్తానన్నందుకు సంతోషము. పైపులద్వారానే నీరు తీసుకొని రావలసి వుంటుంది. ఇంకొకవిధముగా అయితే తెచ్చుకొనడానికి వీలులేదు" అని ఖచ్చితముగా లక్ష్మణస్వామి మొదలియారు గారు చెప్పారు. కృష్ణలో బాగా జలవున్నదని, పరిశ్రమలు లేకపోయినా ఈ జల వాడుకొని ఆంధ్రులు బాగుపడుతున్నారని ఉద్దేశము ఉంది. మహారాష్ట్ర ప్రభుత్వము ఒక మాట చెప్పినది. **The dispute relates principally to the waters of Krishna. So far as Godovari river is concerned, barring one or two sub-basins whether the water recources might be tight, the discharge is plenty and no serious difficulties are expected to arise.**

కృష్ణలోని నీరు మహారాష్ట్రకు 220 టి.ఎమ్.సి. **feet** గుల్హాతీ కమీషను ఇవ్వడమే మన పని తలక్రిందులయిపోవడానికి వీలయిన పరిస్థితి ఏర్పడినది. కొయనా ప్రాజక్టులో **submersion** కు ఒప్పుకొంటూ, సంతకము చేసినట్లయితే పోచంపాడు ప్రాజక్టుకు ఒప్పుకొంటాము అని చెప్పారు. ఇది అంతా మన ఇంజనీర్లకు తెలుసు, మంత్రులకు తెలుసు. ఇవాళ వున్న పరిస్థితులలో కృష్ణా, గోదావరి మాత్రమే ప్రధానముగా వుండడానికి కారణము ఏమిటి ? కృష్ణలో నీరు ఎవరికి కావాలి. మైసూరు ప్రభుత్వము ఆ రోజు తీసుకోలేక ఇప్పుడు బాధపడుతున్నది. ఆంధ్రులు చాల ప్రమాదస్థితిలో వున్నారు. గుల్హాతీ కమీషనును కేంద్రప్రభుత్వము వేసినరోజుననే పెద్ద ప్రమాదము జరుగుతుందని అనుకొన్నాము. ఈ కుట్రను రహస్యముగా వుంచి ఎప్పుడో ఒకసారి బయటపెట్టడానికి కేంద్రప్రభుత్వము ఆలోచిస్తున్నది. కృష్ణలో నీరు ఎక్కడవుంది

అని అడిగితే కృష్ణలోనీరు లేదు గోదావరినుంచి తీసుకునివచ్చి పెట్టమని అన్నారు. గోదావరి నీరు వాడడములేదు కనుక తెచ్చిపెట్టమని అన్నారు. రామపాదసాగరు కావాలని ఇదివరకు కోరినాము. ఇచ్ఛంపల్లి, ఇపూ్పరు ప్రాజక్టులు కావాలని అనుకొన్నాము. వీటన్నింటిని గుల్హాతీ కమీషను ఒకదానికొకటి వ్యతిరేకముగా వున్నవి. వివాదాలున్నవి అని చెప్పి భూపాలపట్నం మునిగిపోతుంది కనుక ఇచ్ఛంపల్లి ఇపూ్పరు ప్రాజక్టులు తీసుకొని రావడానికి వీలులేదని చెప్పడం జరిగింది. రామపాదసాగర్ ప్రాజక్టు లేదు కనుక గోదావరినుంచి కృష్ణలోకి నీరు కలపండి అన్నారు. ఇదివరకు రామపాదసాగర్ సౌత్ కెనాల్ అని ఏదయితే చెప్పారో దానినే అన్వయించి మొత్తముమీద సరిపుచ్చారు. మొత్తము రిపోర్టు చాల ప్రమాదకరమయిన స్థితిలో వుంది. జోనల్ కౌన్సిల్ సమావేశములో మద్రాసుకు నీరు ఇస్తారా అని ఆంధ్రమంత్రులను మద్రాసువారు అడిగారు. రిపోర్టును తయారుచేస్తున్నాము అని అన్నప్పటినుంచి భయము వేస్తున్నది. అధ్యక్షా, అసలు ప్రతి కాగితాన్ని దాచిపెట్టి ప్రజలకు తెలియనీయకపోవటంవల్ల ప్రమాదం వచ్చి అందరు కొట్టుకుపోయే పరిస్థితి వచ్చింది. ఆ రిపోర్టులో అన్ని నీళ్ళు వాడుకొన్నతరువాత మీకు 100 టి. ఎమ్. సి. ఇవ్వటానికి వీలవుతుందని చెప్పారు. ఆ ప్రకారం లెక్కతీసుకొంటే ఆ నీరు ఇప్పుడే వుంది కనుక ఇప్పుడే ఇవ్వవచ్చునని వ్రాయటం జరిగింది. ఉన్న రిపోర్ట్సు అన్నీ ప్రజలముందు పెట్టకపోతే ప్రజలను అంధకారంలో పెడితే, గుల్హాతీ చెప్పిన ప్రపోజల్సును అమలు జరిపితే ఇవాళ కృష్ణానది క్రింద నీరులేని పరిస్థితివచ్చి ఇచ్ఛంపల్లినుండో అల్‌బాక్‌నుంచో కాల్వలనుండి నీరు ఇవ్వవలసిన పరిస్థితి వస్తుంది. వారు ఒకమాట చెప్పారు, కృష్ణకు నాగార్జునసాగర్ క్రింద వున్న భాగానికి ఒక్క చుక్కకూడా అక్కరలేదని. రెండు కాల్వలద్వారా ఇచ్ఛంపల్లి దగ్గర తీసుకోండి, లేదా పోలవరం తీసుకోండి, రెండూ కలిపి 211 టి. ఎమ్. సి. వాటర్ మీరు తీసుకొంటే అది సరిపోతుందని వారుచెప్పారు. అప్పుడు ఇవాళ మనం కడుతున్న నాగార్జునసాగర్ గతి ఏమి కావాలి ? ఇవాళ దేశం మొత్తం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టుకోసం శ్రీశైలం కావాలని ఎదురుచూస్తుంటే అదేం కావాలి ? మద్రాసుకు నీరు ఇవ్వటం తప్పనిసరి అయితే వారు ఎటునుండి తీసుకువెళ్ళినా ఇక మిగిలే నీరు ఏమిటి ? ప్రభుత్వాన్ని గట్టిగా అడుగుతున్నాను. ప్రభుత్వం ఏ దృక్పథంలో వున్నదని. సుబ్బారెడ్డిగారు చెప్పిన మాటలను, సంజీవరెడ్డిగారు చెప్పిన మాటలను మేము విశ్వశించకమానము. కాని విశ్వశించేటప్పుడు హృదయపూర్వకంగా విశ్వశించాలంటే మాకు వున్న వివరాలన్నీ చెప్పవలసిన అవసరం వుంది. జోనల్ కౌన్సిల్‌లో ఒక ఇంజనీర్ రిపోర్టు ఇస్తామని చెబుతున్నారు. ఆ రిపోర్టును బైట పెడతారా అని అడుగుతున్నాను. గుల్హాతీ రిపోర్టు గురించి మళ్ళీ వ్రాస్తారా, మన

ప్రభుత్వం తరఫున అక్కడికి వెడతారా అని అడుగుతున్నాను. మన ఆంధ్రులందరకు ఆందోళన కల్గిస్తున్న సమస్య ఇది. ఇక్కడ శ్రీశైలం ప్రాజెక్టు ఆపితే, గోదావరి ప్రాజెక్టు లేకుండా చేస్తే, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నీరు ఇవ్వకపోతే మా స్థితి ఏమవుతుందని కేంద్రప్రభుత్వాన్ని అడిగారా అని అడుగుతున్నాను. క్రైనా ప్రాజెక్టుమీద కోడ్ ప్లాన్ కమిటీ వ్రాసిన రిపోర్టు నేను చదివాను. దానిలో వివాదం వుందని వారు వ్రాశారు. గుల్హాతీ వ్రాసినవాటిలో కూడ ఒక విషయం తెలుస్తున్నది. ఆయ్యా తగాదాలేని ప్రాజెక్టులు ఏవి, ఇప్పూరు ప్రాజెక్టా, ఇచ్చంపల్లి ప్రాజెక్టా, క్వయినా ప్రాజెక్టా అని అన్నారు. క్వయినా ప్రాజెక్టు ఎవరితో తగాదా అంటే అప్పర్ కృష్ణా ప్రాజెక్టు మైసూరువారితో తగాదావుంది. అప్పర్ కృష్ణా ప్రాజెక్టు కట్టటం నిర్ణయిస్తే వారికి వున్న తగాదా పరిష్కారం కాదని చెప్పారు. తగాదా అక్కడినుండే స్టార్టు అయింది. బొంబాయి పవర్ ఫుల్ గావుంది, మద్రాస్ పవర్ ఫుల్ గా వుంది. నేనో మాట అంటే వారికి కోపంవచ్చింది. ఎనిమీస్ ప్రక్కనవుంటే ఎలా అని. దురదృష్టవశాత్తూ ఎనిమీస్ ఫలితంగా మనం లొంగిపోవటమా లేక బ్రతకటానికి ప్రయత్నించటమా అంటే బ్రతకటానికే ప్రయత్నించక తప్పదు. దానికి భయపడితే లాభంలేదు. కృష్ణా గోదావరి వాటర్ మీద సీరియస్ సిట్యుయేషన్ వుంది. 1951 వ సంవత్సరపు ఒడంబడికలో ఏ మార్పు వచ్చినా ఆంధ్రులు సహించరు. పేపర్లవల్ల మనకు తెలిసింది వేయి టి.ఎమ్.సి.ల వాటర్ వుందని. గుల్హాతీ కమీషన్ వారు చెప్పింది మనకు వస్తున్న వార్తలనుబట్టి నీరు ఇదివరకు వున్నదానికంటె ఎక్కువ వుందని వారు చెప్పింది లేదని, వేయి టి.ఎమ్.సి.లు ఎక్కడవుంది? ఇదివరకు వున్న నీరు వాడుకోగా 980 వుంటే దానిని రౌండ్ ఫిగర్ చేస్తే వేయి అయింది. అది ఆనాడు బొంబాయి ఈనాడు మహారాష్ట్ర, ఆనాడు హైదరాబాదు ఈనాడు మైసూరు, ఆనాడు హైదరాబాదు ఆంధ్ర ఈనాడు విశాలాంధ్ర వీటన్నింటికి కలిపి ఇచ్చింది అవుతుంది. ఆ వేయి టి.ఎమ్.సి లలో మైసూరుకుకూడా కావాలి, లేకపోతే శ్రీశైలం అక్కరలేదని అంటున్నారు. గుల్హాతీ రిపోర్టు 15 వ తేదీన వస్తున్నది. ఎవార్డుగా వస్తే ఏమి చేస్తామనే నిస్సహాయంలో పడతామేమోననిపిస్తున్నది. ఆంధ్రప్రజలు, ఆంధ్ర ప్రభుత్వం చైతన్యవంతంగా వ్యవహరించకపోతే తరతరాలకు తీరని నష్టం సంభవిస్తుంది. ఇక, ఎలక్ట్రిసిటీ ప్రాజెక్టులకుకూడ ప్రమాదం రాబోతున్నది. ఆలిండియా గ్రిడ్ అని ఏర్పాటు చేయబోతున్నారు. ఒకదానిలో మద్రాస్, కేరళ, మైసూర్, ఆంధ్ర దక్షిణప్రాంతం వుంటుందన్నారు. దక్షిణప్రాంతం అంటే శ్రీశైలం వస్తుంది. ఉత్తర ప్రాంతంగా వున్న మాచ్ ఖండ్ ను ఒరిస్సా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ కలిపి ఒకటిగా వేశారు. ఎక్కడెక్కడ విద్యుచ్ఛక్తి వుంటుందో వాటన్నింటిని బాగా

పరిగెత్తినారు. అక్కడ చాలా పలుకుబడి, పరపతి ఉన్న చవన్ అక్కడ ఉన్నారని మనం అనుకొంటున్నాము. కాని మన ముఖ్యమంత్రిగారు ఆ రకంగా పరుగెత్తలేదు.

మన ముఖ్యమంత్రిగారు కూడ ఈ సమయంలో ఢిల్లీ వెడితే,—పాకిస్తాన్ భారత దేశాల మధ్య నదీ జలాల విషయంలో ఈనాటికే తెగకుండా ఏ విధంగా తగాదా ఉన్నదో అదేవిధంగా, ఈ నీటితగాదా విషయంలో మనరాష్ట్రాన్ని భారత దేశంలో అంతర్భాగాలుగా ఉన్నాయా, లేక, వేరు వేరు దేశాలుగా వ్యవహరిస్తున్నావా, అనే విచారకరమైన భావానికి దారితీసే అవకాశం ఉండేదని మనవి చేస్తున్నాను. మన ముఖ్యమంత్రిగారు అక్కడకు పోకుండా వారు చూపించిన నిగ్రహం, హుందాతనం మిక్కిలి కొనియాడతగినది. కేంద్రప్రభుత్వము, మనముఖ్య మంత్రిగారు రాలేదనేది ఒక కొరతగా భావించకుండా, మన ముఖ్యమంత్రిగారు చూపించిన నిగ్రహం, హుందాను కేంద్ర ప్రభుత్వం మనసులో పెట్టుకొని మనకు అన్యాయం జరగకుండా చూడవలసి ఉన్నది. భారత దేశాన్ని ఏక మొత్తంగా చూడాలిగాని—ఏరాష్ట్రాన్ని కా రాష్ట్రం విడి విడి భాగాలుగా చూడకూడదనే అంశాన్ని మనమందరం గౌరవించాలి. ఈ అంశం ముఖ్యంగా గుర్తించవలసింది కేంద్ర ప్రభుత్వం. నదీజలాలు ఎవరికెక్కడ ఉపయోగం ? ఎవరు దీనిని చౌకగా ఉపయోగించుకొని ఎక్కువ పంటలు పండించ గలుగుతారు ?—అనే విషయం కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా ఆలోచించాలి—కేంద్ర ప్రభుత్వం పరిశ్రమలిచ్చే విషయంలో—వాటికి కావలసిన ముడి పదార్థాలు ఎక్కడెక్కడ దొరుకుతాయో ఆలోచించి—అక్కడ పరిశ్రమలు ఇస్తున్నట్లుగా - ఎక్కడైతే హెచ్చు వ్యవసాయానికి అవకాశం ఉన్నదో, ఎక్కడైతే చౌకగా హెచ్చు ఆహారధాన్యాలను పండించగలమో — అక్కడ హెచ్చునీరు ఇవ్వటానికి ప్రయత్నించాలి. భారతదేశంలో అన్ని రాష్ట్రముల కంటే ఆంధ్రదేశమే వ్యవసాయాన్ని చౌకగా చేయ గలుగుతున్నది. మనం చౌకగా నీటిని వ్యవసాయానికి ఉపయోగించుకోగలం— మనకు నదీజలాలకు ఎకరానికి 600 రు. ఖర్చు అవుతుంది ఇదే బొంబాయి వారికి ఎకరానికి 2000 రు. ఖర్చు అవుతుంది.—మైసూరు వారికి 4 వేల రూపాయలు ఖర్చు అవుతుంది. వారు ఒక చోట చెరువు కట్టి ఆ చెరువులోనుండి 300 అడుగులు పైకి నీరు పంపుచేసుకోవాలి. పంపు చేస్తేగాని వారు నీరు ఉపయోగించుకోవటానికి వీలులేదు. కొయినా ప్రాజెక్టులు లాంటివి 11 కట్టుకొని మన నదులలోకి నీరు రాకుండా చేయాలనేది వారి ప్రయత్నము. కేవలం వర్షంకురిసి నదిలోకి వచ్చిన నీరు మాత్రమే మనం ఉపయోగించుకోవాలనే రీతిగా వారి ఎత్తుగడలన్నీ ఉన్నవి. కృష్ణా డెల్టాల మోస్తరివి 11 వారు ఏర్పాటు చేసుకోవాలనేది వారి ఎత్తుగడ. ఈ పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం మనకు న్యాయం చేస్తుందా అన్యాయం చేస్తుందా అని ఆంధ్రదేశంలోని ఆబాలగోపాలం నేడు ఎదురు చూస్తున్నారు. మన కేంద్రప్రభుత్వం కాళ్ళమీద పడి, మొరపెట్టికొని మాకన్యాయం

కలుగజేయమని చెప్పుకోవలసిన పనిలేదు. ఇది యావత్ భారతదేశానికి సంబంధించిన సమస్య కనుక, జవహర్లాల్ నెహ్రూ అందరియొక్క విశ్వాసాన్ని చూరగొన్న ఏకైక నాయకుడు గనుక, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం పక్షపాతంగా వ్యవహరించి మనకు అన్యాయం చేస్తుందని భావించలేము. ఫలానా రాష్ట్రానికి మేలు చేయాలి; ఫలానా రాష్ట్రముకు దగ్గరగా ఉంది—అనేవిధంగా జవహర్లాల్ నెహ్రూ లాంటి మహానాయకులు ఆలోచించకూడదు. వారికి ఉన్నా లేకపోయినా - మనకు మాత్రం జవహర్లాల్ నెహ్రూపైన ప్రగాఢమైన విశ్వాసం ఉన్నదని రుజువు చేసుకొన్నాము. ఎందుకీ తగాదాలు ? మనం ఈ విషయం పండిత జవహర్లాల్ నెహ్రూకు వదలి పెడదాము. ప్లానింగ్ దృష్టిలో పెట్టుకొని, మన అవసరాలు దృష్టిలో పెట్టుకొని వారిని పంపకం చేయమనండి. "మనం గాభరా పడవద్దు; మనకు పైన మేలు చేసే వారు ఉన్నారు, వారి ఎడల మనం విశ్వాసం ప్రకటించాలి, ఈ విషయంలో శాస్త్ర పట్టు విడుపులు ప్రతి ఒక్కరికి ఉండాలి. మనం భారత దేశంలో అంతర్భాగమేగాని, భారత దేశం వేరు—మనం వేరు-అని కాదు. భారతదేశం వేరు, మనం వేరు అని ఇతరులెవరైనా అనుకొంటే అది పొరపాటు." అని చాలా హుందాగా ముఖ్య మంత్రిగారు చెప్పారు. మనహుందా తనాన్ని కేంద్ర ప్రభుత్వంవారు అపార్థం చేసుకొని "ఆంధ్రులు బలహీనురని" అనుకొని మనకు అన్యాయం చేసినట్లయితే భారత దేశంలో మనం అందర్భాగం కాదని ఆంధ్రులలో స్పష్టమయ్యే మోస్తరుగా తయారవుతుందని, అది చాల ప్రమాదకరమైందని మనవి చేస్తున్నాను. "భారత దేశంలో దక్షిణ ప్రాంతానికి అన్యాయం జరుగుతున్నది, ఉత్తరాది వారి నాయకత్వం క్రింద మనం పడి ఉండాలి-ద్రవిడ మండలం పేరుతో మనం ప్రత్యేకంగా ఉంటే, ఉత్తరాది వారి బారినుండి మనం తప్పించుకోగలము"—అని దేశానికి అరిష్టమైన ఆలోచన చేసే ద్రవిడకజగంవారు ఇప్పటికే తమిళ నాడులో ఉన్నారు. ఇట్లాంటిది మన ఆంధ్ర దేశంలో జరగదు-జరగ నివ్వకూడదు—కాని ఈ విషయంలో మనకు అన్యాయం జరిగితే—మన రాష్ట్రంలో తప్పక దీనికి బీజాలు ఏర్పడతాయనే సంగతి కేంద్ర ప్రభుత్వం, కేంద్ర నాయకుల దృష్టిలో ఉంచుకొని వ్యవహరించాలని నా మనవి. కేంద్ర ప్రభుత్వం మనమీద సవతి తల్లి ప్రేమ చూపించటానికి కారణం—కేవలం వారిలోటేనా ? మనలోటు కూడ ఏదైనా ఉన్నదా ?—అన్నది ఆలోచించాలి. వారికి మనమీద ఇంత నిర్లక్ష్యభావం ఉండటానికి-మనంకూడా కొంతవరకు కారణము-మన నాయకులను బలపరచే మోస్తరుగా కొందరు నాయకులు, పెద్దలువ్యవహరించటం లేదు-ఇది చాలా దుర దృష్ట కరమైన విషయము—మొన్న పార్లమెంటులో మన మంత్రిని విమర్శిస్తూ మన (ఆంధ్ర) పార్లమెంటు సభ్యులే మాట్లాడి నారంటే అది

చాలా సిగ్గు పడవలసిన విషయము. మన నాయకులను బలహీన పరచే విధంగా మనం వ్యవహరిస్తున్నందుకు విచారపడాలి, లజ్జపడాలి. ఈ విధంగా చెబుతున్నందుకు నాకు చాలా చింతగా ఉన్నది. మన ఆంధ్ర దేశం చాలా మెలకువతో అప్రమత్తతతో ఉండాలని మన పెద్దలు చెబుతున్నారు. ఆ విధంగా ఉండవలసినదే, ఆందోళన లేవదీయ వలసినదే. ఏ విధంగా ఆందోళన లేవదీయాలి? ఏ విధంగా అప్రమత్తతగా ఉండాలన్నది ఆలోచించాలి–పొట్టి శ్రీరాములు చనిపోయినపుడు పెద్ద ఆందోళన బయలుదేరింది. అది చాలా దౌర్జన్యముతో కూడుకొన్నది. అది మన దేశానికి గాని, ఆంధ్ర దేశానికి గాని మంచిదికాదు. దౌర్జన్యానికి దారి తీసేమో స్తరుగా మన ఆందోళన ఉండకూడదు. మన నాయకులను, మన ముఖ్యమంత్రిని మనమంతా బల పరచాలి. మన ముఖ్య మంత్రిగారికి మన ఏకైక నాయకుడుగా ఆంధ్రదేశాన్ని నడి పించ గలిగిన బాధ్యత, శక్తి ఉన్నదని వావిలాల గోపాలకృష్ణయ్య గారు చెప్పిన దాంతో నేను ఏకీభ విస్తున్నాను. మనకు న్యాయం జరగడానికి మనం త్యాగాలు చేయాలని చెప్పారు–మనం చేయవలసిన త్యాగం ఏమిటి?–నాకు తోచినదేమిటంటే –మనకు ఏలాంటి అన్యాయం జరిగినా మన మంత్రులు రాజీనామా చేయాలి–మన మంత్రులు రాజీనామా చేసినంత మాత్రమున సరిపోదు–మనమందరము కూడా మన రాజీనామాలను ముఖ్య మంత్రిగారి చేతిలో ఉంచాలి–మన శాసన సభయొక్క మర్యాదయేగాక, మన ఆంధ్రప్రజల మర్యాద దక్కించవలసిన బాధ్యత మాదికనుక, మేమంతా మా రాజీనామాలు మీ చేతిలో పెడుతున్నాము–మా రాజీనామాలన్నీ తీసుకొని మీరు ఢిల్లీలో ఉన్న పెద్దలతో సంప్రతించి–"మాకు అన్యాం జరిగిన పక్షంలో–మావాళ్ళెవరు ఎం. ఎల్. ఎ. లుగా ఉండరు; మేం మంత్రులుగా ఉండము– కావలసి వస్తే మీరే ఆంధ్ర రాష్ట్రంలో రాజ్యాంగాన్ని నడుపుకోమని" చెప్పే ధోరణిలో మనం వ్యవహరించ గలిగిన నాడు మనఎడల వారికి గౌరవం ఏర్పడుతుంది. లేకపోతే "ఆంధ్రులు ఊరికే మాట్లాడుతూనే ఉంటారు; ఒకరుమాట్లాడింది మరొకరు వ్యతిరేకిస్తూ ఉంటారు" అనే నిర్లక్ష్యభావం మనపైన ఏర్పడు తుందని మనవి చేస్తున్నాను–

*Sri Tenneti Viswanatham* :—We entirely support the proposal made by the hon Member, Sir.

శ్రీ కె. ఓబుల రెడ్డి:– మన రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులు చాలా 'అన్ యీూజివల్' గా డెవలప్ అవుతున్నది–మనం డబ్బు అంతా తీసుకపోయి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకే ఖర్చు పెడుతున్నాము. అందువల్ల మిగతా ప్రాంతా

లలో అభివృద్ధి లేకుండా ఉంది–ఇప్పటికి కూడ మనమీద నిర్లక్ష్యభావం వహించి కేంద్రప్రభుత్వంవారు తీసుకోవలసినది ఈ irrigation projectను మనమీద రుద్దివారు. ఇలాంటి అన్యాయములు అన్నీ సవరించుకోవలసిన అవసరం ఉన్నది. ఈనాడు opposition అని గాని, ప్రభుత్వానికి సంబంధించిన పక్షం అని గాని లేకుండా ఈ విషయంలో అందరూ ఏకధాటిగా మెలగుతూ ఉన్నారు. కనుక దీనిని ప్రభుత్వమువారు ఉపయోగించుకొని మన ఆంధ్రదేశానికి గౌరవ ప్రదంగా ఉండే మోస్తరుగా వ్యవహరించాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. రామ గోపాల రెడ్డి :–అధ్యక్షా, తెన్నేటి విశ్వనాథం గారు గోపాల కృష్ణయ్యగారు ఓబుల రెడ్డిగారు మాట్లాడిన తరువాత గుల్హాటి కమీషన్ విషయం ఎక్కువగా మాట్లాడ వలసిన అగత్యంలేదు. గుల్హాటి కమిషన్ వారు తీసుకున్న నిర్ణయాలు చాల ఆక్షేపణీయంగా ఉన్నాయి. ఈ మధ్య కేంద్ర మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంగారు వచ్చినపుడు, ఆంధ్రలోపరిశ్రమలకు చాల అవకాశాలున్నాయి. మీరు విద్యుచ్ఛక్తి ఎక్కువ ఉత్పాదన చేయండి అని చెప్పినారు. ఆ విషయ చాలా హాస్యాస్పదంగా కనబడుతుంది. దప్పి అయినవానికి నీవు మంచినీళ్ళు త్రాగు అని చెప్పినట్లున్నది. విద్యుచ్ఛక్తి ఉత్పాదన అయితే దేశం బాగుపడుతుందని అనుకొనేంత పరిజ్ఞానం యిక్కడ ప్రజలకు, ప్రభుత్వానికి ఉన్నదని వారు అంతమట్టుకైనా విశ్వసించాలి. ప్రతిసారి మనం ఎక్కువ విద్యుచ్ఛక్తి ఉత్పాదన చేసే సమయములో కేంద్ర ప్రభుత్వం, గుల్హాటి కమిషన్ లేకపోతే Central Water Commission యివే అడ్డం వస్తున్నాయి. వారుమనకు చెప్పే బదులు ఆంధ్ర చాలవెనుకబడిన ప్రాంతం కనుక దానికి అడ్డం రాకూడదని గ్రహించితే బాగా ఉంటుంది. శ్రీశైలం ప్రాజెక్టు విషయంలో దాని ఎత్తు 80 అడుగులు తక్కువ చేయాలని సూచన చేసినట్లు మనం అందరము చూస్తున్నాము. రాయలసీమకు వరప్రసాదంగా వెలయవలసి ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు ఎత్తు 80 అడుగులు తక్కువ చేసినట్లయితే ఆ రాయలసీమ సమగ్రంగా అభివృద్ధి అయ్యే అవకాశాలు లేకుండా పోతాయి. ఇటువంటి సూచనలు చేస్తూఉంటే దేశ ఆర్థిక పరిస్థితి పాడై పోతుంది. మన ఆర్థిక పరిస్థితి యిప్పటికే మైసూరు, మహారాష్ట్రకన్న ఎంతో వెనుకబడి ఉన్నది. ఇప్పటి మైసూరు మహారాష్ట్ర levelకు ఆంధ్ర ప్రదేశ్ రావాలంటే ఇంకా వచ్చే 4 generationsలో అయినా మనం అందుకోలేక పోవచ్చును. ఈ విషయం ఈ విధంగా మాట్లాడితే ఆంధ్రులు సంకుచిత బుద్ధితో మాట్లాడు తున్నారని అక్కడక్కడ కొందరు అంటారు. సంకుచిత బుద్ధికాదు. ఆంధ్రుల విశాల హృదయం వల్లనే ఆంధ్రులకు తీరని నష్టం

వస్తున్నదని తమ ద్వారా విన్నవించుకుంటున్నాను. ఈ విశాల దృష్టికొరకు కారణం కొంత బలహీనత కూడ కావచ్చు. ఈ విషయాలు 1952 నుంచి చర్చలలో ఉన్నాయి. ఇంత జాప్యానికి ప్రభుత్వం వద్ద ఏమి సమాధానం ఉన్నదని ప్రశ్న. ఇంత తప్పు చేసినందుకు ఆనాడు ఉన్న గవర్నమెంటుకు charge sheet యివ్వవలసి యున్నది. ఈ విధంగా గవర్నమెంటు చేస్తే దానికి ఎవరూ ఆక్షేపణ తెలుపరు. అందుకోసం 1959 నుంచి 62 వరకు ఉన్న గవర్నమెంటుకు అసెంబ్లీ ద్వారా charge sheet యివ్వాలి. సెంట్రల్ లో ఉన్నది Congress Government. States లో ఉన్నది Congress Government. Succesive Government కూడ కాంగ్రెసు గవర్నమెంటే కనుక దీనికి పూర్తిగా బాధ్యత వహించి గవర్నమెంటు తప్పుచేసినదని కనీసం ఒప్పుకోవాలి. మహాత్మ గాంధిగారికి వారసులు ఈ కాంగ్రెసువాదులు. మహాత్మాగాంధి గారి సూత్రాల ప్రకారం తప్పుచేసిన వాళ్ళు ఒప్పుకోవాలి. అందువల్ల ఈ విషయంలో విశాల హృదయం కలిగి పొరపాట్లు జరిగాయి యికముందు పొరపాట్లు కానివ్వము అని ఈ గవర్నమెంటుఒప్పుకుంటే చాలబాగుంటుందని నేనుతమతో మనవిచేస్తున్నాను. నిజామ్ సాగర్ క్రింద drainage system కావాలని 1958లోనో, 59లోనో నిజామ్ షుగర్ ఫ్యాక్టరీ management 9 లక్షల రూపాయల స్కీము తయారు చేసి Chief Engineer Irrigationకు పంపించారు. దానిలో 6 లక్షల రూపాయలు ఫ్యాక్టరీ ఖర్చు పెట్టుకోదలచినది. ఇతర రైతుల భూములు అందులోకలిపి ఉన్నాయి. కనుక 3 లక్షల రూపాయలు రైతుల దగ్గరనుంచి సేకరించవలసి యున్నది. గవర్నమెంటు ఏ మైనా development loan యిస్తే రైతులు ఆ రూపాయలుయివ్వడానికి సిద్ధంగా ఉన్నారు. 1958–59 నుంచి యింతవరకు అ స్కీము Chief Engineer Officeలో ఉన్నది అంటే చాల విచారకరము. దానివల్ల పెద్దనష్టం వస్తున్నది. నిజామ్ షుగర్ ఫ్యాక్టరీలో, ప్లానింగ్ మంత్రిగారు బోధన్ పోయినప్పుడు ఒక drain గవేల ఖర్చుతో తీసినది చూపించినారు దానితో 100 ఎకరాల భూమిని సాగుచేయు చున్నారు. పూర్వం 5, 6 టన్నులు ఉత్పత్తి అయినచోట యిప్పుడు 60, 70 టన్నుల చెరుకు ఉత్పత్తి అవుతున్నది. ప్లానింగ్ మంత్రిగారు మూడు నెలల క్రితం చూసినారు. సాధారణంగా ఒక మినిష్టరు ఒక ప్రదేశానికి పోతే అక్కడ ఏమైన విషయాలు చెబితే రాగానే ఒక note ఆ concerned departmentకు పంపించాలి. వారు పంపించారో లేదో తెలియదు. పంపించకపోతే ఇప్పుడు నేను ఈ సూచన చేసిన తరువాతనైనా దయయుంచి వారు ఈ సూచనను బలపరిస్తే బాగాఉంటుంది. గవర్నమెంటు తక్షణం చర్యలు తీసుకోవాలి. నిజామ్ సాగర్ లో మట్టినిండిపోతున్నది. సాధారణంగా ఈ ప్రాజెక్టులన్నీ 100సంవత్సరాల కోసం desing చేయబడ్డాయి.

ఒక్క భద్రాచలంగల్ మాత్రమే 300 సంవత్సరాల కొరకు design చేయబడ్డది. 100 సంవత్సరాలలో దగ్గర దగ్గర 35, 40 సంవత్సరాలు అయిపోయినాయి. దానిలో మట్టి నిండుతున్నది. ఇంతకు పూర్వం దేవనూరు ప్రాజెక్టు కట్టాలని నిర్ణయం తీసుకొని కొంత survey జరిగింది. అది చాల ఖర్చుతో కూడుకొని ఉన్నది. అందులో 1000 రూపాయలకు కూడి ఒక కిలో వాటు విద్యుచ్ఛక్తి ఉత్పాదన కాదు అని ఆ విధంగా report అయింది. చాల costly affair అని దానిని విరమించుకున్నట్లు తెలిసినది. సాధారణంగా 750 రూపాయలకు ఒక కిలోవాటువిద్యుచ్ఛక్తి ఉత్పత్తిఅవుతుంది. ఏ మైనప్పటికి 4వ పంచవర్ష ప్రణాళిక, 5వ పంచవర్ష ప్రణాళిక నాటికైనా దేవనూరు ప్రాజెక్టు సిద్ధంచేసుకొని అమలు జరపకపోతే నిజామ్ సాగర్‌కు పెద్ద గెబ్బ తగులు తుందని తమ ద్వారా నేను మనవి చేసుకుంటున్నాను. నిజామ్ సాగర్‌లో మట్టి తీసే ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ ఏర్పాట్లకు ఎంతో ఖర్చుఅవుతుంది. అంతకన్న కొత్త ప్రాజెక్టు కడితే నయమని తమ ద్వారా విన్నవించు కుంటున్నాను. నిజామ్ సాగర్ క్రింద కాలువలు ఉన్నాయి. చాల పాతకాలం కాలవలు ఎక్కడ చూసినా తెగి పోయినాయి. ఒక sluice క్రింద 42 ఎకరాల భూమి ఉంటే యింకో sluice క్రింద 135 ఎకరాల భూమి ఉన్నది. ఇది గవర్నమెంటుకు తెలుసు. ఇంజనీర్సు చూశారు. 42 ఎకరాలు ఉన్న sluice క్రింద భూములకు మంచిగా నీళ్ళు సప్లయి అవుతున్నాయి. ఎక్కడైతే 145 ఎకరాలు 135 ఎకరాలు ఒక sluice ఉన్నదో అక్కడ సరిగా నీళ్ళు అందక ఆ పంట దెబ్బతింటున్నది. ఆ విధంగా దెబ్బతింటే దేశానికి నష్టం. అందుచేత పూర్తిగా survey చేయాలని, ఈ లోపాలన్నిటిని కట్టు దిట్టంగా సవరించాలని గవర్నమెంటుతో మనవి చేసుకుంటున్నాను. ఆ ప్రాజెక్టునుంచి ఎంతలాభం పొందవలెనో అంతలాభం పొందలేక పోతున్నాము. ఇంతకుపూర్వమే ఇరిగేషన్ మినిష్టరుగారికి రెండు మూడు సార్లు చెప్పాము. మీరువచ్చి రోడ్డుమీద ప్రయాణించకుండా canal వైపునుంచి పోతే అన్నిసంగతులు మీ కళ్ళబడతాయి అని చెప్పాము. అక్కడ రైతులు తయారుగా ఉన్నారు. గవర్నమెంటు దగ్గర పైకం లేకపోతే రైతులు తాము స్వయంగా కష్టం చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. శ్రమ దానం అంటూ ఉంటారు. ఎక్కడైతే రైతులకు కావలసియున్నదో అక్కడ రైతులు పనిచేసేందుకు తయారుగా ఉన్నారు. అందుకొరకు మంత్రిగారు ఒక్కొక్క Block కు ఒక్కొక్క meeting పెట్టి రైతులందరిని పిలిచి ఈ పనులు చేయవలసి ఉన్నది. మీరందరు కాయకష్టం చేయండి. యుద్ధకాలం. గవర్నమెంటుదగ్గర పైకంఎక్కువ లేదు. అందుకోసం మీరు కష్టంచేయండి అంటే వారు సంతోషంగా చేసేందుకు తయారుగా ఉన్నారు. కాని గవర్నమెంటు ఆ విధమైన ప్రయత్నము చేసేందుకు

సిద్ధ పడడంలేదు. దయచేసి ఇప్పుడైనా పేద్దపడ వలెనని మనవి చేస్తున్నాను. Electricity విషయం. ఎక్కడ Electricity యివ్వాలి. ఎక్కడివ్వవద్దు అనేదానికి ఒక scheme లేదు. Application పెట్టుకోవాలి. హైదరాబాదు వచ్చి పైరవి చేయాలి; గ్రామాలలో ఒక్కొక్క బావికి 100 రూపాయలు చొప్పున పైరవికి వసూలు చేస్తున్నారు. నేను ఆ గ్రామాలకు వెళ్ళాను. వాళ్ళు నన్ను అడిగినారు. ఎకరానికి 100 రూపాయలు యివ్వ వలెనా, అని నన్ను అడిగినారు. ఈ విధంగా ఒక్కొక్క గ్రామానికి 3000, 4000 రూపాయలు వసూలు చేసి ఖర్చు పెడుతున్నారు. గవర్నమెంటు ఏ ప్రదేశానికి light యివ్వదలచుకొన్నదో అదంతా survey చేయించి నిర్ణయాలు తీసుకోవాలి. లేనిచో పెద్ద పెద్ద మొత్తాలు పైరవి క్రింద ఖర్చు పెడుతున్నారో లేక అక్కడ పనిచేసే పెద్దమనిషి తినేస్తారో గాని మొత్తం పైన 30 రూపాయాలనుంచి 100 రూపాయల వరకు గ్రామస్తులు నష్ట పడుతున్నారు. నన్ను అడిగితే ఒక్కొక్క బావికి 5 రూపాయలు యివ్వండి అని చెప్పాను. హైదరాబాదుకు పైరవి కొరకు వస్తే ప్రతిసారి 20 రూపాయలు ఖర్చుఅవుతాయి. నా మోటారులో తిరగండి, నా యింటిలో ఉండండి కాని ఆ విధంగా చేయవద్దు అని నా constituency వాళ్ళకు మనవి చేసుకున్నాను. పెద్దఎత్తున ఒక్కొక్క గ్రామంలో 3 వేలు, 4 వేల రూపాయలు ఖర్చు అవుతున్నాయి. గవర్నమెంటువారు ఎక్కడైతే యివ్వదలచుకున్నారో ఆ బ్లాక్సుగాని, గ్రామాలుగాని, survey చేయించాలి. చెరువు నుండి ఏ గ్రామానికి ఎట్లా నీరు ఇవ్వాలి అని మొదటే నిర్ణయం అవుతుంది. నీళ్ళకొరకు ఆ గ్రామాలవారు పైరవి చేయవలసిన అవసరం ఉండదు. Electricity విషయంలో ఈ విధంగా పైరవి చేయాలంటే చాల కష్టం. Electricity కొరకు ఇంత ఒత్తిడికి గురి కావలసివస్తున్నదో గోచరం కాదు. మోటబావి పెట్టి ఎడ్ల సహాయంతో నీళ్ళతోడి వ్యవసాయం చేస్తే 500 రూపాయలు ఖర్చు అవుతుంది. డీసెల్ ఇంజన్లతో చేస్తే అదే area కు 80 రూపాయలు ఖర్చు అవుతాయి. Electricity తో చేస్తే 40 రూపాయలు అవుతాయి. ఇవి గవర్నమెంటు లెక్కలు exhibition లో వ్రాసిపెట్టారు. నేను note చేసుకున్నాను. 9.40 రూపాయలు ఖర్చుపెట్టి electricity సహాయంతో వ్యవసాయం చేస్తే ఎన్ని వడ్లు పండుతాయో 80 రూపాయలు ఖర్చుపెట్టి డీసెల్ సెట్టు పెట్టి వ్యవసాయం చేసినా అంతే పంట పండుతుంది. 500 రూపాయలు పెట్టి మోటబావితో చేసినా అంతే ధాన్యం పండుతుంది. దీనివల్ల ఎడ్లతో వ్యవసాయం చేస్తే ఎంత నష్టమో గమనించవలసిన విషయం. సమాన కష్టానికి సమాన ఫలితం కావాలని మన సోషలిస్టు సమాజ సిద్ధాంతం. ఎవరైతే 500 రూపాయల కష్టం చేస్తున్నారో వాళ్ళకు ఎంత ధాన్యం పండుతుందో, అంతే ధాన్యం. 40 రూపాయలు పెట్టి electricity

సహాయంతో చేసినా, ఇంత పెద్ద disparity దేశంలో ఉన్నప్పుడు ఆ దేశానికి చాల క్లిష్ట సమస్యను ఎదురు కాగలవు.

శ్రీ పి. శ్యామసుందరరావు (ఆచంట) :- అధ్యక్షా, ఇర్రిగేషన్ డిమాండుపై మాట్లాడే సమయములో మంత్రిగారిదృష్టికి కొన్ని విషయాలు తీసుకురావలయునను కుంటున్నాను. గోదావరిపై పెద్ద ఆనకట్ట నిర్మించే విషయం ఇంతలో అయ్యేది కాదనీ, వాయిదా పడుతుందని అనుకోవలసి వస్తున్నది. గోదావరి డెల్టా ప్రాంతం. ధాన్యాగారంగా చెప్పుకుంటున్న ప్రాంతం. కాని అక్కడ వున్న ధవళేశ్వరం ఆనకట్టకు వంద సంవత్సరాలు నిండినది. దానిని నిర్మించిన ఇంజనీయరుగారు దాని వయస్సు వంద సంవత్సరాలేనని చెప్పారు. హఠాత్తుగ ఎప్పుడైనా ఉధృతంగా నీరు వచ్చినప్పుడు కొట్టుకు పోతుందేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆ ఆనకట్టపై ఇటుకలు, సిమెంటు పెచ్చులుగా వూడిపోవడం జరుగుతున్నది. అందువలన ఆ ఆనకట్టకు బదులుగా బ్యారేజి నిర్మించమని రైతులు ఆందోళన చెందుతున్నారు. నాలుగుమాసాల క్రితం చీఫ్ ఇంజనీయరుగారు, ఇర్రిగేషన్ మంత్రిగారు ధవళేశ్వరం వచ్చినప్పుడు శాసన సభ్యులనందరినీ సమావేశపరిచినప్పుడు ఈ బ్యారేజి విషయం అడిగితే మనకు పోచంపాడు ఆనకట్టకూడ అవుతున్నదని, అది వచ్చినట్లయితే అప్పుడు బ్యారేజి నిర్మాణం అవసరమో, అవసరం కాదా అనే విషయం పోచంపాడు ఆనకట్టను దృష్టిలో వుంచుకుని ఆలోచించుకొన వలసి వుంటుందని చెప్పారు. అయితే పోచంపాడు ఆనకట్ట నిర్మాణం ఎప్పుడు పూర్తి అవుతుందో ఎవరూ చెప్పలేని పరిస్థితిలో వున్నది. దానికి కేటాయించిన సొమ్ముకూడా బహు తక్కువ. దానికి తోడు నదీ జలాల సమస్యకూడా ఉన్నది. దీనికి ఎప్పుడు ఫుల్ స్టాపు పెడతారో ఎవరూ చెప్పలేని స్థితిలో వున్నారు. అందువలన చాలా ప్రమాద కరంగాను, ఎటుపోతుందనుకునే గోదావరి ఆనకట్టకు బదులు ఒక బ్యారేజీని నిర్మించే విషయం వాయిదా వేయడం సరియైన విషయం కాదు. బ్యారేజి నిర్మాణానికి ప్రభుత్వం వద్ద సొమ్ము లేదని ధవళేశ్వరంలో జరిగిన సమావేశంలో మంత్రిగారు చెప్పారు. అందుకు కావలసిన సొమ్ము అప్పురూపంలో యివ్వడానికి సిద్ధంగా వున్న మన రైతాంగం, శాసన సభ్యులుకూడా అప్పుడు చెప్పడం జరిగింది. అనేక లక్షల ఎకరాలు ఆ ధవళేశ్వరం ఆనకట్టపై ఆధారపడి వున్నాయి. అదిపోతే ఆ డెల్టా ఏరియాఅంతా నాశనం అయిపోతుంది. దీనినిగూర్చి బడ్జెటులో ప్రస్తావించకపోవడము విచారకరమైన విషయం. రాజమండ్రివద్ద గోదావరిపై రైల్వేబ్రిడ్జి కట్టవలయునని కేంద్రప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు, సొమ్ముకూడా కేటాయించినట్లు తెలుస్తున్నది. ఈసమయంలో కేంద్రప్రభుత్వంతో సంప్రదించి రైల్వేలైను, రోడ్డు, బ్యారేజి ఈ మూడు కలిసివచ్చేట్లు తక్కువ ఖర్చుతో

ఎక్కువ ఉపయోగకరంగా నిర్మించుకొనడానికి వీలుంటుందేమో ఆలోచించమని ఒక సూచన వచ్చింది. దానిపై చీఫ్ ఇంజనీరుగారు అది చాలా మంచి సూచనఅనీ, ప్రభుత్వమే దానినిగూర్చి శ్రద్ధ వహించాలని ఇంజనీయర్లు చేసేది ఏమీలేదని ఆ సమావేశంలోనే చెప్పారు. ఈ విషయంలో ప్రభుత్వం ఏమి ఆలోచించింది మంత్రిగారు చెప్పవలసియుంది. ఆవిధంగా కేంద్రంతో సంప్రదించి ఆ నిర్మాణం గావించినట్లయితే రైతాంగం ఆందోళన పడవలసిన అవసరం వుండదని మరొకసారి చెబుతూ దీనినిగూర్చి తెలియచేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

ఈ సంవత్సరం డెల్టా ఏరియాలో పంటలు చాలా దెబ్బతిన్నవి. పశ్చిమ గోదావరి జిల్లాలో నక్కలకాల్వ ఉంది. ఆ కాల్వకు ఇరుప్రక్కల వున్న భూములు ప్రతి సంవత్సరం మునిగిపోయి దెబ్బ తింటున్నవి. అక్కడ రెమిషన్ ఇవ్వడంకూడ జరుగుతున్నది. ఆ కాల్వ గోదావరిలోకి పోతున్నది. దానిని త్రవ్విస్తే మురుగు అంతా పోయి పంటల ముంపు తొలగుతుందని మనవి చేస్తున్నాను. దీని విషయంలో అనేక సంవత్సరాలుగా ఆందోళన జరుగుతున్నది. ప్రభుత్వం యింతవరకు చర్య తీసుకోలేదు. ఈ సంవత్సరం అదనంగా అక్కడ ధాన్యంకూడా యివ్వడానికి ప్రభుత్వం నిశ్చయించింది కాబట్టి వెంటనే ఆ కాల్వను త్రవ్వించడం, ఇరువైపుల వంద-కడ్డీలు పోయించడం చేయిస్తే ఆ భూములు మునిగిపోకుండా ఉంటాయని మనవి చేస్తున్నాను. ఇది పదిలక్షల రూపాయలతో అయిపోతుంది. ఇది పెద్దమొత్తమేమీ కాదు, దీనినిగూర్చి వెంటనే ఆలోచించవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

లోకలైజేషన్ స్కీముగూర్చి గత సమావేశంలో చెప్పాను. దీనివలన కొన్ని యిబ్బందులు కలుగుతున్నాయి. పాలకొల్లులో షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేశారు. గత సంవత్సరంనుండి అది నడుస్తున్నది. కాని దానికి చెరుకు లేదు. శాసనసభ్యులం అనేకమంది తెలియజేశాము. ఆ భూముల నన్నింటినీ ఆ షెడ్యూలులో చేర్చారు. షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి జిన్నూరు గ్రామంలో భూములున్నాయి. వాటిని ఏక్లాసులోను చేర్చకపోవడంవల్ల వాటికి నీటి సదుపాయం లేకుండా పోయింది. అక్కడ ఏడవనంబరుపైపు వుంది. ఈ సంవత్సర బి–క్లాసునుండి తొలగించడంవల్ల, దానిని మూసివేశారు. చెరకు వేయడానికిగాని, 50, 60 ఏళ్ళనుండి వున్న నిమ్మ, కొబ్బరి మొదలైన తోటలకు నీరు పెట్టుకొనడానికిగాని అవకాశం లేకపోతున్నది. రైతాంగం అనేక యిబ్బందులకు గురి అవుతున్నారు.

రైతాంగం పడుతున్న అవస్థ యింతింతని చెప్పడానికి వీలులేదు. పబ్లిక్‌వర్క్సువారికి పిటీషనులుకూడ పెట్టారు. కాని, యింతవరకు చర్య ఏమీ లేదు. తోటలు మాడిపోతు

న్నాయి. నీరు లేదు. పైపు మూసివేసిన చర్యను ఆపుచేసి–స్టే చేసి–నీటిసప్లయి చేసి పంటలు కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట ఫిర్కా ఉంది. అక్కడ సారవంతమైన భూమి, ఎకరానికి 30 బస్తాలు పండుతుంది. ఈ సంవత్సరం ఎకరానికి పన్నెండు పదమూడు బస్తాలకంటె ఎక్కువ పండలేదు. దాళవా లేని సంవత్సరాలలో ఆ భూములలో పిల్లిపెసర, వేరుశెనగ పైరులు వేసుకుంటారు. పిల్లిపెసర పశు గ్రాసానికి ఉపయోగపడుతుంది. ఈ సంవత్సరం లోకలైజేషను స్కీము అమలు చేయడంవల్ల అదికూడ వేసుకోడానికి వీలులేదని గ్రామంలో దండోరా వేయించారు. వేసినా, నీరు పెట్టడానికి వీలులేదని, పెట్టినట్లయితే పెనాల్టీలు వేస్తామని దండోరా వేసి చెప్పడం జరిగింది. ఆచంట ఫిర్కాలో పెనుమంచిలి గ్రామంలో గ్రామాధికారి దండోరా వేయించారు. మేము అది ప్రభుత్వదృష్టికికూడ తెచ్చాము. ధవళేశ్వరం మీటింగులో మంత్రిగారి దృష్టికికూడ తెచ్చాము. హైదరాబాదులో శాసనసభ్యుల సమావేశంలోకూడ చెప్పాము. మంత్రిగారు ఏమీ అభ్యంతరంలేదు, నీరు పెట్టుకోవచ్చునని నోటిమాట చెబుతున్నారు. వీలులేదని అక్కడి గ్రామాధికారులు అటకాయిస్తున్నారు. పైరులు వేసిన రైతాంగం ఏమైపోవాలి? ఈ విషయం జాగ్రత్తగా ఆలోచించాలి. గోదావరిపైన బ్యారేజి, రైలురోడ్డు, రోడ్డు బ్రిడ్జి—ఈ మూడు కలిపి కట్టినట్లయితే చాలా బాగుంటుంది. కేంద్రప్రభుత్వంతో ఆలోచించి యీ పథకం వెంటనే అమలు జరిగేటట్లు చూడాలి. అట్లా చేస్తే ప్రభుత్వ వాటాధనంలో రైతాంగం అప్పు రూపంలో కావాలంటే యివ్వడానికి సిద్ధంగా వున్నారు. దీనిని టేకప్ చేయాలని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ పి. సిద్ధయ్యనాయుడు (సూళూర్ పేట) :— అధ్యక్షా, ఇరిగేషను శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ కొన్ని విషయాలు చెబుతున్నాను. నెల్లూరుజిల్లా దురదృష్టవశాత్తు పెద్ద నీటివనర్లకు, మధ్యరకం నీటివనర్లకుకూడ నోచుకోలేదు. మా జిల్లా కేవలం చిన్న నీటివనర్లమీద ఆధారపడి యున్నదనే విషయం మంత్రివర్యులకు బాగా తెలుసు. ఇటీవల వారు నెల్లూరు వచ్చినప్పుడు మా జిల్లా ప్రజానీకం, సూళ్ళూరుపేట నియోజకవర్గంవారు అంతా చెప్పారు. వారు కొన్ని వాగ్దానాలు చేశారు. అయితే మాకు ఒక భయంవుంది. మంత్రిగారు నెల్లూరుజిల్లా వారైనందువల్ల వారి జిల్లాలో చేసుకున్నారనే అపోహ కలుగుతుందని వారు భయపడతారేమోనని మాకు భయంగావుంది. మనసులో అటువంటి ఉద్దేశం పెట్టుకోకుండా కృషిచేయాలి. మా జిల్లా పెద్ద ప్రాజెక్టులకు నోచుకోలేదు. మైనర్ ఇరిగేషనే శరణ్యం. కాబట్టి దానినిగురించి ఆలోచించాలని కోరుతున్నాను. సూళ్ళూరుపేట తాలూకాలో ఒక్క

ప్రాజక్టుకూడా లేదు. పురాతనపు క్రకాలవ ప్రాజక్టువున్నది. అది సరిగాలేదు. ఇటీవల ప్రభుత్వం డబ్బు శాంక్షను చేసింది. పని పూర్తి చేయమన్నారు. పాముల కాల్వ ప్రాజక్టు ఒకటి చాలారోజులనుంచి investigation లో వున్నది. దానిని గురించి శ్రద్ధవహించాలని చెప్పాము. దానివల్ల దాదాపు 5 వేల ఎకరాలు సాగులోకి వస్తుంది. త్వరగా investigation పూర్తి చేయించి, అమలుచేయవలసిందిగా ప్రార్థిస్తున్నాను. గూడూరులో పంచలేరు నదికి ఆనకట్ట వున్నది. దానివల్ల గూడూరుకు నీటిపారుదల అవుతుంది. దానినుంచే గూడూరు టాంకుకు నీరు వస్తుంది. దాని క్రింద 3,500 ఎకరాలున్నవి. ప్రతి సంవత్సరం మర్రిపల్లి మడుగు తెగిపోతుంది. పంచలేరుకు దిగువ ఒక పొల్లుకట్ట కట్టినట్లయితే ఆ నీరు వచ్చి గూడూరుమీద పడకుండా divert అయిపోతుందని చెబుతున్నారు. 1-2 లక్షల రూపాయల ఖర్చుతో ఈ పనులు అవుతాయి. Investigate చేసి, దానిని రికార్డుచేసివున్నారు. చెన్నూరు కాల్వ ఆనకట్టనుంచి గూడూరు ఆనకట్టవరకు ఒక పొల్లుకాల్వ కట్టేటట్లయితే వెల్లువను అరికట్టవచ్చు. దీనివల్ల ప్రతిసంవత్సరం తెగిపోయే మర్రిపల్లి మడుగు తెగిపోకుండా వుంటుంది. దీనివల్ల ప్రతిసంవత్సరం గూడూరులో పల్లంప్రాంతమంతా మునిగిపోతున్నది. 1957, 1959, 1960 సంవత్సరాలలో వెల్లువవచ్చి కొత్తగా వేసిన డైవర్షన్ రోడ్డు కొట్టుకుపోయి నష్టాలు కలిగాయి. దాని నరికట్టడానికి వీలుంటుంది కనుక ఈ స్కీము విషయంలో శ్రద్ధవహించాలి. బావులమీద ఆధారపడిన మెట్టతాలూకాలు కూడా వున్నాయి. అందులో సూళ్ళూరు పేట తాలూకా ముఖ్యమైనది. జిల్లాపరిషత్తులద్వారా బావుల వసతి కలిగించాలని కోరుతున్నాను. సూళ్ళూరు పేట సమితికి మైనరు ఇరిగేషను క్రింద కొన్ని బావులిచ్చారు. ఇంకా కొంచెం ఎక్కువగా యివ్వాలని చెబుతున్నాను. ఇక power సంగతి వుంది. బావులవల్ల ఇరిగేషను జరుగుతోంది. Minimum 25 రు. ల నుంచి 50 రూపాయలవరకు పెంచారు. Average న 7½ H.P. 10 H.P. కావాలని ప్రజలు తెలిపారు. ఇందులో ప్రభుత్వంవారి ఒత్తిడి ఏమీలేదు. ఎక్కువ consumption చూపించినట్లయితే powe. వస్తుందని 3 H.P. కావలసినవారుకూడ 10 H.P. కావాలని చెప్పినమాట వాస్తవం. ఇందులో అధికారుల ఒత్తిడి ఏమీలేదు, నాకు బాగా తెలుసు. ఇప్పుడు minimum rate హెచ్చించేసరికి ప్రాణకంటకంగా ఏర్పడింది. డిపార్టుమెంటుకు, మంత్రిగారికికూడ ఈ విషయం బాగా తెలుసు. కరివేడు గ్రామంవున్నది. విద్యుచ్ఛక్తి కావాలన్నప్పుడు ఇంత H. P. కావాలని agreement చేస్తే ఇస్తామని చెప్పినందువల్ల అట్లా చేశారు. ఇప్పటికి 7 ఏండ్లనుంచి ఎన్నివిధాల చెప్పినా ఆ పని కాకుండావుంది. చెప్పగా చెప్పగా, Executive Engineer గారి మనసుకు నచ్చినతరువాత recommend చేశారు. Minimum

rate ఒకేసారి రెట్టింపుచేయడంవల్ల చాలమంది బాధపడుతున్నారు. నెలకు 10-5-3 రూపాయల ఖర్చుతో తోటలకు నీరు పెట్టుకొంటున్నారు. నిమ్మతోటలున్నాయి, మెట్టపైర్లు రాగి మున్నగునవి వున్నాయి. Consumption ఎక్కువ అక్కరలేదు. ఒక H.P. కి 20 రూపాయలు కట్టాలంటే కష్టం.

మైకా మైనింగు విషయంలో ప్రభుత్వంవారు కొంత పరిశీలించి చర్యలు తీసుకోవలసి ఉన్నది. బొగ్గు మొదలైనవాటిలోవలె మైకావిషయంలో ఇంత ఏరియాలో ఒక పది సంవత్సరాలువరకు ఇన్ని మిలియన్ల టన్నులు సప్లయి అవుతుందని assess చేయడానికి వీలుకాదు. చాలా fluctuating గా ఉంటుంది.

మిస్టర్ టెంపరరీ చైర్మన్:- మైనింగు గురించి కాకుండా డిమాండును గురించి చెప్పండి.

శ్రీ పి. సిద్దయ్యనాయుడు:- మైనులకు పవర్ సప్లయిచేసే విషయమే చెబుతున్నాను, Lease ఇచ్చేటప్పుడు ప్రభుత్వం పవర్ ఇచ్చేపద్ధతి ఉంటే తప్పనిసరిగా తీసుకోవాలని condition పెట్టండి, పవర్ తీసుకుంటామని అగ్రిమెంటు ఇచ్చిన తరువాత పది సంవత్సరాలకు minimum అని నిర్ణయించారు. మంత్రి సుబ్బారెడ్డి గారికి తెలియని విషయంకాదు. మొదట కొన్ని సంవత్సరాలు prosprous గా ఉంటాయి. తరువాత fail అవుతాయి. అపుడుకూడా minimum, 10 సంవత్సరాలు ఉండడం న్యాయంకాదు. కొన్నిచోట్ల lease అయిపోవచ్చు. మైనింగుకు 10 సంవత్సరాలు పెట్టటం న్యాయంకాదని ఒకవేళ పెట్టవలసివస్తే మూడు సంవత్సరాలు పెట్టి పరిష్కారం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి (రాయచోటి): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లోని వెనుకబడిన జిల్లాలలో కడపజిల్లాను మొదటిదానిగా చెప్పవచ్చు. వ్యవసాయంపైనే ఆ జిల్లా ఆధారపడివున్నా అక్కడ నీటిపారుదల వసతులేమీలేవు. కడపజిల్లాలో పింఛా ప్రాజెక్టు ఒకటి ఉన్నది. పోయిన శాసనసభలో తీసుకున్నట్లు చెప్పినారు కాని అది రెండు గ్రామాలకు తప్ప ఎవరికి ఉపయోగపడదు. చూస్తే మంత్రిగారికి తెలుస్తుంది. శాసనసభ్యులకు తప్ప ఎవరికి ఉపయోగంలేదనే విషయం తెలుస్తుంది. మంత్రులు కడపజిల్లాకు వస్తున్నారు, వెడుతున్నారంటే బై ఎలక్షన్లకో ఎన్. డి. ఎఫ్. కలెక్షన్లకో వస్తున్నారు, అంతేకాని ప్రజల కష్టనిష్ఠురాలను మాత్రం చూడడంలేదు, మంత్రులు అక్కడకు వచ్చినపుడు రెండు దినాలైనావుండి గ్రామాలను దర్శించి ప్రజల కష్టనిష్ఠురాలను చూస్తేనేకాని ప్రజలకు ఏ మేలు జరిగే అవకాశంలేదు. నా నియోజక

వర్గమైన రాయచోటిలో ఎక్కువగా dry lands ఉన్నాయి. నీటి వసరులు ఏమీ లేవు. పవర్ పైనే పూర్తిగా ఆధారపడాలి. అక్కడ బావులలోనుంచి నీరు బైటకు తేవాలంటే విద్యుచ్ఛక్తి ముఖ్యం. విద్యుచ్ఛక్తి సప్లయి చేయాలంటే పైకంలేదు అన్నారు. అప్పట్లో పైకం లేకపోయినా, ఇపుడు అత్యవసర పరిస్థితి ఏర్పడి ఆహారోత్పత్తిని అధికం చేయాలంటున్నాము కాబట్టి మంత్రిగారు కూడా మావంటి రైతుబిడ్డే కాబట్టి గ్రామాలలో వ్యవసాయానికై విద్యుచ్ఛక్తి సప్లయి ఎక్కువ చేస్తారని మనవి చేసున్నాను. కడపజిల్లాలోని పులివెందల తాలూకా, నేను పుట్టిన తాలూకా కాబట్టి నాకు తెలుసు. అక్కడ నీటివసతి బొత్తిగా లేదు. బావులులేవు. చెరువులు కూడా చెప్పుకోతగ్గవి లేవు. అక్కడ ఏ ప్రాజెక్టులేదు, అక్కడవుండే బావులనుండి నీళ్ళు తీయడానికి విద్యుచ్ఛక్తి సప్లయి చేయాలని నా మనవి. పులివెందల తాలూకా ఎక్కువగా చీనీతోటలపై ఆధారపడి ఉన్నది. అక్కడనుంచి చీనీపండ్లు మద్రాసు, మైసూరు రాష్ట్రాలకు పోతాయి. హైదరాబాదు జిల్లాలకు ఆంధ్రప్రాంతానికి సప్లయి చేసే వీలు, శక్తి ఉన్నా పులివెందలనుంచి సరియైన transport facilities లేనందువల్ల పంపలేకపోతున్నాము. వేల ఎకరాలలో చీనీతోటలు వేస్తున్నాము. ఆంధ్రలో ఎక్కడా అటువంటివిలేవు. ప్రతిపక్షంలోని మేము చెప్పిన మాటలను వినకూడదని అనుకోకుండా ప్రజల కష్ట నిష్ఠురాలను చూడవలసిఉంది. అధికాహారోత్పత్తికి కావలసినది నీటివసతులు, విద్యుచ్ఛక్తి, వెనుకబడ్డ తాలూకాలకు ఆ రెండు అవసరాలు తీరేటట్లు చూడాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ జి. సి. కొండయ్య (నెల్లూరు) :- అధ్యక్షా, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును నేను బలపరుస్తూ కొన్ని విషయాలు మనవి చేస్తున్నాను. సుబ్బారెడ్డిగారు మంత్రి అయినతరువాత పని చురుగ్గా జరగడం వాస్తవమే అయినా ఉన్నపరిస్థితిని చూస్తే ఇరిగేషన్, విద్యుచ్ఛక్తికి సంబంధించి ఒక స్పష్టమైన విధానం లేదేమోఅనిపిస్తుంది. అందువల్లనే మనం ఆశించిన ఫలితాలు రావడంలేదేమో అనిపిసుంది. మొదటి, రెండు, మూడు ప్రణాళికలలో ప్రధానమైన ప్రాజెక్టులనుకాని వాటికి ఆక్జిలరీగావున్న ప్రాజెక్టులనుకాని చూస్తే నెల్లూరు జిల్లాకు ఏ ప్రాజెక్టు లేదనేది స్పష్టం. నాగార్జునసాగర్ రెండవదశలో నెల్లూరుజిల్లాకు కొంత భాగం నీరు వస్తుందని అపుడు చెప్పబడింది. ఈ రోజున కృష్ణా, గోదావరి నీళ్ళ వివాదం చూస్తే నాగార్జునసాగర్ first phase క్రిందనే నీరు సప్లయి అనుమానం అన్నపుడు రెండవదశ అనేది వుంటుందో, వుండదో, నెల్లూరుజిల్లాకు వస్తుందో రాదో తెలియని స్థితి ఏర్పడింది. మేజర్ ప్రాజెక్టులలో నెల్లూరు జిల్లాకు ఏమీ ఉండదనేది స్పష్టం

అవుతుంది. నెల్లూరుజిల్లాలోని మొత్తం 13 తాలూకాలలో రెండు తాలూకాలు మినహాగా మిగిలిన 11 తాలూకాలు మెట్టతాలూకాలనే సంగతి అందరికీ తెలిసినదే. మేజర్, మీడియం ప్రాజెక్టులేవీ ఆ జిల్లాకు లేనపుడు మైనర్ ఇరిగేషనుద్వారాను విద్యుచ్ఛక్తి ద్వారాను, ఆ జిల్లా పెంపొందించడానికి ఏదైనా ప్రణాళిక ఉన్నదా అంటే లేదని చెప్పుకోవలసివస్తుంది. ఈ దేవిధంగా రాష్ట్రాన్ని అభివృద్ధిచెందిన ప్రాంతాలుగను వెనుకబడిన ప్రాంతాలుగను కేటాయించి, వెనుకబడిన ప్రాంతాలలో చిన్నవైనా పెద్దవైనా ఇరిగేషన్ వసతులుంటే, ఇరిగేషను విద్యుచ్ఛక్తిని co-ordinate చేసుకొని, ఆ ప్రాంతాలలో వ్యవసాయం అభివృద్ధి చేసేందుకు పథకాలనువేసి ఒక drive ఇస్తే త్వరితగతిని ఆహారోత్పత్తిని సాధించే వీలుంటుందని అభిప్రాయపడుతున్నాను. ఆ దృష్టితోనే దీనిని చూడాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారు మద్రాసుకు నీటి సప్లయి ఇస్తామని అన్నారని ఆవేశపడ్డారు. నిజానికి వారు అన్నది- పెన్నారుమీద సోమశిలవద్ద డైవర్షన్ కాని రిజర్వాయరుకాని కట్టి కృష్ణా, గోదావరి నీటిని అందులోనికి మళ్ళించి అనుకున్న ప్రాంతాలలో పారుదల లభించిన తరువాత మిగిలిన నీటిని మద్రాసుకు ఇవ్వవచ్చునని అన్నారు. మదరాసుకు ఆవిధముగా త్రాగు నీటిని యివ్వడానికి అభ్యంతరం అక్కరలేదు. మా నెల్లూరుజిల్లా ప్రజల స్వార్థం ఏమంటే మాదరాసు ప్రభుత్వం పేరుతోనయినాసరే పెన్నానదిమీద ఏదైనా డైవర్షన్ డాము, చిన్న రిజర్వాయరు కట్టుకునే పుణ్యం లభించినట్లయితే పెన్న నీటిని కొంత ఆపుచేయడానికి వీలుంది. ఆవిధముగా పెన్నకు ఇరువైపులా సప్లయి చానల్సు తీసుకొని వెళ్ళితే నెల్లూరు మెట్ట ప్రాంతాలకు కొంత లాభం కలుగుతుంది. ఆ ప్రపోజలు న్యాయవిరుద్ధం ఏమీ కాదు. కేవలం మదరాసు ప్రజలను ఉద్దేశించి చేసినదని నేను అనుకోవడంలేదు. ఆంధ్ర ప్రజలకుకూడా, వెనుకబడిన నెల్లూరుజిల్లా ప్రజలకు అది ఉపయోగకరంగా ఉంటుందికనుక దానిని oppose చేయవలసిన అవసరం లేదు. మొత్తం ఇరిగేషనుసమస్య వివాదంలో పడిపోయింది అనే వార్తలు నిన్న మొన్న పత్రికలలో చూసినపుడు అనుకున్న ఆశలు, వేసుకున్న ప్రణాళికలు కొంతవరకు దెబ్బ తింటాయని ఊహించవలసివస్తుంది. అందుచేత ప్రభుత్వం వాటికి దెబ్బ తగలకుండా నిక్కచ్చిగా నిలబడి ప్రతిష్టంభన క్రియేటుచేసి హక్కులకోసం పోట్లాడవలసిన అవసరముందని గుర్తించాలి. నెల్లూరుకి ప్రయోజనం వస్తుంది, oppose చేయవద్దని అసెంబ్లీ సభ్యులను కోరుతున్నాను. మంత్రిగారు గట్టిగా కృషి చేయాలని కోరుతున్నాను. మైనరు ఇరిగేషనుగురించి ఏమీ పథకం లేదా అనిపిస్తుంది. పంచాయతి సమితులకు పరిషత్తులకు వాటికి పేర్చు ఇచ్చారు. ఎంతవరకు పూర్తి చేయగలుగుతాలో, ఎంతవరకు

చేశారో నాకు తెలియదు. దాదాపు 8–9 సంవత్సరాలనుంచి రిపేరు కాకుండా చిన్న చిన్న నీటివసతులున్నాయి. కాలువలు, చెరువులు ఉన్నాయి. ఎందుకు ఇంతకాలం నుంచి మరమ్మత్తులు కాకుండా ఉన్నాయి. ఎస్టిమేట్సు లోపమా, డిపార్టుమెంటు డ్రైవు యిచ్చి చేయలేకుండా పోతోందా? క్రొత్తవి చేయాలనుకున్న రోజులలో పాతవి మూలపడడం విచిత్రమయిన విషయం. అందుచేత సిస్టమాటిక్ సర్వేచేసి పంచాయతి సమితులు నిర్ణీతకాలంలో పూర్తి చేయించాలనే పద్ధతి ఏర్పాటు చేయాలి. క్రొత్తవాటి ద్వారా లాభం కలిగించేముందు పాతవి మూలపడకుండా ఉండడం జరగాలి. ఒక టైము లేకుంటూ యిష్టం వచ్చినంతకాలం తీసుకొంటే ఉపయోగం లేకుండా పోతుంది. ఆ డిస్క్రిపెన్సీ లేకుండా చూడాలి. పెద్దపెద్ద ప్రాజెక్టులు రాకుంటూ ఆపుచేసిన పరిస్థితులు ఉన్నాయి. పెద్దప్రాజెక్టుల వివాదం పరిష్కారమై ఎప్పుడయినా అమలులోకి వస్తే వాటివల్ల జరిగే ప్రయోజనం ఎప్పుడో భవిష్యత్తులో జరుగుతుందికాబట్టి అంతకాలం ఈ ఏరియాస్ క్రింద carve out చేసిన ప్రాంతాలలో పెద్ద ప్రాజెక్టుక్రింద ఉందికాబట్టి చిన్న ప్రాజెక్టు రావడానికి వీలులేదని అనడం సరియైనది కాదు. పెద్ద ప్రాజెక్టు వచ్చినప్పటికీ ఉపయోగపడే పద్ధతిలో మైనరు ఇరిగేషను సాధించి ఆ విధముగా ఉత్పత్తికి తోడ్పడి అన్నీ link up చేస్తే perennial water supply ఉంటుంది. ఆ దృష్టితో ఆలోచిస్తే ఎక్కువ ప్రయోజనం ఉంటుందని అభిప్రాయపడుతున్నాను. ఎలక్ట్రిసిటీయొక్క రేట్లు పెరగడం వింటున్నాం. ఎందుకు రేట్లు పెరుగుతున్నాయో నాకుకూడా అర్థం కావడంలేదు. మైసూరులో పెట్టిన పెట్టుబడిమీద 39% లాభం వస్తున్నట్లు వారి బడ్జెటులో చెప్పినారు. మన పెట్టుబడిమీద నష్టం వస్తుందా అని చూడాలి. ఎక్కడ లోపం ఉంది? కారణం ఏమిటని తీవ్రమయిన పరిశీలన చేయాలి. ఎలక్ట్రిసిటీ బోర్డు ఒకటి ఉంది. బోర్డుకి వదిలేస్తే ప్రయోజనం లేదు. బోర్డు గవర్నమెంటు క్రింద పని చేయాలి. నిర్ణయించడం ప్రభుత్వం పూనుకుని, చెక్ చేయడం, సక్రమంగా అమలులో పెట్టడంకోసం ప్రయత్నం చేయవలసి ఉంటుంది. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుకి ప్రత్యేకంగా కొంత గ్రాంటు చేసి ఆ విధముగా ఉత్పత్తి పెంచడంద్వారా రేట్లు తగ్గించడం అయినా చేసుకోవలసి ఉంటుంది. ఇరిగేషనుద్వారా మేజరు ప్రాజెక్టుల ద్వారా నీరు అందని ఏరియాస్ చాలా ఉన్నాయి. విద్యుచ్ఛక్తిని వ్యవసాయంకొరకు మాత్రమే సరఫరా చేయడం పెట్టుకోవాలి. Street decorations కి ఉత్పత్తి కాకుండా యితరమైనవాటికి యిచ్చే పద్ధతిని అపుచేసి కేవలం ఉత్పత్తికి మాత్రమే factories కి కానీయండి వ్యవసాయానికి production potential ఉన్న ప్రాంతాలకు మాత్రమే విద్యుచ్ఛక్తి నివ్వాలి. విద్యుచ్ఛక్తికి కరువుగా వున్న రోజులలో ఆ విధముగా చేస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నాను. ఎమర్జెన్సీ కాలంలో ఒక నెలిమాసాలు కట్ చేస్తే ప్రమాదం లేదని అభిప్రాయపడుతున్నాను. Heavy load విద్యుచ్ఛక్తి

లాక్కుంటే పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి అందకుండా తగినంత సప్లయి లేనందువల్ల పరిశ్రమలు దెబ్బ తింటున్నాయని ఒక రిపోర్టుద్వారా తెలుస్తోంది. అందుచేత సౌకర్యం కొంత కట్ అయినందువల్ల వచ్చే నష్ట లేదని అభిప్రాయపడుతున్నాను. ఈ సూచన కూడా ఆలోచించాలని కోరుతున్నాను. ఎలక్ట్రిసిటీ శాఖలో large scale retrenchment జరిగినట్లు పత్రికలో విన్నాం, పరిష్కారం చేస్తారని మంత్రిగారు సమాధానం చెప్పినట్లు విన్నాను. ఒక వైపు రిట్రెంచి చేస్తూ రెండవవైపు క్రొత్తవారిని వేసుకొనడం జరుగుతున్నదని తెలుస్తోంది. పాతవారిని తీసివేయడానికి క్రొత్తవారిని వేసుకొనడానికి అవినాభావ సంబంధం ఎట్లా వుందో అర్థం కాదు. కొంతకాలం సర్వీసు పుటప్ చేసిన వారిని ఏ పరిస్థితిలోను తీసివేయకుండా వుండి, విధిలేనప్పుడు తీసివేయవచ్చునుగాని క్రొత్తవారిని వేసేటప్పుడు పాత లిస్టును దృష్టిలో పెట్టుకుని రిట్రెంచి అయినవారిని తీసుకోవాలనే సాంప్రదాయాన్ని అనుసరించడం బాగుంటుందని అది ఏదయినా ఉంటే ఆలోచించమని కోరుతున్నాను. ఎలక్ట్రిసిటీ వర్కర్సులోకూడా సికందరాబాదు ఎలక్ట్రిసిటీ డివిజనులో 1958 తరువాతనుంచి రోజుకూలీ యిస్తూ నెలకొకసారి పేచేసే వర్కర్సున్నారు. వారు 1958 నుంచి అప్లికేషన్లు పెట్టుకుంటున్నారు. హనుమంతరావు కమిటీ చేసిన సిఫార్సులప్రకారం రివైజ్డు స్కేల్సు యివ్వాలని 1958 నుంచి year after year, petition after petition పెడుతున్నారు. రివైజు చేసిన స్కేళ్ళు అదేరకమైన తరహాలో పని చేస్తున్న వారికి యిచ్చినవి మాకుకూడా ఇవ్వాలని నవాబు హయాంనుంచి పెట్టుకున్న అర్జీలు యింతవరకి పరిష్కారం కాలేదు. ఇంతవరకు రివైజ్డు స్కేల్సు అప్లయి కాలేదు అని వింటున్నాం. అటువంటివి అక్కడక్కడ డిపార్టుమెంటులో ఉన్నాయని వింటున్నాం. మంత్రిగారు డిపార్టుమెంటుని డిపార్టుమెంటల్ హెడ్‌కి వదిలేయకుండా యిటువంటివి వచ్చినప్పుడు personal interest తీసుకుని న్యాయం కలుగజేయడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుందనే అభిప్రాయపడుతూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ జె. లక్ష్మీనారాయణ చౌదరి:—(చీరాల) అధ్యక్షా. ఇరిగేషన్ పద్దుమీద మనస్ఫూర్తిగా మంత్రిగారి ప్రతిపాదనను బలపరుస్తున్నాను అనుకోండి. ప్రకాశం బారేజి పూర్తయి రు 3,70,000,00లు దాదాపు ఖర్చుపెట్టి 1·1 లక్ష ఎకరాలకు మాత్రమే ఇందులో ఆయకట్టు పెంచగలిగామని ప్రకటించారు. కాని దీనివిషయం మాకున్న ప్రత్యేక అనుభవం బట్టి ఆలోచిస్తే కృష్ణా సెక్షరన్ డివిజనులో ఆ కాలువ క్రిందనే బారేజి కట్టకపూర్వమే దాదాపు బాపట్లతాలూకాలోను రేపల్లె తాలూకా లోను 1,50,000 ఎకరాలు unauthorizedగా వ్యవసాయం ఇంగ్లీషువారి పైను

నుంచి జరుగుతూనే ఉన్నది. అయితే రు. 3,70,00.000లు ఖర్చుపెట్టినతరువాత authorised assumed ayacut క్రింద లోకలైజు మాత్రమే చేశారు. నీరులేక మిగిలినది కూడా లోకలైజు చేయలేకపోయినారు. ఇన్ని సంవత్సరాలు 1,50,000 ఎకరాలు సాగయే భూమిని తీసుకోవడంలో లోపంచేస్తున్నారు. సరే ఇంజనీరింగు లెక్కలను బట్టి ఆలోచిస్తే వారి లెక్కలు ఎప్పుడూ అలాగేఉంటాయి. కృష్ణ రిజర్వాయరులో నీళ్ళు ఉన్నట్లే కనిపించదు. అక్రమ సాగుదార్లు పండిస్తూనే ఉంటారు. అందుచేత యిలాంటి అవకాశం ఉన్నప్పుడు ఏదో మహాబెట్ట వచ్చి కృష్ణ ఎండిపోయి monsoon fail అయిపోయి బెట్టవస్తే అందరం బాధపడదాం. మొత్తం ఆయకట్టుక్రింద పడవచ్చు. అలాంటిది నేను పుట్టిన తరువాత జరుగలేదు. అందుచేత సాగులోఉన్న ఆయకట్టును లోకలైజు చేయటానికి ప్రయత్నించాలి. కృష్ణా వెస్టరన్ డివిజన్‌లో కొమ్మమూరు కాలువ, బకింగుహాము కాలువలను widen చేసి ఆక్విడక్టులను లాకుస్లేషన్లను, తూములను అదనంగా ఖర్చుతో ఏర్పరిస్తే సముద్రంపాలైన కృష్ణా అదనపు నీటిసైజా కొమ్మమూరు కాలువ మీదుగా దక్షిణాదికి తరలించనట్లయితే ఆ బాధకూడ నివృత్తి అయ్యేది. హామికూడ వచ్చేది ఈ అక్రమ సాగుకు. అలాంటి కొమ్మమూరు కాల్వ విషయము తలపెట్టలేదు. అదనముగా సాధించిన నీరు కృష్ణలోనే వుంచుకొంటారా? దానికి బదులు దగ్గుపాడు high level channelను ఇవ్వడానికి వీలువుండికూడ ఇవ్వలేకపోన్నారు. బారేజి క్రిందవున్న మరికొన్నిలోట్లు మంత్రిగారి దృష్టికి తేదలిచాను కొమ్మమూరు కాల్వ వెడల్పు చేయలేకపోతే assured ayacut క్రిందవున్న ప్రాంతాలలోఅయినా localisation schemeని అమలు జరిపి పిల్లకాల్వతీసి ఇచ్చినట్లయితే తగాదాలు లేకుండా సకాలములో నాట్లు వేసుకొని పంటలుపండించుకొంటారు. లక్షలు కావు, కోట్లుకావు. కొన్ని వేలు ఖర్చుపెట్టి ఈ స్కీముకు పూర్తిచేసి నట్లయితే కొన్ని లక్షల ఎకరాలు సాగులోకి తీసుకొని రావడానికి వీలువుంటుంది. Assured ఆయకట్టులో ఇచ్చిన స్కీములు మాజిల్లాలో 5, 6 వున్నవి. తోట వానిపాలెం వంపింగు స్కీముకు 10 లక్షలు ఖర్చుపెట్టారు. కాలువలు తీయడానికి 2 లక్షలు ఖర్చు పెట్టవలసి వున్నది. దానిని ఆపి వుంచారు. రైతులు ఇదివరకు contribution ఇస్తామని అన్నారు అని మాటవుంది. ఆ ఏరియాలో వున్నవారంతా fishermen, కీరుగంటిరెడ్లు, యాదవులు. వారు contribution ఇచ్చేస్థితిలో లేరు. 2లక్షలరూపాయల ఖర్చును ఆపి పెట్టి వుంచడము న్యాయముకాదు. అలాగే ఎమ్మిలేరు, రాజబాగారపు

కాలవ assured ఆయకట్టులోనివే. జూన్ మాసములో అయినా ప్రారంభోత్సవం చేసి వ్యవసాయానికి నీరు వదలుతారని ఆశిస్తున్నాను. కొమ్మమూరు కాలవ బకింగుహామ్ canal ప్రాంతాలలో వరదనీటిని మళ్ళించక పోవడంవల్ల, ఎగాయికి కాల్వలమీదకే మళ్ళించడము వల్ల పంటలు నాశనమవుతున్నవి. కట్టలు బాగు చేయించడానికి ప్రతి సంవత్సరము కొన్ని వేల రూపాయలు ఖర్చుపెట్టవలసి వస్తున్నది. కాబట్టి under tunnel పద్ధతిని develop చేసివున్న తూములను widen చేసినట్లయితే శాశ్వతముగా ఈ వరదబాధ తీరుతుందని మనవిచేస్తున్నాను. కృష్ణలోని అదనపునీటిని ఇవ్వలేకపోయినా పైన చెప్పిన విధముగా చేయాలని మనవి చేస్తున్నాను. దగ్గుపాడు హైలెవెల్ చానల్‌కు బడ్జెటులో రు. 20,000/-లు provide చేసేవారు. ఈ సంవత్సరములో రు. 100/-లయినా చూపించినట్లయితే సంతోషించేవారము. కాని పేరుకూడ లేకుండాపోయినది. లక్ష ఎకరాలు ఆయకట్టువుంది. 3 కోట్లు ఖర్చు అవుతుంది అని అంచనావేసి వున్నారు. ఏటా 30 రూపాయలుచొప్పున 10 సంవత్సరాలలో ఎకరానికి రు. 300/-లు భరించడానికి రైతులు సిద్ధముగావున్నారు. ప్రభుత్వము దమ్మిడి ఖర్చుపెట్టనక్కరలేదు. ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయము వస్తుంది. ఇన్నాళ్ళనుంచి ఏ కారణముచేత ఆగిపోయినదో తెలియదు. మంగళగిరినుంచి ఇంకొల్లువరకువున్న 20 మైళ్ళలోవున్న గ్రామాలవారు వేసవికాలమువచ్చేటప్పటికి 5, 10 మైళ్ళుపోయి మంచినీరు తెచ్చుకొంటారు. శరీరముమీదపోసుకోడానికికూడ నీళ్ళుఉండవు. ఎన్ని కోట్ల రూపాయలయినా ఖర్చు పెట్టి త్రాగటానికి మంచినీరుతీసుకొని వెళ్ళాలని కామరాజనాడార్‌గారు అనుకొంటున్నారు మంచినీరు ఇవ్వాలనే సుహృద్భావముతో మనమంత్రులు వున్నారు.ఇదంతా చూస్తున్నపుడు మంగళగిరి ఏరియానుంచి ఇంకొల్లువరకు త్రాగడానికి మంచినీటిని తీసుకొని వెడతాము. ఈ పథకాన్ని ఆమోదించాలని మంత్రిగారిని బ్రతిమలాడములో ఆశ్చర్యం లేదనుకొంటాను. ఇక్కడ 30 వేల ఎకరాలలో వర్జీనియాపొగాకు పండే ఏరియా ఉంది. I.L.T.D. ఈ ఏరియా పనికిరాదని చెప్పినది. నీరుకనుక ఇచ్చినట్లయితే లక్ష ఎకరాలలోను 30 వేల ఎకరాలలో అదనముగా పండించుకోడానికి ఉపయోగపడుతుంది. ఈ ప్రాంతములో డబ్బువున్న రైతులు వున్నారు. నీరు ఇచ్చినవెంటనే మాగాణిచేసి సస్యశ్యామలం చేస్తారు. తుంగభద్ర కె. సి. కెనాల్ ఏరియాలో 5, 6 సంవత్సరాలు అయినా భూమి సాగుకు రాలేదంటే వెనకపడ్డ రైతులుండటమే. లక్ష ఎకరాలకు నీరు ఇస్తే లక్షన్నర ఎకరాలు సాగుచేయడానికి దొంగతనముగా నీరు తీసుకొనిఅయినా ప్రయత్నము చేస్తారు. నాగార్జునసాగార్ రైట్ కెనాలుక్రింద ఈ ఏరియాలోని కొంత

భాగము వుంది. ఈ కాలువ ఇచ్చినట్లయితే right canalని ఆపివేసుకొని ఒక కోటి రూపాయలు మిగుల్చుకోవచ్చు. నెల్లూరుజిల్లాకుకూడ నీరు తరలించుకొనిపోయే అవకాశం వుంది. బాగుపడ్డ ప్రాంతమే ఇంకా బాగుపడాలని అంటారేమిటి అని ప్రశ్న వేయవచ్చు. కృష్ణా బారేజి క్రింద వున్న నీటితోనే మేము సాగు చేసుకొంటున్నాము. నాగార్జునసాగర్ ప్రాజెక్టునుంచి నీరురాయలసీమవారు తీసుకోవలసినదని ఔదార్యాన్ని చూపిస్తున్నాము. ఇక electricity విషయంలో పథకాలు వేసి ధనాభావమువల్ల చేయలేకపోతున్నాము అని చెపుతున్నారు. కొన్ని గ్రామాలలో అప్పు అడుగుతున్నట్లు తెలుస్తున్నది. పంచాయితీ బోర్డులకు తాహతు వున్నదా లేదా అనేది చూడాలి. కొన్ని గ్రామాలు ఇవ్వలేకపోలేవు అనుకోండి. N.S.C. Bonds వసూలుచేసినట్లుగానే ప్రజల సహకారము తీసుకొని అప్పులు పుట్టించవచ్చు. తక్కువ ఆదాయము వచ్చే పంచాయతీలను వత్తిడి చేయడము మంచిది కాదు. ప్రత్యేకమయిన శ్రద్ధ తీసుకొని N.S.C. Bonds మాదిరి ఇచ్చినట్లయితే అప్పు రాకపోదు. మా గ్రామానికి electricity ఇస్తాను అని మంత్రిగారు అన్నట్లయితే మా గ్రామములో అప్పును నేను ఇప్పిస్తాను. మంత్రిగారు మా గ్రామానికి మంజూరు చేస్తారా అని అడుగుతున్నాను. మిగిలిన గ్రామాలు ఇలా ఇవ్వగలిగిన తాహతును కలిగి వుండవు కాబట్టి మిగిలిన గ్రామాల విషయములోకూడ liberal గా వుండాలని మనవి చేస్తున్నాను. Backward ఏరియాస్ లో అప్పులు ఇవ్వలేరు కాబట్టి ప్రత్యేకమయిన పథకాల ద్వారా వసూలుచేసి electricity ని గ్రామాలకు ఇవ్వాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి (నీటి పారుదల విద్యుచ్ఛక్తిశాఖల మంత్రి):— అప్పు ఇచ్చినట్లయితే గౌరవసభ్యుల గ్రామానికి తప్పకుండా electricity ని ఇస్తాము.

శ్రీ జి. సూర్యనారాయణ (గామతీర్థం):— అధ్యక్షా, గౌరవనీయులైన విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ మీద్వారా వారి దృష్టికి కొన్ని విషయాలను తీసుకు రాదలుచుకొన్నాను.

దేశంలో ఆహారధాన్యాలు ఎక్కువగా పండించటానికి నీటి పారుదల సౌకర్యాలు చాలా అవసరం. అది మన దేశంలో ప్రధాన సమస్య. విజయనగరం తాలూకాలో చిన్నచిన్న ప్రాజెక్టులు ఉన్నాయి. తాతావారి కిట్లగడ్డ 6 లక్షలకు ఎస్టిమేటుని వేశారు. దానిక్రింద 15, 16 వేల ఎకరాలకు నీటి సరఫరా అవుతుంది. గౌరవనీయులైన మంత్రిగారు అటు పర్యటనకు వచ్చినప్పుడు ఒక మెమొరాండం సమర్పించబడింది. చంపావతి నదికి లింగాలవలస గడ్డవద్ద లక్ష రూపాయల ఖర్చుతో ఒక ఆనకట్ట కట్టవచ్చును. దాని నుండి కాల్వలు త్రవ్వటానికి ప్రజలు శ్రమదానం చేయటానికి సంసిద్ధంగా వున్నారు.

అటువంటి చిన్న చిన్న ప్రాజెక్టులు త్వరగా కడితే తక్షణం ప్రభుత్వానికి ఆదాయం రావటానికి అవకాశం వుంటుంది. మూడవ పంచవర్ష ప్రణాళికలో ఈ సంవత్సరం విశాఖపట్టణం జిల్లాలో తాండవ రిజర్వాయర్‌ను కేంద్రప్రభుత్వం అంగీకరించకపోయినా ఆంధ్ర ప్రభుత్వం తప్పకుండా చేసితీరతామని మంత్రిగారు బడ్జెటు ప్రసంగంలో చెప్పారు. అందుకు వారిని అభినందిస్తున్నాను. విజయనగరం తాలూకాలో చంపావతి నదిమీద ఆంధ్రదగ్గర 36 లక్షల రూపాయలతో రిజర్వాయర్ కట్టటానికి ఒక స్కీము వుంది. అది ఈ బడ్జెటులో వస్తుందని ఆశించాము కాని రాలేదు. ఇటువంటి చిన్న మొత్తాలతో అయ్యే ప్రాజెక్టులను ముందుగా తీసుకొని పూర్తిచేస్తే ఆహారధాన్యాల కొరత లేకుండా వుంటుంది. కనుక మంత్రిగారు వాటి విషయంలో తక్షణమే పరిశీలన చేసి వీటిని పూర్తి చేయించటానికి పూనుకోవాలని కోరుతున్నాను.

ఇక, విద్యుచ్ఛక్తి విషయం చూస్తే ఏ గ్రామంలో చూసిన విద్యుచ్ఛక్తి కొరతగా వుంది. కారణమేమిటో నాకు తెలియదు. రామతీర్థం నియోజకవర్గంలో సామపల్లి, రామతీర్థం మొదలైన గ్రామాలు పది వున్నాయి. ఇవన్నీ 2, 3 మైళ్ళ దూరంలో వున్నాయి. అక్కడ విద్యుచ్ఛక్తి సరఫరాకు 1 లక్ష 26 వేల 180 రూపాయలకు ఎస్టిమేట్సు తయారు చేసి మూడు సంవత్సరములనుండి డబ్బు లేదని అపారు. విద్యుచ్ఛక్తి అక్కడి రైతులకు వ్యవసాయానికి చాలా అవసరం. రామతీర్థంలో శివరాత్రి, శ్రీరామనవమి బ్రహ్మాండంగా జరుగుతాయి. అది అరణ్యప్రాంతంగా వుంది. అక్కడకు వేలకొలది యాత్రికులు వస్తూవుంటారు. అక్కడ విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కలుగజేయాలని కోరుతున్నాను. విజయనగరంలో ప్రతి వీధిలోనూ వీధిలైట్లు సగం తీసేశారు. పెద్దపెద్ద షావుకార్లు, పెట్టుబడిదార్లు వున్న వీధులలో వుంచి బీదవారు వుండే వీధులలో తీసేశారు. అక్కడ దొంగలభయం ఎక్కువగా వుంటుంది. చాలామంది రెండోఆట సినిమాకు వెడుతూ వుంటారు. కనుక వీధిలైట్లు వుంచాలని కోరుతున్నాను. గ్రామాలలో వ్యవసాయంకోసం రైతులు, ప్రజలు, వ్యవసాయ కూలీలు, అనే భేదం లేకుండా అందరం ఒక అణా, బేడా వేసుకొని ఒకచోట వుంచుకొన్నారు. వారు వుండే ప్రాంతాలలో వీధిలైట్లు లేవు. కనుక అక్కడ వీధిలైట్లు వేయించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. కనుక ప్రభుత్వం ఆ పంచాయితీలకు తాఖీదులు పంపించి హరిజన వాడలలో లైట్లు వేయించటానికి పూనుకోవాలని కోరుతున్నాను. గ్రామంలో కావలసిన పనులు ప్రభుత్వం ఎప్పుడైతే చేస్తుందో అప్పుడే ప్రజలు ప్రభుత్వానికి అండగా వుంటారు. కనుక వారికి కావలసిన సదుపాయాలు కలుగజేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ ఎ. సంజీవరెడ్డి (ఆత్మకూరు) :- అధ్యక్షా, గౌరవనీయులైన ఇరిగేషన్ మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ నెల్లూరు జిల్లాలోని ప్రజలు గుల్హాతి

కమీషన్ రిపోర్టును రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలు ఏవిధంగా చూస్తాయోనని భయాందోళనలోనే వున్నారనే విషయాన్ని వ్యక్తం చేయటానికి నేను ఈ అవకాశం తీసుకొని మాట్లాడుతున్నాను. నెల్లూరుజిల్లాలో పెద్ద ఇరిగేషన్ ప్రాజక్టులు లేవు. శాశ్వత నీటి వనరులు లేవు. ఉన్న పెన్నానదిలో తగినంత నీరులేదు. సోమశిల ప్రాజక్టు కట్టి నెల్లూరు దక్షిణప్రాంతం అంతా సస్యశ్యామలం చేయాలంటే కృష్ణనుండి పెన్నానదికి నీరు మళ్ళించాలి. కృష్ణా పెన్నా నదులను మిట్టకొండలు డివైడ్ చేస్తున్నాయి. ఓటిలోనుండి నిప్పువాగుమీదుగా కుందునుండి పెన్నలోని నీరు ప్రవహింపచేయాలన్నది ఒక పథకం వుంది. మిట్టకొండలు తొలిచి కృష్ణనీరు పెన్నలోకి రావాలి. ఇప్పుడు మద్రాసుకు నీరు రావాలని కోరటం సంతోషదాయకము. వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఆనాడు మద్రాసుప్రభుత్వం వున్నప్పుడు కృష్ణపెన్నార్‌కు అడ్డుపడ్డారు. ఈనాడు మద్రాసువారు నీరు అడుగుతున్నారు. ఈ సంవత్సరంలో మేము సోమశిల ప్రాజెక్టు కట్టుకొని మాజిల్లాను సస్యశ్యామలం చేసుకొంటే మద్రాసువారు పైప్స్‌ద్వారా నీరు తీసుకొంటూ రని చెబుతూ మరల సైంధవుడిమాదిరి అడ్డుపడుతున్నారు. పైపులుద్వారా తీసుకు పోతుంటే నెల్లూరుజిల్లా ప్రజలు అసమర్థులుగా వుండరు. కృష్ణా గోదావరి జిల్లాలలోని ప్రజలమాదిరి మాట్లాడలేకపోయినా మద్రాసుకు పైపులద్వారా కృష్ణా నీరు మద్రాసుకు పోవని ఖాయంగా అనుకోవచ్చు. మద్రాసుకు సోమశిలద్వారా మంచినీరు ఇస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పటంబట్టి 200 మైళ్ళు ఆంధ్రప్రాంతంగుండా పోవాలికదా అప్పుడు అంతా పారకుండా ఎట్లా వుంటుందని మా జిల్లా ప్రజలు హర్షం ప్రకటిస్తు న్నారు. సోమశిల ప్రాజెక్టువల్ల మా నెల్లూరు ప్రాంతం అంతా సస్యశ్యామలం అయిన తరువాత మద్రాసుకు మంచినీరు పోతుందని చెప్పివుంటే బాగుండేది. నాగార్జునసాగర్ అంతా ఒకటే ఫేజ్ అని వాడుకకు, డబ్బునుబట్టి రెండవ ఫేజ్ అని అంటున్నట్లు ప్రభుత్వం అంటున్నది. Second phase లో సోమశిలదగ్గర అది పెన్నలో కలిసినప్పుడు, మా ఉత్తరతాలూకాలన్నికూడా సస్యశ్యామలం అవుతాయి. సోమశిల ప్రాజెక్టువల్ల, దాదాపు 7 లక్షల ఎకరాలు, రాపూరు, ఆత్మకూరు, సూళూరుపేట, గూడూరు, మరి అటు చిత్తూరు తాలూకాలో ఉండే సత్యవీడు, ఆ ప్రాంతాలన్ని irrigate అవుతాయి. అందువల్ల దీనిని ముఖ్యంగా చేపట్టాలని, మద్రాసుకు మంచినీటి సరఫరాకుగాను మద్రాసువారుకూడా దీంట్లో కలిపి వస్తె దీని cost భరించుకోనేదానికి వారుకూడ సిద్ధంగా ఉన్నారని అనుకొంటున్నారు. కాబట్టి మనకుకూడా ఇది లాభిస్తుందని అను కొంటున్నాము. తరువాత 1951 agreement ను తిరగదోడుతున్నారనే విషయంలో, మన irrigation శాఖామాత్యులు జవహర్‌లాల్ నెహ్రూగారికి చెప్పి వారు మధ్యస్థంగా ఉండి పరిష్కరించాలని కోరితే బాగుంటుందని మన నాయకులందరు, ప్రతి సభ్యుడుకూడ చెప్పడం జరుగుతున్నది. అయితే జవహర్‌లాల్ నెహ్రూగారు

ఇటువంటికి ఏవైనాగాని తేలుస్తారా! వారి non-alignment policy States లో కూడా ప్రవేశపెడతారేమో అనిపిస్తుంది. ఎందుకంటె అది వారి రక్తంలోనే ఇమిడిపోయింది. ఇటు మహారాష్ట్రవారిని గుర్తిస్తారా, మనలను గుర్తిస్తారా, ఇటు మైసూరును గుర్తిస్తారా? ఇందులో పెద్ద ఎవరు చిన్న ఎవరు తేల్చుకోలేని పరిస్థితులలో వారు దీనికి ఏదైనా పరిష్కారం చేస్తారా అంటె ఎవరికీ దాంట్లో నమ్మకం లేదు. ఓబుల్ రెడ్డిగారు చెప్పినట్లు అందరు రాజీనామాలు ఇస్తే తేలే విషయం కాదు ఇది. ఆవిధంగా చేయడంవల్ల ఇది సాధ్యం అయ్యే విషయంకాదు అనేది అందరికి తెలిసిన విషయమే. అందరు కలిసి రాజీనామాలు ఇవ్వడము అనేది, High Command దానిని accept చేయడం అనేది ఇవన్నీ జరగవు. ఏదైనా practical గా జరిగేది చేయవలసియుంటుంది. ముఖ్యమంత్రులందరు సమావేశమై దీనిని పరిష్కరిస్తే బాగుంటుంది. అందులో మన ముఖ్యమంత్రిగారు హోదాకి పెద్దకాబట్టి వీరు ముఖ్యమంత్రుల సమావేశమొకటి ఏర్పాటు చేసి ఆ సమావేశంలో దీనికి ఒక రూపం దిద్దడం అవసరమని చెప్పుతున్నాను. అంతేగాని, ఏదో ఇద్దరిని పార్లమెంటు సభ్యులను రావించడం మరీ ఒక నలుగురు శాసనసభ్యులను రావించడం దాంట్లో అన్ని పార్టీలు ఉండాలనడం, ఇదంతా కూడా జరిగేది కాదు. త్వరలోనే మన ముఖ్యమంత్రిగారు తక్కిన ముఖ్యమంత్రులతో కలిసి ఈ సమస్యను పరిష్కరించుకోవడం బాగుంటుందని నేను భావిస్తున్నాను.

తరువాత నానియోజక వర్గంలో, క్రిష్ణదేవరాయలనాటి చెరువు ఒకటి వున్నది. ఆత్మకూరు చెరువు. దాని క్రింద దాదాపు మూడువేల ఎకరములు సాగవుతుంది. దానికి బొగ్గేరు నుంచి supply channel వస్తుంది. దానిక్రింద అంతకుముందు ఆత్మకూరు చెరువు ఒకటే వుంటూవుండినది. ఇపుడు దాదాపు 10, 15 చెరువుల కంటే ఎక్కువగా కట్టడం జరిగింది. దానివలన ఆనీళ్ళు సరిఅయిన timeకు రాకుండా, వచ్చిన supply channelలో పట్టకుండ అవస్తపడుతున్నారు. దానికి ఒక ఆనకట్ట కట్టించవలసిందని Irrigation శాఖామాత్యులను చాలాసార్లు కోరడం జరిగింది, దానికొరకు estimate కూడా తయారుచేశారు. అది 3, 4 లక్షల రూపాయలలోనే అయ్యేటట్లున్నది. కనుక దానిని ఖచ్చితంగా చేయిస్తారని ఆశిస్తున్నాను.

ఇక electricity విషయంలో, నా constituencyలో electricity ఒక గ్రామానికే ఉన్నది. దానిని విస్తరింప జేయాలి. ఇటు కావలి, వింజమూరు, ఆత్మకూరు line వున్నది కాబట్టి అది త్వరలో విస్తరింప జేయాలని కోరుతున్నాను. వారు అడిగిన loan కూడా ఇవ్వడానికి అనేక ప్రజలు సిద్ధంగావున్నారు. అందులో జిల్లాపరిషత్తు కూడా loan float చేయడానికి దాదాపు 2 లక్షలు ఇవ్వడానికి Planning Department ను అడిగింది. రెండు లక్షల రూపాయిలను మేము loanగా ఇస్తాము, ఫలానా

గ్రామంలో మీరువేయండి అని చెప్పారని మనవిచేస్తు ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి నమస్కారములు అర్పిస్తు విరమించుకొంటున్నాను.

(*Mr. Speaker in the Chair*)

శ్రీ పేట బాపయ్య :-(చిరువూరు) అధ్యక్షా, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఈ డిమాండును నేను బలపరుస్తున్నాను. ముఖ్యంగా నిన్న ఈవేళ, పెద్దలు విశ్వనాథంగారు, గోపాలకృష్ణయ్య గారు, వారి ఉపన్యాసాలు విన్నతరువాత పత్రికలలో వస్తున్నటువంటి వార్తలనుబట్టి, ఈనదీజలాల సమస్యను ఎంతప్రమాదంగా ఎదుర్కోవలసి వస్తున్నదో దీనివలన బోధపడుతున్నది. అవతల వారు, మైసూరుగాని, మహారాష్ట్రవారు గాని ఈ పాతఒప్పందాలను పాటించడం గాని లేక ఏదైనా ఒకమధ్యవర్తి పరిష్కారానికి గాని న్యాయసూత్రాను గాని అంగీకరించడంగాని ఇవన్నీ ఏమీలేకుండా, ఏమైనాసరే, మేము పట్టినకుందేలుకు మూడేకాళ్ళు అనేటటువంటి మాదిరిగా ఆ ఒప్పందానికి మాకేమి సంబంధంలేదు అనేవిధంగా ఒంటూ వ్యవహారంచేస్తున్నారు మరి ఈ పరిస్థితులలో మన ఓబుల రెడ్డిగారు చెప్పినట్లు ఆంధ్రులు సమయం వచ్చినపుడు ఎటువంటి త్యాగానికైనా వెనుకంజ చేసేటటువంటివారు కారు అనేది అందరికీ తెలిసినవిషయమే మరి వారు చెప్పిన ప్రకారంగా మనముఖ్యమంత్రిగారికి వెనుక శాసనసభ, ఆంధ్రప్రజానీకము అంతకూడ ఉన్నారు. కాబట్టి ఎట్టిపరిస్థితులలో కూడ మనకునష్టము రాకుండా చూడవలసిన బాధ్యత వారిమీద ఉన్నదని నేను మనవిచేస్తున్నాను. ముఖ్యంగా మనము ప్రాణతుల్యంగా భావించుకొన్నటువంటి నాగార్జునసాగర్, శ్రీశైలము ఈ రెండుకూడ లేకుండపోతే ఇక ఆంధ్రదేశానికి భవిష్యత్తు ఏమున్నది? ఈ రెండు లేకపోయినప్పుడు ఆంధ్రదేశము అంధకార బంధురమని చెప్పడానికి ఏమీ సందేహంలేదు. మరి శ్రీశైలం వస్తుంది, electricity మనకు వస్తుందని ఎంతో ఆశలు పెట్టుకొని ఉన్నాము. నాగార్జునసాగర్ ఎడమ కాలవకు 140 మైళ్ళ దూరములో చిరువూరు ఉన్నది. ఈ ఎడమ కాలవ అక్కడికివస్తుందని, అది వచ్చిన తరువాత మా తాలూకా అంతకూడ, బెజవాడ వద్దనున్న డెల్టా మాదిరి అవుతుందని ఆశలు పెట్టుకొని ఉన్నారు. అయితే ఈ మధ్యన కొంతకాలము పెద్ద నాగార్జునసాగర్ వసుంది కాబట్టి చిన్న చిన్న స్కీములు చేయకుండా ఆపేశారు. ఇప్పుడు చిన్న చిన్న స్కీములుకూడ చేస్తున్నారు. కనుక అటువంటి ఆశలు పెట్టుకొన్నప్పుడు, ఈ పత్రికా ప్రకటనలు, అసెంబ్లీలో వారు చేసేటటువంటి ఉపన్యాసాలు అన్నీకూడ ప్రజలను ఎంతో ఆందోళన పరుస్తున్నాయి. అందువల్ల ఈ విషయంలో ప్రభుత్వము, మననీటి పారుదల శాఖామాత్యులు బాగానిలబడి పనిచేయాలని కోరుతున్నాను. ఇక ముఖ్యంగా మా నియోజకవర్గముగురించి మనవి చేస్తున్నాను. నీటి

పొరుగుల శాఖామాత్యులు minor irrigationకు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తామని అన్నారు. వారు minor irrigation విషయంలో ఎన్ని పనులు తీసుకవచ్చినా నేను చేస్తానని చెప్పుతున్నారు. చేస్తారుకూడ. మాకు ధైర్యంఉన్నది. అయితే పనులు జరగాలి. ఈ సంవత్సరం 4 కోట్లు minor irrigation మీద ఖర్చు పెడుతున్నామని చెప్పారు. అది చాల సంతోషము. అయితే నానియోజకవర్గంలో ఎదుళ్ళవాగు అనే స్కీము ఉన్నది. దీని estimate 2 లక్షల 60 వేలు. ఇది 1958 సంవత్సరంలో కర్నూలు ప్రభుత్వం వచ్చినపుడు ప్రారంభమై ఇప్పటిదాక ఏవో కారణాలవల్ల అట్లాగే నిలచిపోయి ఉన్నది. Executive Engineer నుంచి Superintending Engineerకు, అతనిదగ్గరనుంచి Chief Engineer దగ్గరకు, మరల వెనుకకు ఈ విధముగా పైకి క్రిందికి 3, 4 సార్లు తిరిగినను ఇంకా sanction కాకుండా ఉన్నది. దీనిని ప్రత్యేకంగా ఈ సంవత్సరం తీసుకొని చేయవలెనని కోరుతున్నాను. చింతలపాడు దగ్గర గొడ్డపు వాగు స్కీము ఒకటిఉంది. అది రెండు లక్షలలోపులో అయ్యే స్కీము. మొగలిరాజు స్కీముఅని మరొకటిఉంది. అదికూడ రెండులక్షల లోపు స్కీమే. వీటికి ఎస్టిమేట్స్ తయారై చీఫ్ ఇంజనీరు దగ్గరో, సూపరింటెండిగ్ ఇంజనీరు దగ్గరనో నిలిచిపోయి ఉన్నవి ఇవిగాక అనేక చిన్న చిన్న స్కీము లున్నవి. వాటినితొందరగా ఇన్వెస్టిగేట్ చేయించి, ఎస్టిమేట్స్ తయారుచే యించి పని ప్రారంభించాలని కోరుతున్నాను. పంద, రెండువందల ఎకరాలకు నీటిసౌకర్యం సమకూర్చగల చిన్న చిన్న స్కీమ్సు ఎన్నో అక్కడ ఉన్నవి. అవివెంటనే అమలుజరపాలని కోరుతున్నాను. నా నియోజకవర్గం పూర్వం జమిందారీ ఏరియా. జమిందారు కాలంలో ఉన్న చెరువులు ఇప్పటికీ ఉన్నవి. వాటినికొంతవరకు రిపేర్ చేస్తున్నారుకాని ఇదివరకు 50 ఎకరాలు, 100 ఎకరాలు రిజర్వు ఉన్న ఆనకట్ట ఉన్న చెరువులక్రింద ఇప్పుడు 400 ఎకరాలవరకు ఆయకట్టు పెరిగినది. ప్రతిసంవత్సరం 3, 4 సార్లు చెరువునిండితేగాని, దానిక్రింద పంటలుపండటానికి అవకాశంలేకుండా ఉంది. కొన్ని చెరువులలో సిల్టువేసి—మెరకవేసి ఆ చెరువునిండినా అందులో ఒక రోజుకూడా నీరుఉండకుండాపోయే పరిస్థితిఉంది. చింతలపాడు అనేచెరువుఉంది. ఆ చెరువులో సిల్టు బాగాపైకి వచ్చింది. అందులో హెచ్చునీరు నిలవఉండటానికి వీల్లేకుండాఉంది. ఆ చెరువులోనీరు నిలవడానికి తగినలోతు లేకుండాఉంది. జనవరిలో శ్రీ కె. యల్. రావుగారు ఆ ప్రాంతానికివచ్చి చూశారు. ఆ ప్రాంతంకూడా వారి నియోజకవర్గంలోని భాగమేకాబట్టి వచ్చిచూశారు. వారు this is badly silted up. To increase the capacity of the tank, either the tank has to

be depended or the weir height raised ..... ...the tank is an excellent source of water supply. అని వ్రాసిన సూపరింటెండింగ్ ఇంజనీరుకు పంపించారు. చెరువులలో సిల్టుతీయించటం మైనర్ ఇరిగేషన్ వర్కు కాదనుకుంటున్నారు. గండ్లుపడితే రిపేర్ చేయటంతప్ప, సిల్టుతీసి వేయటం మైనర్ ఇరిగేషన్ వర్కు క్రింద రాదని చెబుతున్నారు. కాబట్టి ఆ చెరువులో సిల్టుతీయించి, మరమ్మతులు చేయించి వాటిలో హెచ్చునీరు ఉండే ఏర్పాట్లు చేయించాలని కోరుతున్నాను. నా నియోజక వర్గంలో కొన్ని గ్రామాలకు ఎలక్ట్రిసిటీ వచ్చింది. అక్కడ రైతులు బావులకు మోటార్లు పెట్టుకొంటూ ఎంతో ఉత్సాహంతో అధిక పంటలు పండిస్తుంటే ప్రక్క నున్న గ్రామాలవారు తమకుకూడా ఎలక్ట్రిసిటీ రావాలని కోరుతున్నారు. తమకు ఎలక్ట్రిసిటీ రానందుకు ఎంతో బాధపడుతున్నారు. మెట్ట ప్రాంతాలలో ఎలక్ట్రిసిటీ ఎంతో అవసరము. మంత్రిగారు ఆ గ్రామాలకు ఎలక్ట్రిసిటీ యిస్తే అక్కడ రైతులు మంత్రి గారి పేరును శాశ్వతంగా చెప్పుకొంటారు. కొందరు బావులు త్రవ్వుకొని ఎలక్ట్రిసిటీ కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. వారికిఎలక్ట్రిసిటీ ఇవ్వటానికి వీల్లేదనిఎలక్ట్రిసిటీబోర్డు వారు చెబుతున్నారు. స్థంభాలు వేయటానికి, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేయటానికి డబ్బులేదంటున్నారు. మంత్రిగారు తప్పక ఇదివరకు ఎలక్ట్రిసిటీ ఇచ్చిన ప్రక్క గ్రామాలకు తప్పకుండా ఎలక్ట్రిసిటీ ఎక్స్‌టెండు చేయించాలని కోరుతూ సెలవు తీసు కొంటున్నాను.

శ్రీ వి. కె. ఆదినారాయణ రెడ్డి :-(గుత్తి) అధ్యక్షా, ఈ రోజు ఆంధ్రదేశం చాలా దురదృష్టకరమైన పరిస్థితి ఎదుర్కొంటున్నది. ఆంధ్రదేశాన్ని సస్యశ్యామలం చేసే ప్రధానమైన ప్రాజెక్టులన్నీ ఈ నాడు తగాదాలలో పడ్డాయి. మనభవిష్యత్తు 10, 15 రోజుల్లో తేలిపోయే పరిస్థితికి వచ్చాము. ఈ తగాదాలలో తుంగభద్ర ఎగువ కాల్వ రెండవ దశకూడా పడి, కరువు ప్రాంతాలకు ఎంతో ఉపయోగపడే అదికూడ ఎగిరిపోయే ప్రమాదాన్ని మనం ఎదుర్కొంటున్నాము. దీనిని ఆంధ్రదేశమంతా ఐక్యంతో ఎదుర్కోవాలి. మొన్న సంజీవరెడ్డిగారు చెప్పినట్లు ఈ సమస్యను శాంతి యుతంగా పరిష్కరించటానికి ఎవరికీ ఏలాంటి అభ్యంతరం లేదు. ఇందుకుఅవసరమైతే మద్రాసుకు త్రాగటానికి నీరుఇవ్వటానికికూడఎవ్వరికిఅభ్యంతరములేదు. ఈనాడునాలుగు రాష్ట్రాల కాంగ్రెసు ప్రభుత్వాల మధ్య ఉన్నతగాదాలలో కేంద్రప్రభుత్వం ప్రవర్తన చూస్తుంటే పాతకాలంలో పొట్టిశ్రీరాములు ద్వారా ఎట్లాగయితే ఆంధ్ర రాష్ట్రం సంపాదించామో అదే పద్ధతి తిరిగి ఈనాడు మనం అవలంబించకపోతే చాల క్లిష్టమైన పరిస్థితిని మనం ఎదుర్కోవలసి వస్తుందనేది స్పష్టము. కేంద్రప్రభుత్వం

ఈ సమస్యను సృష్టించింది. కేంద్రప్రభుత్వ ప్రవర్తనవల్ల తనక్రిందఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు 51లో జరిగిన ఒప్పందాన్ని మరో ఒప్పందం చేసుకోటానికి కూడా వారు నిజాయితీగా కట్టుబడి ఉంటారని నమ్మటం కష్టము. ఈనాడు 1951 ఎగ్రిమెంటును తిరగదోడటానికి ప్రయత్నించటము చూస్తుంటే కేంద్రప్రభుత్వం చాల ప్రత్యక్షంగా ఇందులో పోక్యం కలిగించుకొని ఆంధ్రదేశానికి అన్యాయం చేయడానికి పూను కొంటున్నదనేది స్పష్టము అవుతున్నది. కేంద్రప్రభుత్వం ఆంధ్రదేశానికి విద్యుచ్ఛక్తిలో అన్యాయం చేస్తున్నది. ఇరిగేషన్‌లో అన్యాయం చేస్తున్నది. ఆంధ్రదేశం భారత దేశంలో ఒక వలసరాజ్యంగా తయారౌతున్నది. ఈ వలసరాజ్యానికి అధిపతులు మన మంత్రులు. వారికితోడు మనం—ఎం. ఎల్. ఎ.లము. ప్రభుత్వము వాస్తవవిషయాలు ప్రజలకుచెప్పి, వారిని కాన్ఫిడెన్సులోకి తీసుకొని, మనకు అన్యాయం జరగకుండా పెద్దఎత్తున ఆందోళన లేవనెత్తాలని నేనువిజ్ఞప్తిచేస్తున్నాను. ఎగువకాల్వ రెండవ భాగం తప్పనిసరిగా అమలులోకి వచ్చితీరుతుందని ప్రభుత్వము హామీ ఇవ్వగలిగితే కరువుప్రాంతమైన రాయలసీమ ప్రజానీకానికి ఊపిరాడుతుంది. లేకపోతేచాలతీవ్రమైన పరిస్థితి ఏర్పడుతుందనేది స్పష్టము. ఎగువకాల్వ మొదటిదశ 1959 నుండి ప్రారంభమైంది—ఇప్పటికి రు. 7 కోట్లు, $7\frac{1}{2}$ కోట్లకుమించి ఖర్చుపెట్టలేదు. గత సంవత్సరంలో కోటి 80 లక్షల రూపాయలు grant చేస్తే ఈ సంవత్సరం కోటి 50 లక్షల రూపాయలు మాత్రమే grant చేశారు. అంతకుముందు కోటి 90 లక్షల రూపాయలు అయితే నిరుటిసంవత్సరం కోటి 80 లక్షలు. ఈ సంవత్సరం కోటి 50 లక్షల రూపాయలు బహుశః వచ్చేసంవత్సరానికి ఇంకా తగ్గుతుందేమో. ఈ లెక్కలు పుస్తకాలలోనుంచితీశానుకనుక correctగాఉన్నాయనేఅనుకొంటున్నాను. ఈరకంగా తగ్గించడానికి ప్రయత్నిస్తే ఈ ప్రాజెక్టు 4వ plan అంతానికికూడ అందుబాటులోకి రాదేమోనని అనుమానముగా ఉన్నది. ఈ సంవత్సరం రు. $1\frac{1}{2}$కోట్లు ఖర్చు అయిన తరువాత రాబోయే రెండు ఏండ్ల కాలంలో 5 కోట్లు రూపాయలైనా దీనికి ఖర్చు పెట్టడానికి పూనుకుంటే తప్ప plan ప్రకారం 65 లోపల ముగియదు. లేకపోతే మరొక 10 ఏళ్ళకాలం ఎగువ కాలవ క్రింద ప్రాంతాలలో ఉండేప్రజానీకం కరువుతో బాధపడక తప్పదు. ఈ సందర్భంలో ఒకవిషయం స్పష్టం చేయకతప్పదు! ఈ ప్రాజెక్టు 1945లో ప్రారంభం అయింది. పెద్దమొత్తం పెడుతున్నాము. ఆ capitalకు కావలసిన returns రావటంలేదు. అంటేకారణం—చాల కుంటినడకతో ఈ ప్రాజెక్టు కొనసాగిస్తూ ఉండడంవల్ల ఆంధ్రదేశ అభివృద్ధి కుంటుపడుతున్నది. ఈ ప్రాజెక్టును 1965కు తప్పనిసరిగా ముగిస్తాము అనే హామి మంత్రివర్గం ఈ రోజుకైనా ఇస్తుందా అని అడుగుతున్నాను. ఆ హామి ఈ రోజువరకు అగుపడడంలేదు. ఎప్పుడో వేసిన estimates ప్రకారం రు. $19\frac{1}{2}$ కోట్లు. అది ఈ రోజు రు. $17\frac{1}{2}$ కోట్లకు

ఎందుకు పోతున్నది. దాని estimate అంతా ఖర్చుపెడితేగాని అది నెరవేరదు. అని చాల బాధ్యతగలపదవులలో ఉన్నవాళ్ళే చెపుతున్నారు. ఆ ప్రకారం 6, 6½ కోట్ల రూపాయలు రాబోయే 2 సంవత్సరాల కాలంలో ఖర్చుపెడితేతప్ప 65 నాటికి ఈ project అమలులోకిరాదు. అందుకు మంత్రివర్గం ఒకస్పష్టమైన నిర్ణయానికిరావాలి. ఏమైనాసరే ఈ ప్రాజెక్టును 65 సంవత్సరానికి ముగించితీరాలి అనేనిర్ణయానికి వచ్చి ఆలాంటిహామి రాయలసీమ ప్రజానీకానికి యివ్వాలి. నిత్యము కరువుకాటకాలకు గురి అవుతున్నవాళ్ళను యింకా ఆ బాధలకే గురిచేయడము భావ్యముకాదు, న్యాయముకాదు. ఇదిచేయాలంటే low level canal క్రిందఉండే అనుభవము తీసుకోవాలి. ప్రాజెక్టుముగిసినా దాని క్రిందఉండే భూమిని సాగులోకి తీసుకరావాలంటే చాల దీర్ఘకాలము పట్టింది. ఆ ప్రాజెక్టుముగిసిన తరువాత 5, 6 ఏళ్ళకుగాని ఎక్కువ భాగం ఆయకట్టు సాగులోకిరాలేదు. ఎందుకురాలేదు అనిపరిశీలిస్తే ఒకవిషయం స్పష్టం అవుతుంది. కాలవముగిసినతరువాత localization ప్రారంభించడం. అక్కడ localizationకు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవడం జరగనందువల్లనే ఈ రోజుకు గాని సంపూర్తిగా ఆయకట్ట సాగులోకి రాలేదు. ఈ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ఎగువకాలవక్రిందఉండే భూమిని సాగుచేయడానికి వెంటనే localization కొరకు చర్యలు ప్రారంభించాలి. ఈ సందర్భంలో ఒకవిషయాన్ని మంత్రిగారిదృష్టికి తీసుకరావాలి. ఈ రోజున Mid Pennar Project ఉన్నది. ఆ reservoir దాదాపు complete అవుతుంది. North canal, South canal లో ఎక్కువభాగంత్రవ్వారు. ఈ సంవత్సరం వర్షం బాగావస్తుందని నమ్ముతున్నాం. నీళ్ళు ఎక్కువగా నిలుస్తాయి. North canal వైపు పూర్తిభాగం South canal వైపు వడియంపేట వరకు వెంటనే భూమిని సాగులోనికి తీసుకరావడానికి వీలు ఉన్నది. అందుచేత ఆ భాగానికి localization పని వెంటనే ప్రారంభిస్తే అదనమైన ఖర్చులేకుండానే new constructions ఏమి అవసరంలేకుండానే South canal లో వడియంపేట వరకు, North canal లో మామలూరువరకు మొత్తంభూమిని సాగులోకి తీసుకు రావచ్చును. నేను అక్కడ ఇంజనీరులను సంప్రదించనప్పుడు రాబోయే సంవత్సరంలోనే North canalలో కనీసం మూడువేల ఎకరాలు సాగుచేయడానికి వీలు అవుతుంది, 4, 5 bull dozers పంపిస్తే ఆపిల్లకాలవకు అవసరమైన డబ్బు grant చేస్తే వర్షం వస్తూనే సాగుచేయడానికి వీలు అవుతుందన్నారు. ఈ పనిని యథాప్రకారంగా కొనసాగిస్తే వచ్చేసంవత్సరానికి South canalలో వడియం పేటవరకు, North canal లో మామలూరు వరకు మొత్తం ఆయకట్టను సాగుచేయడానికి వీలుఅవుతుంది. Localization ముందుగాచేయడంవల్ల ప్రభుత్వానికి వచ్చేనష్టం ఏమిలేదు. High

level canal నుంచి నీళ్ళువస్తూనే సాగుచేయడానికి అవకాశం ఉంటుంది. వెంటనే ఆ కర్తవ్యాన్ని నిర్వహించకపోతే యింకా ఆలస్యం అవుతుందని, దానివల్ల కరువుకు గురి అయిన ప్రాంతాన్ని మరింత తీవ్రంగా దెబ్బతీసినవాళ్ళము అవుతామని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విషయందృష్టిలో పెట్టుకొని localization కు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని వెంటనే పని ప్రారంభించాలని మంత్రిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను. ఈ మధ్యన Engineersతో మాట్లాడినప్పుడు కొన్నివిషయాలు తెలిసినాయి. పెద్ద ఆగిరి, చిన్న ఆగిరి కాలవపైన తక్కువఖర్చుతో ఎక్కువభూమిని సాగుచేయడానికి వీలైన కొన్ని plans ఉన్నాయి. దానినికూడ మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. వివరాలు మంత్రిగారిని కలిసినప్పుడు వారిముందర పెడతాను. అదిజాగ్రత్తగా ఆలోచించమని మంత్రిగారికి చెప్తున్నాను. Minor irrigation projects గురించి ఒకటి మాత్రం స్పష్టంగా కనుపడుతున్నది. ఇంతవరకు మేముయింతడబ్బు ఖర్చుపెట్టాము, రాబోయేసంవత్సరంలో యింతడబ్బు ఖర్చుపెడతాము అని budgetలో ఎక్కడచూసినా ఉంటుంది. ఎంత ఆయకట్టు ఈ సంవత్సరం సాగుచేయాలి అనుకున్నాము, ఎంత ఆయకట్టు సాగులోకి వచ్చినదని ఉంటే ముందు plan వేసుకోడానికి కూడ లాభదాయకంగా ఉంటుంది గాని చూశారా మేముయిన్ని రూపాయలు ఖర్చుపెడుతున్నాము, ఇన్నిరూపాయలు ఖర్చుపెట్టాము అనుకుంటే లాభంలేదు. Minor irrigation క్రింద మూడవపంచవర్ష ప్రణాళికలో 20 కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నారు. గత అసెంబ్లీలో సుబ్బారెడ్డి గారు ఒక వాగ్దానం యిచ్చారు. Minor irrigationలో ప్రత్యేకంగా drought affected areasకు preference యిస్తాము, దానిని దృష్టిలో పెట్టుకొని మేము ఆలోచిస్తాము అని చెప్పారు. Preference యిస్తాము అని చెప్పడంతోటే ఈ పని నెరవేరదు. Drought affected areasకు ఒక master plan వేయాలి. ఏ ఏ projects ఉన్నాయో పరిశీలనచేసి వాటికి estimates తయారుచేయాలి. ఏ projects ఏ సంవత్సరం తీసుకుంటాము అని plan వేయడం, ఆ plan ప్రకారంవాటిని కొనసాగించడానికి పూనుకుంటే తప్ప drought affected areasకు priorities రావు. Drought affected areasలో ఉండే పనులు ముగియవు. అందుచేత ఓపికతో సహనంలో మంత్రిగారు drought affected areasకు ఒక master plan తయారుచేసి ఏ ఏ irrigation projects ఏ సంవత్సరంలో ముగించవలెనో నిర్ణయం తీసుకొని దాని ప్రకారం అవసరమైన డబ్బు కేటాయించి కొనసాగిస్తే తప్ప drought affected areasలో పనులు కొనసాగవు. ఈ సందర్భంలో ఒకవిషయం మంత్రిగారి దృష్టికి తీసుకరావాలి. రోజూఅనేక క్రొత్త projects estimate చేస్తున్నారు. ఈ estimates గుంటూరు technical officeకు పోవాలి. అక్కడనుంచి Hydera–

badకు రావాలంటే దీర్ఘకాలం పడుతుంది. నేను ఈ మధ్య కొంతమంది ఆఫీసరులను కలుసుకుంటె అక్కడనుంచి కాగితాలు యింకోచోటికి పంపడానికి ఆఫీసులచుట్టూ తిరగాలి. ఇట్లా ప్రతిఆఫీసులో 4, 5 రోజులు అక్కడఉండి ;పనిచేయిస్తే తప్ప ఆ paper పైకిరాదండి. మీరుకూడ వెళ్ళి గుంటూరు ఆఫీసులోకూర్చుని నిదానంగా బైటికి పంపించేటట్లు చూడాలనికోరారు. మాములూరు reservoir గత 2½ సంవత్సరాలనుంచి estimateలో ఉన్నది. ఆ సంవత్సరం జిల్లాలో ఈలాంటి projects అనేకం ఉన్నాయి. ఈ మధ్య నేను చల్లపల్లి గ్రామానికి పోయాను. అక్కడ ఉండేచెరువు 800 ఎకరాలు, 900 ఎకరాలు సాగుఅవుతుంది. వర్షంవచ్చిన ప్రతి రోజు ఆ గ్రామంలో ఉండే రైతులంతా వెళ్ళి గొడ్డళ్ళతోను పారలతోను ఆ చెరువును కాపలాకాయాలి. ఎప్పుడు తెగిపోతుందో తెలియదు. గత 7, 8 ఏండ్లగా వాళ్ళు విజ్ఞప్తులు చేస్తున్నారు. సమితులుచేస్తున్నాయి. జిల్లాపరిషత్ చేసినది అయినా దానినిగురించి అడిగేవాడులేడు. ఏమిచేయాలో తోచడంలేదు. ఇలాంటివన్నీ జరుగుతున్నాయి. Drought affected areasకు master plan ఉండాలి. ఆ master planను అమలులో పెట్టడానికి అవసరమైనచర్యలు తీసుకోవాలి. ఈ చర్యలు జయప్రదంగా అమలులోకి రావాలంటే drought affected areasకుఒక technical officeపెట్టాలి. దాని వల్ల పనులు త్వరగా సాగడానికి ఉపయోగపడుతుందనేవిషయం కూడ దృష్టిలో పెట్టుకోవాలి.

ఈ సందర్భంలో ఇచ్చిన ఎలాట్ మెంట్సును జాగ్రత్తగా చూడండి. 61–62 వ సంవత్సరంలో జిల్లాపరిషత్తులకు దాదాపు 62 లక్షల రూపాయిలు కేటాయించారు. అందులో 46 లక్షలు మాత్రమే ఖర్చుఅయింది. 16 లక్షల రూపాయలు మిగిలిపోయింది. అంటే నూటికి 25 రూపాయలు ఖర్చు కాకుండా నిలిచిపోయిందన్నమాట. చెన్నారెడ్డిగారు ఈ అలాట్ మెంట్సును వచ్చేసంవత్సరానికికూడా వాడుకోవచ్చునన్నారు. కాని, అవసరాలెలా నెరవేరుతాయి; ఎప్పుడు ఎలాట్ మెంట్సు వస్తాయో ఇంజనీర్లకుకూడా తెలియదు. అవసరమైనదగ్గర మొదలుపెట్టరు, wastage ఎక్కువగా జరుగుతున్నది. దీనినిగూర్చి ఆలోచించాలని మనవిజేస్తున్నాను. ఆంధ్రప్రాంతంలో ఇరిగేషన్ యాక్టు ఒకటివున్నది. అది తెలంగాణాలో అమలుజరగకపోవడంవల్ల చెరువు ఆయకట్టుదార్లకు చాలా యిబ్బందులు కలుగుతున్నవి. లోపాలు వున్నప్పటికీ, తక్షణమే ఈ యాక్టును తెలంగాణా ప్రాంతంలో కూడ అమలు జరుపవలసినదిగా కోరుతున్నాను. అనంతపురం జిల్లాలో మైసూరు ప్రాంతానికి దరిదాపులలో చాలా అపాయకరమైన పరిస్థితి ఏర్పడుతున్నది. చిత్ర, పెన్నారు నదులు మైసూరు ప్రాంతంలో పుట్టి మా ప్రాంతములో పారుతున్నవి. నేటిపరిస్థితిని బట్టి మైసూరువారు వాటిపై

అనేక కట్టలుకట్టి నీటిని అటువైపుకే మళ్ళించుకుంటున్నారు. బుక్కపట్నంలాంటి చెరువులోకూడ నీరు తక్కువగాయున్నది. పెనుగొండ, హిందూపురం, ధర్మవరం, కళ్యాణదుర్గం తాలూకాలలో చూస్తే చెరువులలో నీరు ఏమీ మిగలడంలేదు. దీనికి కారణం మైసూరువారు వీటిపై చెరువులు అనేకం కట్టుకొనడమే. రాయలసీమలోని అనంతపురం మొదలైన తాలూకాలలో అవసరమైన నీళ్లు అందడంలేదు. ఆ ప్రాంతాల వారుమాత్రం పన్నులు కట్టడంలో మిగతావారికి ఏమీ తీసిపోవడంలేదు. ప్రభుత్వం దీనినొక సమస్యగా తీసుకొని మైసూరువారు చేస్తున్న దాడినుండి అనంతపురం జిల్లా వారిని కాపాడటానికి తగుచర్యలు తీసుకొనకపోతే మొత్తం ప్రాంతమంతా ఎండి పోవలసివస్తుందని మనవిజేస్తున్నాను. జాగ్రత్తగా ఈ విషయాన్ని అక్కడి సభ్యులతో, ఇతరులతో చర్చించవలసిందిగా మంత్రిగారికి తమద్వారా మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంతకుముందే నాకొక వార్త వచ్చింది. విజయవాడ, నెల్లూరు, విశాఖ పట్నం ముఖ్యమైనచోట్ల థర్మల్ స్టేషన్సులో 220 మందికిపైగా వర్కర్సును రిట్రెంచ్ చేస్తున్నట్లు తెలిసింది. ఎందువలన ఈ విధంగా జరుగుతున్నది! అంతేగాక పవర్ ఉత్పత్తి చాలా అధికంగా చేసుకొనవలసిన ఈ సమయంలో థర్మల్ స్టేషన్స్ పనిలేక కాలాన్ని ఎందుకు తగ్గిస్తున్నారు! వర్కర్సును ఈవిధంగా రిట్రెంచ్ చేయకుండా ఇంతకంటే ఎక్కువ కాలం థర్మల్ స్టేషన్స్‌లో పని కొనసాగించి మనరాష్ట్ర అవసరం కొరకైనా పవర్ ఉత్పత్తిచేయడానికి ప్రయత్నించవలసిందిగా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ మధ్య విద్యుచ్ఛక్తి రేట్లు పెద్దఎత్తున పెంచేశారు. మామూలుగా ఆంధ్రదేశంలోని రైతులు దీనివలన కష్టపడడం జరుగుతున్నదనీ, ముఖ్యంగా నిత్యం కరువు కాటకాలకు గురిఅవుతున్న ప్రాంతాలలోని రైతులు మరింత ఎక్కువ కష్టాలను ఎదుర్కొనవలసివస్తున్నదని మనవి జేస్తున్నాను. గడచిన నాలుగైదేళ్ళుగా వర్షాలు లేకపోవడంవల్ల బావులలో నీళ్లు రైతుకు రెండు గంటలుకూడా రావడం జరగడంలేదు. రైతాంగం నీళ్లు లేకపోవడంవల్ల ఈ హార్సుపవర్ పూర్తిగా ఉపయోగించుకొన డానికి కూడా వీలులేకపోతున్నది. అందువలన తప్పనిసరిగా వారు తమ అవసరాలను తగ్గించుకొనవలసివస్తున్నది. అందుకు ప్రభుత్వం అనుమతి యివ్వకపోతే వారు తక్కువ వాడుకొని ఎక్కువ డబ్బు కట్టవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పుడు మా ప్రాంతం రైతాంగం దీనికి సంబంధించి నాకొక జాబు వ్రాశారు. క్షామపీడితమైన రాయల సీమ ప్రాంతాన్ని గమనించవలసిందిగా కోరుతున్నాను. వారికి వర్షాలు లేవు, చెరువులలో నీళ్లు వుండవు. ఏమీ పవర్ వాడుకోకపోయినా డబ్బు చెల్లించమనడం న్యాయమైన విషయంకాదు. ఇట్లాగే అనేకరకమైన పన్నులు వసూలుచేస్తున్నారు. ఈ రైతాంగం గూర్చి సానుభూతితో ఆలోచించి చేయవలసిందిగా కోరుతున్నాను.

బావినుండి విద్యుచ్ఛక్తి వున్నప్పుడు ఏ రైతు పవర్‌ను ఉపయోగించుకొని భూమి సాగు చేసుకోడు ? ఏ రైతూ వృధాగా దున్ని వదిలివెయ్యడని, సౌకర్యాన్ని ఉపయోగించుకొనడానికే ప్రయత్నిస్తాడని చెబుతున్నాను. సోమరిగా వదిలివేస్తారనే వాదన మాత్రం సరియైనది కాదని మనవిజేస్తున్నాను. కనుక ఈ మినిమమ్‌ను రైతు ఉపయోగించేకొరకు వసూలు చేయవలసిందిగా మరొకసారి కోరుతున్నాను. రాయలసీమ ప్రాంతాలలోని ఏ బావిలో పంపు వేసినా రెండుగంటలకంటె నీళ్ళు రావడంలేదు. ఆ క్షామపీడిత ప్రాంతాన్ని దృష్టిలో ఉంచుకుని అక్కడ కన్‌సెషన్ ఇవ్వడానికి ప్రయత్నించవలసిందిగా సుబ్బారెడ్డిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ మూడవ ప్రణాళికాకాలంలో మనకు రావలసిన పవర్ ప్లాంట్సు కొన్నివున్నాయి. బహుశా హైదరాబాదులో గాస్‌టర్బైన్స్, నెల్లూరు థర్మల్ స్టేషన్ మైసూరుప్రభుత్వమేమీఆటంకాలు కల్పించకపోతే హంపీ పవర్‌స్కీము మొదలైనవి వున్నాయి. హంపీ పవర్‌స్కీము యిరకాటమైన పరిస్థితిలో వున్నది. గతంలో దీనినిగూర్చి చెప్పాను. రిజర్వాయరుకట్టి నీళ్లు మళ్ళించాలంటే మైసూరు ప్రభుత్వం అనేకసమస్యలు లేవదీస్తున్నది. హంపీలోని పవర్‌ప్లాంట్సు రెండూ వచ్చేవిధంగా ప్రయత్నించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అప్పర్ శీలేరు విషయమున్నది. ఇది పూర్తిగా మూడవ పంచవర్ష ప్రణాళికలో వస్తుంది. 70, 79 మెగోవాట్లవరకు మూడవ ప్రణాళికలో వస్తుందనుకుంటాను. మొన్న సంజీవరెడ్డిగారు దీనినిగూర్చి చెప్పారు. కేంద్రప్రభుత్వం చిన్నచూపు చూడడంవల్ల, మనరాష్ట్రం జాగ్రత్తగా ప్లాన్ ఔట్‌లేతో ముందుకు పోకపోవడంవల్ల నష్టమైనదని, వారు చెప్పడం కేంద్రప్రభుత్వంపై కొంతవరకు ద్వేషాన్ని తగ్గించడానికి వేసిన ప్రయత్నంలా కనబడుతున్నది.

పరిస్థితి మొత్తంగా చూస్తే ఆంధ్రదేశం పారిశ్రామికంగా అభివృద్ధి కాకూడదని పనికట్టుకొని ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. మొదటి పంచవర్ష ప్రణాళికలో విద్యుచ్ఛక్తికి ఈ రాష్ట్రంలో 25 కోట్లు కేటాయిస్తే, రెండవ ప్రణాళికలో 21 కోటి రూపాయలు కేటాయించడంలో అర్థం మరొకటిలేదు. మొత్తం భారతదేశంలో ఏ రాష్ట్రంలో అయినా విద్యుచ్ఛక్తి కేటాయింపు హెచ్చింపుకు కేంద్రప్రభుత్వం అంగీకరించింది. బెంగాల్‌వంటి ప్రదేశంలో 80 శాతంవరకు రెండవప్లానులో కేంద్రం అంగీకరించింది. మూడవ ప్లానులో కూడ మనకు అన్యాయమే సాగుతోంది. మొదటి పంచవర్ష ప్రణాళికలోనే తుంగభద్ర దగ్గర power station పెట్టాము. దానికి రెండవ ప్రణాళికలో foreign exchange లేదని, మూడవ ప్లానులో కూడ ముగించగలమా లేదా అనే పరిస్థితికివచ్చాము. మనం hydro electric power పైననే ఎక్కువ కేంద్రీకరించాము. Alternative plans ఏమీ లేవు. హింమా

దేశంలో ఏ రాష్ట్రంలో చూచినా థర్మల్ పవర్ ఎక్కువ మోతాదులో వుంది, హైడ్రోపవర్ తక్కువ మోతాదులోవుంది. మనం 4వ ప్రణాళికలో అయినా రెండింటికీ అవసరమైన ప్లానులు వేసుకోవాలి. ఒక్కదానిపైననే నమ్మి లాభంలేదు.

శ్రీ ఎం. బాగారెడ్డి (జహీరాబాద్) :- అధ్యక్షా, దేశం ఈనాడు ఎదురు కొంటున్న పరిస్థితుల దృష్ట్యా ప్రతి పద్దుక్రిందా అంతో యింతో డబ్బు తక్కువ చూపబడ్డది. కాని minor irrigationకు మాత్రం కొద్దిగా హెచ్చించారు. ఇది చాల సంతోషించవలసిన విషయం. కేంద్రప్రభుత్వం ఈనాటికైనా మైనరు ఇరిగేషను ప్రాముఖ్యతను గుర్తించడం సంతోషించవలసిన విషయం. మన రాష్ట్రంలో అసలు 12.50 కోట్లు మైనరు ఇరిగేషనుకు పెట్టితే రివైజుచేసినదాన్ని 20 కోట్ల 9 లక్షలున్నది. 1963–64 బడ్జటులో 2.43 కోట్లు మన రాష్ట్రానికి provide చేస్తే అది 4 కోట్లవరకు పెంచబడింది. శ్రీ సుబ్బారెడ్డిగారు తలచుకుంటే 4 కోట్లు కంటే ఎక్కువ తేగలరనే నమ్మకం అందరికీవుంది. వారెట్లయినా తెస్తారని నేను విశ్వసిస్తున్నాను. 4–5 కోట్ల రూపాయలు వస్తే 20 జిల్లాలలో జిల్లాకు 20 లక్షలకంటె ఎక్కువ వస్తుంది. మా జిల్లాలో మైనరు ఇరిగేషను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును ఇంత డబ్బు ready గావుంది, ఎట్లా ఖర్చుచేస్తారు అంటే scheme లేదంటున్నారు. 4 లక్షల రూపాయల స్కీము శాంక్షను చేయగలమంటున్నారు. సర్వేఅయిన స్కీములు కూడ కొన్ని వున్నాయి. Technical and administrative sanction మాత్రం జరగడంలేదు. మెదక్ జిల్లాలో 1955–56 నుంచి సర్వేఅయిన చిన్నచిన్న స్కీములు restorationకు మెయిన్‌టెనెన్సుకు వున్నాయి. అవి ఎందుకు శాంక్షను కావడంలేదని చూస్తే– రూల్సు, రెగ్యులేషనుకు సంబంధించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సూపరెంటెండెంట్ ఇంజనీరుల attitude కారణంగా కనుపిస్తోంది. మాదుపల్లి టాంక్, ఎలుగు టాంకులకు 1956లో సర్వే అయి estimates తయారైనాయి. అవి 1959 నాటికి S. E Minor Irrigationకు వచ్చాయి. 30 వేల వరకు S.E.కి sanctioning power వుండేది. వారు 30 వేలకంటే 2 లేక 3 వందలు పెంచి Chief Engineerకు పంపించారు. వారు 29 వేలు అవ్వాలికదా, ఎందుకు పెరిగాయి అని తిరిగిపంపించారు. సీరు కారణాలతో— రెండేళ్ళలో rates పెరిగాయని మళ్ళా Chief Engineer కు పంపించారు. ఇంతలో S.E.కి పవర్సు ఎక్కువఅయినాయి. మీ కి powers ఎక్కువ అయినాయికదా, మీరే శాంక్షను చేయండి అని S.E.కి వాపసువచ్చింది. ఈవిధంగా S.E., C.E. Excutive Engineer ఆఫీసులలో ఇవి football తిరిగినట్లు తిరుగుతున్నాయి. తెలంగాణలో 6 డివిజనులకు 6 మంది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఒక S.E. ఇతర staff వుంది. వారి T.A., D.A.లకు అయ్యేటంత ఖర్చయ్యే scheme సర్వే

చేసి శాంక్షను చేస్తున్నారా అనిచూస్తే సంశయమే వస్తుంది. ప్రభుత్వం ఏ డివిజన్ ఎన్ని స్కీములు సర్వే చేసింది, ఎన్ని complete చేసిందని రిపోర్టు తెప్పించి చూస్తే వారి T.A. D.A.లకు అయ్యేటంత స్కీములు కూడ శాంక్షను చేయడంలేదని తెలుస్తుంది. ఒక్క ఎక్జిక్యూటివ్ ఇంజనీరు 7 వేలకంటె ఎక్కువమొత్తంవేసి S.E.కి పంపిస్తాడు. S.E. 1000 గాని, 1500 గాని ఎక్కువవేసి C.E.కి పంపిస్తాడు. ఆ ఇంజనీర్లు తమ burden ఇంకొకరిమీదకు పెట్టే పద్ధతిలో చేస్తున్నారు. అది దేశానికి హానికరంగా ఉంది. Breaches పడ్డ చెరువులు చాలవున్నాయి. Remunerative గా వున్నాయా లేవా అని చూచి 2.5% return లేదని cold storage లో పెట్టడం జరుగుతోంది. ఒకప్రక్క మైనరు ఇరిగేషనుకు ప్రాముఖ్యత ఇవ్వబడుతోంది. ఎలుగేరు, జాడిమల్కాపూర్ టాంకులు 2.5 per cent return రావని రిజెక్టు చేశారు. మెదక్ జిల్లాలో 50 సంవత్సరాలనుంచి ఒక్క కొత్త మీడియం ఇరిగేషను ప్రాజెక్టుకూడ లేదు. సుబ్బారెడ్డిగారు మంత్రి అయినతరువాత 3 లక్షల ప్రాజెక్టు మెదక్ జిల్లాలో శాంక్షనయింది. మొదటిప్లానులో మెదక్ జిల్లాలోని 8 మైనరు, మీడియం ఇరిగేషను ప్రాజెక్టులను include చేశారు. దేవనాగరుహన్డీ, నల్లవాగు, నక్కవాగు, నందివాగు medium irrigation projects include చేశారు. దేవనూరు మొదటి, రెండవప్లానులలో వున్నా ఆగిపోయింది. దానిబదులు సింగూరు ప్రాజెక్టు అని సర్వే చేయబడ్డది. కోటి 60 లక్షల రూపాయలకు estimate వుంది. దేవనూరుకు చాల ఎక్కువ estimate వుండేది. దీనిని 3వ ప్లానులోతీసుకోడానికి వీలులేదని C.E.గారంటున్నారు. ఇది కొత్త ప్రాజెక్టు కానేకాదు. మొదటి ప్లానులోవున్న దేవనూరుకు ఈ సింగూరు ప్రాజెక్టు substitute మాత్రమే. కొత్తదని తీసేయకుండా ఈ విషయం C.W.P.C.కి కేంద్రప్రభుత్వానికి recommend చేస్తే శాంక్షను రాగలదనుకొంటున్నాను. హన్డీ ప్రాజెక్టును మూడవ ప్లానులో తీసేశారు. Estimates తయారైనా యింతవరకు తీసుకోలేదు. దీనినికూడ తీసుకోడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. నారాయణఖేడ్ తాలూకాలో సర్వే కంప్లీటయిన నల్లవాగు ప్రాజెక్టువుంది. అది కేంద్రప్రభుత్వానికికూడ recommend చేయబడింది. ఏవో కొన్ని objections వచ్చి return అయింది. మన ప్రభుత్వం మళ్ళా రికమెండ్ చేసి పంపించినట్లు తెలుస్తోంది. అక్కడ rain fall తక్కువ వుందని, అది drought affected area అని, special situation వుందని వారికి చెప్పవచ్చు. 1.5 per cent return వస్తే శాంక్షను చేయవచ్చునని వారే చెప్పారు. ప్రభుత్వం అట్లా వ్రాస్తే శాంక్షను వస్తుంది. నారాయణఖేడ్ వెనుకబడ్డ తాలూకా. ఈ ప్రాజెక్టు వస్తే దానికి లాభం కలుగుతుందని మనవి చేస్తున్నాను. Lift Irrigation కోసం జహీరాబాద్ తాలూ

కాలో పాంపాడ్, హల్దీ, నారింజ మున్నగునవి అగ్రికల్చర్ శాఖవారు సర్వే చేశారు. సమితులు, జిల్లాపరిషత్‌లు కూడ సర్వే చేయించాయి. Plan, blue print, ఎస్టిమేట్స్ తయారుచేయబడ్డాయి. కాని, ఎవరు వాటిని execute చేయాలనే సమస్య వచ్చింది. అగ్రికల్చర్ శాఖ సర్వే చేశాము కాని డబ్బు లేదంటోంది. Irrigation శాఖ మాకు సంబంధం లేదంటోంది. ఎవరుచేయాలో తొందరగా తేలి పూర్తిచేస్తే అక్కడ లాభం కలుగుతుందని మనవిచేస్తున్నాను. మెదక్ జిల్లాలో సర్వే డివిజను ఎక్జిక్యూటివ్ ఇంజనీరు, ఎక్జిక్యూటివ్ ఇంజనీరు I.V. వేరువేరుగా వున్నారు. సర్వే డివిజనులో ఎక్జిక్యూటివ్ ఇంజనీరు మెదక్ జిల్లా, నిజామాబాబ్ జిల్లా, చూస్తుంటారు. ఇరిగేషను ఎక్జిక్యూటివ్ ఇంజనీరు మెదక్, హైదరాబాదు జిల్లాలు చూస్తుంటారు. ఒక డిస్ట్రిక్టులో హైదరాబాదు జిల్లా పరిషత్తును attend చేయాలి, సమితులను attend చేయాలి, మెదక్ జిల్లా పరిషత్ మీటింగులకు సమితుల మీటింగులకు attend చేయాలి; స్టాన్‌డింగ్ కమిటీలమీటింగులకుకూడా attend చేయాలి. రెండుజిల్లాలలోను ఇవన్నీ attend అయి execution work సరిగా చూడాలంటే time ఉండదు. అందుచేత మెదక్ జిల్లాకు సెపరేట్‌గా Executive Engineer, irrigationకు యిచ్చి హైదరాబాదుజిల్లాకు separate గాను ఇచ్చి సర్వేకు వేరు వేరుగా ఇస్తే బాగుంటుంది. ఆనకట్ట Assistant Engineer, సర్వే Assistant Engineer, Execution Assistant Engineer,—వారందరు జిల్లాలో ఒక్కొక్క తాలూకాకు వెళ్ళినపుడు వేరు వేరుగా తమపని చేసుకురావడమే. వారిమధ్య co-ordination ఉండదు. అలాకాకుండా సబ్ డివిజన్‌లో రెండుతాలూకాలకు ఒక్క Assistant Engineer సర్వేకు, executionకు అన్నిటికి పెట్టుకుంటే జిల్లాఅంతా తిరుగవలసిన అవసరంఉండదు. పనికూడా speedగా అవుతుంది. టి. ఎ. మొదలైనవాటిమీద ప్రభుత్వఖర్చుకూడా తగ్గుతుంది. విద్యుచ్ఛక్తివిషయంలో మెదక్ జిల్లాలో పెద్దప్రాజెక్టులేవీలేవు. ఇంతవరకు ఏవీరాలేదు. నరాజ్ పైన ఒకప్రాజెక్టుతీసుకోవాలని సర్వే చేస్తున్నారు. దానినితొందరగా తీసుకరావాలని కోరుతున్నాను. రోడ్డు breach అయిపోయింది. అక్కడ బ్యారేజి కడితే మూడువేలఎకరాలకునీరుపారగలవని అనుకుంటున్నారు. సిద్దిపేట, జహీరాబాదులలో బావులు ఎక్కువగా ఉన్నాయి. అక్కడ విద్యుచ్ఛక్తి ఎక్కువగాయిచ్చారు. సిద్దిపేటలో ఎక్కువగాయిచ్చినా జహీరాబాదులో సదాశివపేటవరకు 11 కె. వి. వైర్ మాత్రమే ఉన్నది. ఇంకాకొన్ని గ్రామాలకు లైన్ extension అయినది. poles వేయబడ్డాయి. ఇపుడున్న గ్రామాలకే వోల్టేజి సరిపోక రోజూ ఒకటి రెండుమోటార్లు కాలిపోతున్నాయి. ఇపుడు లైన్సువేసి polls వేసినగ్రామాలకే విద్యుచ్ఛక్తి ఇవ్వలేని పరిస్థితులున్నాయి. సదాశివపేటనుంచి జహీరాబాదువరకు 33 కె. వి. లైన్ కంప్లీటు చేసి సబ్‌స్టేషన్ ఉంటేనే లాభం అవుతుంది కానిలేకపోతేకాదు. మంజీరా

వాటర్ సప్లయిస్కీము కూడా దీనితో link అయివున్నది. అందువల్ల 33 కె. వి. లైన్ కంప్లీట్ చేసి సబ్ స్టేషన్ పెట్టించి గ్రామాలకువిద్యుచ్ఛక్తి ఇస్తే వ్యవసాయానికి లాభం అవుతుందని మనవి చేస్తూవిరమిస్తున్నాను.

డా. క్టర్ కె. నాగన్న :-(అచ్చంపేట) :-అధ్యక్షా, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రిగారు ప్రతిపాదించిన డిమాండును బలపరుస్తూ నేనుకొన్ని విషయాలు ప్రభుత్వదృష్టికి తీసుకురాదలచుకున్నాను. బడ్జెటు సమావేశాలలో ప్రతిసారి ప్రతి సభ్యుడు తననియోజకవర్గానికి సంబంధించిన విషయాలు మనవి చేసుకోవడం, తరువాత ఎక్కడివక్కడే ఉండడం సాంప్రదాయంగా జరుగుతోంది. మహబూబ్ నగర్ జిల్లా అచ్చంపేటతాలూకా నానియోజకవర్గం. అది ఏజన్సీఏరియా. నీటిసౌకర్యాలుకాని విద్యుచ్ఛక్తి సౌకర్యాలుకాని వ్యవసాయానికి సంబంధించి ఏ ఇతరసౌకర్యాలుకాని అక్కడి ప్రజలకు లేవు. నూటికినూరుపాళ్ళు వ్యవసాయవృత్తిపై జీవించే ప్రజలువారు. చెంచు, లంబాడీ మొదలైనజాతుల వారందరు ఉన్నారు. ఏ జెన్సీబ్లాకుకూడాఅయినది. విద్యుచ్ఛక్తి సౌకర్యాలు ఇస్తేనేకాని అక్కడిప్రజలు జీవించడం కష్టమని అందుచేత విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కలిగించాలని పిటీషన్లు పెట్టుకొని ఉన్నారు. ఇంతవరకు ఏమీజరుగలేదు. అమ్రాబాదా చాలా వెనుకబడినప్రాంతము. మైనర్ ఇరిగేషన్ చెరువులు కొన్నివున్నా సక్రమంగా పనులుజరగడంలేదు. బావులనుండి తోడాలన్నా కష్టంగాఉంది. అచ్చంపేటకు current వచ్చిఉండె దానినుండి అమ్రాబాదాకు విద్యుచ్ఛక్తి సరఫరాచేయాలని మనవిచేసుకున్నారు. సర్వేఅయినది. నేరుగా అచ్చంపేటనుంచి విద్యుచ్ఛక్తిసప్లయిచేస్తామని అంటారుకాని ఇంతవరకు ఏమీలేదు. మేము ఏమిచెప్పినా ఎక్కడఉండేది అక్కడేఉంటోంది. ఇప్పటికైనా విద్యుచ్ఛక్తి మంత్రిగారు విద్యుచ్ఛక్తి అత్యవసరమైనచోట్లు పరిశీలించి ఇస్తేబాగుంటుదని మనవి చేస్తున్నాను. చెరువులు, నదులు ఉండేచోట్ల విద్యుచ్ఛక్తి సప్లయిచేస్తున్నారు' వారికిఇవ్వకూడదనికాదు. ఏజలాధారంలేని స్థలాల్లో విద్యుచ్ఛక్తి, నీటిపారుదల సప్లయిచేస్తే ప్రజలు జీవించడానికి అవకాశాలుంటాయి. అచ్చంపేటకు 24 గంటలు కరెంటువచ్చినా ప్రక్కనున్న ఇతరగ్రామాలకు వ్యవసాయానికికూడా కరెంటులభ్యం కావడంలేదు. నేను ఎన్నిసార్లు ఇంజనీరు ఆఫీసుకుపోయి మనవిచేసుకున్నా ఇంకా పరిశోధనలలోనే ఉన్నారుకాని సప్లయిమాత్రములేదు. అచ్చంపేటతాలూకాలోని అనేకగ్రామాలవారు విద్యుచ్ఛక్తికావాలని కోరుతున్నారు. కల్వకుర్తితాలూకా రఘుపతిపేటకు కరెంటు ఇస్తామనిసర్వేచేశారు. కాబట్టి అటువంటి వెనుకబడిన ఏజెన్సీప్రాంతాలలో బీద తాలూకాలకోసం జలాధారములను ప్రభుత్వముకలిగించితే

ప్రజలందరూ క్షేమంగా ఉంటారు. వారి ప్రభుత్వాన్ని కొనియాడుతూ ఉంటారని మనవి చేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ పి. శేషావతారం :-(నరసాపురం):—అధ్యక్షా, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి డిమాండులను ఆమోదిస్తూ డిమాండులో చూపించబడిన ఖర్చు దాఖలావచ్చే స్కీముల యొక్క పరిస్థితులను చూసుకున్నప్పుడుమాత్రం గోదావరి డెల్టాలయొక్క ప్రాంతాలకు మాత్రం నిరాశజనకంగా ఉందని చెప్పక తప్పడంలేదు. అఖిలభారతంలో ఆంధ్ర దేశం ఎలాంటిచిన్నచూపు చూపబడుతోందని బాధపడుతున్నామో ఆంధ్రదేశంలో గోదావరిడెల్టాలు అట్టి చిన్నచూపు చూడబడుతున్నాయని భావించబడుతుంది. కారణం ఏమంటే గోదావరిమీద ఏనాటినుంచో రామపాదసాగర్ ప్రాజెక్టు అనుకున్నాము. అదిఎక్కడా మనకంటికి కనపడడంలేదు. ఇచ్ఛపల్లి అనుకున్నాం, మచ్చుకు కనపడడంలేదు. మరి, ఇప్పూరువద్దడాము నిర్మాణము అనుకున్నాము. అది సులభసాధ్యం. 24 కోట్ల రూపాయలైతే 20 అడుగుల పునాది జరిగే ప్రదేశంలో రెండువైపులా బ్రహ్మాండమైన పర్వతాలు నిలచిఉండేచోట కడితే 10 లక్షల ఎకరాల భూమి రెండుపంటలు సలక్షణంగా పండేఅవకాశం ఉంది. భూమిలో ఉండే ఏవిని పోకుండా పండటంద్వారా అక్కడఉండే ప్రతిఎకరానికి సుమారు నాలుగు మొదలు ఆరు బస్తాలవరకు ధాన్యం ఎక్కువగాపండే అవకాశంఉంది. సకాలంలో ఊడ్పుని ఫలితముగా "చేతిలో ఉన్నపనకంటె చేలోఉన్నపన ముదురు" అనే సామెత ప్రకారం ఇంకో 5—6 బస్తాలు ఎక్కువపండించే అవకాశంఉంది. అంతేకాకుండా చప్పున ఊడ్పులు కోతలు అయిపోయినతరువాత రెండవపంటకు సిద్ధంచేయడానికి తగినసమయం భూమి విశ్రాంతితీసుకోవడం ఫలితముగా బలముచేకూరుతుంది. తద్రీత్యా రెట్టింపుపంట సాధించడానికి అవకాశంఉంది. 40 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు అధికంగా ఉత్పత్తిచేసి, తక్కువఖర్చుతో యివ్వగలిగే సాధన సదు పాయాలను ఇందులో ప్రస్తావించకపోవడం దురదృష్టం. పెద్ద పెద్ద విషయాలకు పోయి హెచ్చుమొత్తాన్ని దీర్ఘ కాలానికిగాని ఫలితంరాని విషయాలకు ఖర్చుపెడు తున్నాంకాని వెనువెంటనే ఫలితాలను చేకూర్చేవి తక్కువఖర్చుతో ఎక్కువపంట సాధించేవి హెచ్చురివిన్యూను తెచ్చిపెట్టే సాధనసదుపాయాలను మనం విస్మరించడం గాని చిన్నచూపుచూడడంగాని న్యాయంకాదని మనవిచేస్తున్నాను. అదేవిధముగా పశ్చిమగోదావరి జిల్లాలో కొల్లేరుస్కీము 1942లో ఒకసారి **investigation** చేసి పథకం రూపొందించబడినది. 60 లక్షల రూపాయల పథకం అనిచెప్పారు. 300 చదరపుమైళ్ళవైశాల్యం ఉన్న రెండులక్షల ఎకరాల భూమిని సాగులోకితీసుకొని రావడమేకాకుండా మంచిఫలితాలను ఇచ్చేస్కీము కొల్లేరుచెరువు గర్భంలోనే 50వేల

five years and have earned remission to be given permanent second crop zone." మొదటి సూత్రం ప్రకారం చూస్తే మొదటిపంటపూర్తిగాపోయి రెండవపంటమీద మాత్రం ఆధారపడే ప్రాంతాలు లేదా రెండవపంట పూర్తిగా పోయిన చవుడు భూములకు ఈ ప్రకారంగా ఉన్న categoryలోఉన్న భూమలన్నీ కూడ రెండవపంట యొక్క permanent cropలోకి రాకుండాపోయే ప్రమాదం ఈ మొదటివిషయంలో ఉంది, రెండవ పేరాచూస్తే "......All special rotaion areas to be converted either into permanent second crop or biennial rotation depending on whether it satisfied the condition of No. 1 specified above......"

5 సంవత్సరాలలో 3 సంవత్సరాలకుమాత్రమే remmission ఇచ్చిన ప్రాంతాలుగా దృష్టిలో పెట్టుకొని, permanent zone లో వుండడానికి అర్హత కలిగి వున్నప్పటికి నీటిని సప్లయ చేసే సాధన సదుపాయాలు లేక special rotation లో చేర్చిన భూములను తిరిగి తీసుకొనివచ్చి biennial rotation లో చేర్చే ప్రమాదము దీనిద్వారా వస్తున్నదని మనవి చేస్తున్నాను. "As much biennial area as possible be converted into biennial zone."

మంచిభూములను తీసుకొనివచ్చి పేదభూములతో సమానముగా చేర్చి biennial zoneలోచేర్చే పరిస్థితి వుంది. తత్ రీత్యా పేదభూములన్నీ permanent zone నుంచి విముక్తి కావడము, మంచి భూములు వెనుకబడ్డ భూములతో సమానముగా సౌఖ్యాన్ని అనుభవించే పరిస్థితి కల్గడము జరుగుతున్నది. ఇది చాలా అందోళనకరమయిన పరిస్థితి. కొన్ని సందర్భాలలో అన్యాయము జరిగినదనే అపోహ వారికి వుంటే వాటిని తిరగ తోడాలనే అభిప్రాయము కల్గడము న్యాయము కాదు. అన్యాయము జరిగినదని అభిప్రాయము వున్నచోట వాటిని తొలగించే అవకాశము తీసుకోవాలి తప్ప 3 డెల్టాలలోని యావత్తు ఆయకట్టులో వున్న పేదభూములను గురించి దురదృష్ట కరమయిన పరిస్థితులలో ఆలోచించడము చాల ప్రమాదకరమయిన విషయమని మనవి చేస్తున్నాను. అక్కడ కొల్లేటిస్కీమ్ను లేవు. ఆనకట్ట బాగుచేతలు లేవు. బ్యారేజిస్కీము గురించి ఏమీ ఆలోచన లేదు. ఉభయ గోదావరి జిల్లాలలో మురుగునీటి పారుదల సౌకర్యమయినా చేసినట్లయితే ఎక్కువపంట పండడానికి అవకాశము వుంటుంది. అదీ లేదు. పన్నులు ఇచ్చుకొనడములో ఎక్కువవారము. పన్నులు వేయించుకొనడములో ఎక్కువవారము. రక్షణనిధి ఈ జిల్లాలనుంచి సుమారు ఒక కోటిరూపాయలు వచ్చినది అని అందరికి తెలిసినదే. ఆంధ్రదేశము భారతదేశానికి ధాన్యాగారము అయితే ఈ జిల్లాలు ఆంధ్రదేశానికి అన్నపూర్ణవంటి ప్రాంతాలు. ఈ ప్రాంతాలు suffer అయి

నది అంటే ఆంధ్రదేశమే దురదృష్టకరమైన పరిస్థితులలో పడిందనే విషయాన్ని గుర్తించుకొని, localisation scheme విషయములో ఇచ్చిన సూచనలను పునఃవిమర్శ చేయాలని కోరుతూ శెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. అప్పారావు (కైకలూరు) :– అధ్యక్షా, P. W. D. శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తున్నాను. నదీజలాల తగాదా విషయములో బాగా పరిజ్ఞానము వున్న విశ్వనాధముగారు, గోపాలకృష్ణయ్యగారు, స్వపక్షమునుండి ఓబుల రెడ్డిగారు మాట్లాడినతరువాత, స్థిరచిత్తుడయిన మన ముఖ్యమంత్రిగారు, కార్యదక్షుడైన ఇరిగేషను శాఖామంత్రి వున్నపుడు ఈ subject పైన అదనముగా ఏమీ మాట్లాడ దలచుకోలేదు. వారిని బలపరచడమే మన అందరి కర్తవ్యము. కొల్లేరు ప్రాంతానికి సంబంధించిన drainage విషయముగురించి 4మాటలు చెప్పదలచుకొన్నాను. ఇరిగేషను పదము, డ్రెయినేజి పదము ఖాయముచేసి ఈ శాఖను పిలిచినట్లయితే బాగుంటుందని అనుకొంటున్నాను. ఈ డ్రెయినేజి విషయము గత 8 సంవత్సరాలుగా కర్నూలులోను, హైదరాబాదు సభలలోను అనేక సభలలోను అనేకసార్లు చెప్పివున్నాను. దీనికి తగిన ప్రాధాన్యత ఇవ్వడములేదు. ఇరిగేషన్ విషయము డెల్టావారు మాట్లాడితే కొంచెము పేలవముగా వుంటుంది. రాయలసీమలోను, తెలంగాణాలోను వేలాదిమైళ్ళు రాళ్ళు, రప్పలతో నిండివుండి నీటిబొట్టులేని ప్రాంతము వున్నపుడు కృష్ణా, గోదావరి నీటితో సస్యశ్యామలం చేసుకొని ముందుకు వెళ్ళిన ప్రాంతాలవారు గోదావరి ప్రాంతములోను, కృష్ణా ప్రాంతములోను వున్న లోట్లు చెబుతూవుంటే కొంత పేలవముగా వుంటుంది. Tail end ప్రాంతాలలో బాధలు పడుతూ వుంటాము. ఉప్పుటేరు, కొల్లేరు ప్రాంతాలు శివారుప్రాంతాలు అవడమువల్ల సకాలములో నీరు అందక అనేక బాధలకు లోనగుతూ వుంటాము. అసలే నీరులేని ప్రాంతాలతో పోల్చుకొని జూన్, జులై, అగస్టులలో నైనా నీరు అందుతుందని మిగిలిన మిత్రులు చెప్పవచ్చు. కాబట్టి దానిజోలికి పోదలచుకోలేదు. Drainage విషయము మూడు భాగాలుగావుంది. బుడమేరు డైవర్షన్ స్కీమును పూర్తి చేసివున్నారు. దాని ఫలితము అనుభవించడానికి ప్రాప్తి లేకుండా వుంది. డైవర్షన్ విధానములోని లోటు అని అనను. పెద్ద వరదలు వచ్చినపుడు ఆశించినంతగా ఉపయోగపడడములేదు. క్రిందటి సంవత్సరము బుడమేరుకు బ్రహ్మాండమైన వరదలు వచ్చినవి. తమ్మిలేరు, ఎర్రకాలువ వరదలు కొల్లేటిలో పడినవి బుడమేరు వరదవల్లనే ఎన్నో వేల ఎకరాలు జలమయమై పోతూవుంటే వీటన్నింటివల్ల ఎంత ఆస్తి నష్టము, ఎంత పశునష్టము వచ్చినదో వేరే చెప్పనక్కరలేదనుకొంటాను. ఎర్రకాల్వ నీరు కొల్లేటి నీరు బయటకుపోకుండా అడ్డుపడడమువల్ల కొల్లేరుప్రాంతములో విపరీతమయిన నష్టము జరుగుతున్నది. అనేక స్కీమ్సు వేశారు. సంజీవరెడ్డిగారు P. W. D.

మంత్రిగా వున్నపుడు ఆ రెండు ప్రాంతాల M.L.As. కలెక్టర్లతో కైకలూరు ట్రావలెర్సు బంగళాలో conference జరిపించివున్నారు. కొల్లేరు నీటిని సముద్రములోకి తీసుకొని పోయే ఉప్పుటేరును వంకరలు తీయడము, వెడల్పు చేయాలని నిర్ణయము చేయడము జరిగినది. ఉప్పుటేరుకని ప్రారంభించి 10 లక్షలు ఖర్చుపెట్టారు. అది పూర్తికాలేదు. దాని ఫలితముగా 1959లో వరద నష్టానికి గురిఅయ్యాము. ప్రభుత్వ లెఖ్ఖల ప్రకారం మాస్తే 50 వేల ఎకరాలకు రెమిషన్ వచ్చినది. సుమారు ఒకకోటి రూపాయల నష్టము వచ్చింది. గతసంవత్సరం అంటే 1962లో 30 వేల ఎకరాలకు నష్టము కల్గినది, వేలాది ఎకరాలకు partial damage జరిగింది. 20 బస్తాలు పండేది 10 బస్తాలు 10 పండేది 5 బస్తాలు పండినవి. వరద వచ్చినపుడు యస్. ఆర్. అప్పారావుగారు అక్కడకు వచ్చారు. తాలూకా కచేరి కాంపౌండులోకి నీరు వచ్చినది. బుడమేరుకు కట్టలు పోయాలని, ఉప్పుటేరుకు వంకరలు తీయాలని కోరుతున్నాను. అనేక కాలువలు మేము త్రవ్వకొన్నాము. కాని పోలరాజు డ్రైన్ అనే పెద్ద మురుగు కాలువ త్రివ్వటం జరగలేదు. దానికి కట్టలుకూడా లేవు. రానురాను కొల్లేరులో పడే చోట సన్నమైంది. పైనుండి వెడల్పుగావుండి కొల్లేరులో కలిసేచోట సన్నంగా వుండటంవల్ల పెద్ద వరదలు వచ్చినప్పుడు అది వేలకొలది ఎకరాలను పొట్టన పెట్టుకొంటున్నది. 70, 80 లక్షల పెట్టుబడితో ఉప్పుటేరు పనిచేస్తే, 20, 30 లక్షలతో చిన్నచిన్న మురుగుకాల్వల మరమ్మతు చేస్తే తరువాత ప్రభుత్వ ఖజానాకు శిస్తు రూపంలో డబ్బు రావటానికి అవకాశం ఉంది. తక్కువ పెట్టుబడి పెట్టితే ఎక్కువ ఆదాయం రావటానికి అవకాశంవుంది. అందువల్ల దీనిని నిర్లక్ష్యం చేయకుండా పని ప్రారంభించవలసిందని కోరుతున్నాను. కోట్లు కావలసినచోట లక్షలు పెడితే పని జరుగకపోగా చేయి జారిపోతుందని సుబ్బారెడ్డిగారు చెప్పారు. నిజమే. ద్రవ్యభావం వల్లకాని పనులు కాకపోవచ్చు కాని కోట్లు కావాలని మేము అడగటంలేదు. లక్షల రూపాయల పెట్టుబడితో కోట్లకొలది వచ్చే నష్టాన్ని రాబట్టుకోవచ్చు. ప్రభుత్వ ఖజానాకు ఆదాయం ఎక్కువ వస్తుంది. అందువల్ల ఇరిగేషన్‌తో పాటు డ్రైన్స్‌కు కూడ ఖర్చుపెట్టాలని సవినయంగా మనవిచేస్తున్నాను. ఈనాడు మనం టాక్సులు బాగా పెంచుకొంటున్నాము. 3, 5, 7 తరాల లోపు వారిపై వున్న శిస్తులు ఈనాడు 27½కు పెరిగింది. ముఖ్యమంత్రిగారు చెబుతూ హైలెండ్ లాండ్స్‌కు, సలైన్‌లాండ్స్‌కు ఎక్కడ వర్తిస్తుందో అక్కడ కొంత రిలీఫ్ ఇస్తామని వారు చెప్పినందుకు వారిని అభినందిస్తున్నాను. అంతమాత్రాన రైతాంగం సంతోషపడదు. ముఖ్యంగా డ్రైన్స్‌కు సంబంధించిన వ్యవహారాలు పూర్తిచేస్తే వారు 27½ ఇవ్వటానికి కూడా వెనుకాడరు. పి. డబ్ల్యు. డి. మంత్రిగారు ఒకసారి అర్థరాత్రివేళ చాలా అవస్థపడి కైకలూరు రావటం జరిగింది. అప్పుడు వారు కొల్లేరు, ఉప్పుటేరులను బాగా చూసివుండలేదు.

అందుచేత మరల ఒకసారి అటు పర్యటించవలసిందిగా కోరుతున్నాను. బి. గోపాల రెడ్డిగారు, సంజీవరెడ్డిగారు, నరసింగరావుగారు రెవిన్యూ మంత్రిగారు గతంలో నాలు గైదుసార్లు ఆ ప్రాంతాలు పర్యటించారు. వారు ఎన్ని చెప్పినా ఏదీ ఆచరణలో పెట్ట లేదు. కార్యదక్షులైన ఈ పి. డబ్ల్యు. డి. మంత్రిగారు దీటన్నింటినీ ఆచరణలో పెట్ట వలసిందని వినయపూర్వకంగా కోరుతున్నాను. సెకండ్ క్రాప్ లోకలైజేషన్ గోదావరి డెల్టాలో జరిగింది. కృష్ణా డెల్టాలో కొద్దిరోజులలో చేయబోతున్నారని విన్నాను. అది ముదావహమైన విషయం. ఈనాడు ఉన్నచోట్లనే ఉండటం, లేని చోట్ల అసలు లేకపోవటం జరుగుతున్నది. లోకలైజేషను చేస్తున్నందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. ఈ లోకలైజేషను స్కీమ్స్ ప్రారంభించేటందుకు బాధ్యులైన ప్రజాప్రతినిధులనేగాక అక్కడ ఉన్న పంచాయితి సమితి అధ్యక్షులను కూడ సంప్ర దించిన తరువాతనే వారి ప్రిపోజల్స్ బైటపెడితే బాగుంటుందని నేను మనవి చేస్తున్నాను. లోకలైజేషన్ ప్రిపోజల్స్ కానివ్వండి, సెకండ్ క్రాప్‌కు వాటర్ కానివ్వండి, పి. డబ్ల్యు. డి. వారు కొన్ని ప్రపోజల్స్ తయారుచేసి ఏదో సమయంలో ఏదో కాన్ఫరెన్స్ జరిగే సమయంలో అక్కడ చదవటం, వాటినిగురించి ఆలోచించే వ్యవధి కలెక్టర్‌కు, తహశిల్దారుకు లేకపోవటం, ఏమైనా లోట్లు ఉంటే వాటిని సవరించ టానికి మంత్రి చుట్టూ తిరగటం మొదలైన ఇబ్బందులన్నివున్నాయి. కాబట్టి ముందుగా స్థానిక ప్రతినిధులతో సంప్రతిస్తే బాగుంటుంది. అలాచేస్తే చేసిన కాన్ఫరెన్సులోనే ప్రజలముందు ఆ ప్రపోజల్స్ పెడితే కొంతఅన్యాయం మొదట్లోనే సవరించటానికి వీలుం టుంది కనుక అలా చేయాలని మంత్రిగారిని కోరుతూ నాకీ అవకాశం ఇచ్చిన మీకు నా ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. నారాయణస్వామి (పొదిలి) :- అధ్యక్షా, ఈ రోజు ఇర్రిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ మాకు సంబంధిం చిన ఒకటి రెండు విషయాలు తమద్వారా వారిదృష్టికి తీసుకురాదలచుకొన్నాను.

నాగార్జునసాగరు మొత్తం ప్రాజెక్టు మా జిల్లాకు ఎక్కువ ఉపయోగకరంగా ఉంటుందని ఇప్పటివరకూ మేము అనుకొంటున్నాము. కాని ఇప్పుడు ఉండే పరిస్థితి చూస్తుంటే నాగార్జునసాగరు రెండవదశ వుంటుందా లేదా అనేది అనుమానంగా ఉందని, లేదా ఆ సమస్య వాగ్వివిదాలలో ఉన్నట్లు తోస్తున్నది. ఒకవేళ రెండవ దశ అనేది లేకపోతే గుంటూరుజిల్లాలోని పొగాకు పండే ప్రాంతాలను మొదటి దశ క్రింద వచ్చేటట్లుగా చూడాలని కోరుతున్నాను. ఫారిన్ ఎక్చేంజ్ దృష్ట్యా కూడా మనం పొగాకును ఎక్కువగా పండించటం చాలా అవసరమని అందరకూ తెలిసిందే. అందువల్ల నెల్లూరుజిల్లాలో మూసి మొదలు పాలేరుమధ్య ఉండే ప్రాంతాలను కలప

గల్గితే మూడు తాలూకాలకు నాగార్జునసాగరుయొక్క ఫలితం నెల్లూరుజిల్లాకు దక్కుతుంది. అది చేయకపోతే ఏ ప్రాజెక్టు కట్టినా ఆ ప్రాంతానికి వచ్చే అవకాశంలేదు. అందుచేత తప్పకుండా దీనికోసం తప్పక ఖర్చు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. నాగార్జునసాగరు పేరుతో కొన్ని చిన్న నీటివనరులకు ఎస్టిమేట్సు వేయకుండా నిలుపుదల చేస్తూ వచ్చారు. నాగార్జునసాగరు యొక్క రెండవ ఫేజ్ విషయం కొంత వరకూ తేలింది కనుక ఇప్పటికైనా ఆ ప్రాంతంలో ఉండే చిన్న నీటి వసతులకు అభ్యంతరం చెప్పకుండా కనీసం 1.5 రిటరన్ వచ్చినా అవన్నీ చేయవలసిందిగా కోరుతున్నాను. చిన్న నీటి వనరులు ఇన్వెస్టిగేషన్ అయిన తరువాత శాంక్షన్ కావటానికి కనీసం రెండు సంవత్సరాలు పడుతోంది. అసిస్టెంట్ ఇంజనీరు ఇన్వెస్టిగేట్ చేసి సూపరింటెండెంట్ ఇంజనీరు లెవెల్‌కు వచ్చేసరికి ఎవరైనా దానివెంబడే తిరిగి పని జరుపుకొంటూ పోతేనే 6, 7 మాసాలు పడుతోంది. మా కాన్‌స్టిట్యుయన్సీకి సంబంధించి దుంగేరు వాగు ఎస్టిమేషను ఎనిమిది మాసాలక్రిందట జరిగితే వారంరోజుల క్రిందట చీఫ్ ఇంజనీరు వద్దకు వచ్చినట్లు తెలిసింది. ఒక స్కీమును అమలు జరపటానికి ప్రయత్నాలు మొదలుపెట్టినా ఎప్పటికి పూర్తి అవుతుందో తెలియని పరిస్థితి వుంది. అలాకాక ఎస్టిమేట్సు అయిన స్కీములను వెంటనే అమలు జరిపి త్వరగా పూర్తి అయ్యేటట్లు చేయాలని కోరుతున్నాను. అవసరమైతే ఇన్వెస్టిగేషనుకొరకు గాని, ఇంకా దేనికొరకైనాగాని అదనంగా స్టాఫ్ వేసైనా సరే పనులు త్వరగా అయ్యేటట్లు చూడాలని కోరుతున్నాను. ఈ మధ్య ఇరిగేషను సమితులకు అప్పగించినట్లు తెలుస్తున్నది. అది సమితులకు అప్పగించటం అంటే వాటిలో రాజకీయాలకు స్థానం కల్పించినట్లే అవుతుంది. ఉపయోగకరమైన అవసరమైన చెరువులను కానీ, మరి ఏ ఇరిగేషను కార్యక్రమాలను వారు చేపడతారని అనుకోటానికి వీలులేదు. చెరువులు పి. డబ్ల్యు. డి. క్రింద వుంటే కొంత ఆలస్యమైనా సక్రమంగా కావటానికి అవకాశంవుంది. ఇప్పుడు జిల్లా పరిషత్తులకు, సమితులకు అప్పగిస్తే గ్రూప్ తత్వంలో పడి వారివారి మనుష్యులకోసం, వారి పార్టీకోసం అయితేనే ఉపయోగం వున్నా లేకపోయినా వారికి సంబంధించిన పనులు చేస్తారు కాని వారికి వ్యతిరేకంగా వుండేవారి ప్రాంతాలలో అవసరమైన కార్యక్రమాలు కూడా, పనికివచ్చే కార్యక్రమాలనుకూడా పనికిరాదనే పరిస్థితి ఏర్పడుతుంది.

వాళ్ళకుకాని వారికి సంబధించినదైతే, వాళ్ళకువ్యతిరేకులైన వారికి సంబధించినదైతే, అది పనికివచ్చేదిఅయినాసరే, పనికి రాదనేస్థితికి వస్తుంది. అందువల్ల అవసరమైతే, 50 ఎకరాల లోపల ఉండేచెరువులను పూర్తిచేసినతరువాత, వాటిని maintain చేయవలసిందని వాళ్ళకు ఇవ్వడం సబబుగాని, అంతకుమించి ఈ చెరువులను వాళ్ళకు

ఇవ్వడంగాని, లేక చిన్న చెరువులైనాసరే, investigate చేయడంగాని, execute చేయడంగాని, P. W. D. క్రింద ఉండడమే బాగుంటుందని నా అభిప్రాయము. ఇక Electricity విషయంలో, ముందుకువచ్చిన ప్రాంతాలుగా బాగా భాగ్యవంతులు ఉండే ప్రదేశంలోనే ఈ Electricity ఇవ్వడం అనేది ఇప్పటివరకు జరుగుతున్నది. ఇప్పుడు మంత్రిగారు ఒక పద్ధతిని ప్రవేశపెడుతున్నారు. ఇకమీదట జరగబోయే స్కీమ్సుకు ఎవరుఅయితే ఆ స్కీముఖరీదు అంత loan ఇస్తే వారికిని, లేక మూడవవంతు విరాళం యిచ్చినవారికిని ప్రాధాన్యత ఇవ్వబడుతుందనే ఒక policy చూపించినారు. బాగానేఉంది. ఇప్పటిదాక ఏ ప్రదేశాలైతే భాగ్యవంతంగా ఉంటే, ప్రభుత్వములో పలుకుబడికలిగిఉంటే, electricity యొక్క ఫలితములు పొందగలుగుతున్నారో, ఆ ప్రదేశాలలో ఉన్నవారికే ఇదిఇంకా ఉపయోగపడుతుంది తప్పితే మెట్టప్రాంతాలలో భావులమీద ఆధారపడి వ్యవసాయంచేసుకోనేచోట్ల, అక్కడ electricity నిజంగా ఎంతో అవసరం ఉన్నప్పటికి, అటువంటిచోట్ల ఈ పద్ధతిప్రకారం ఆ సౌకర్యం పొందటానికి వీలులేదు. ఎందుకంటే ఏ స్కీములోఅయినా ఒకచోటనుంచి ఒక చోటికి line వేయాలంటే, 3, 4 లక్షలకు estimate వేస్తారు. ఈ estimate మొత్తానికి, ఆయాగ్రామాలలో 50, 60 భావులకు అది కావలనిఉంటె, అక్కడ అందరిని భరించమంటె తలకు 3, 4 వేలు loanగా ఇవ్వాలంటే, అదిజరిగేపనికాదు. అందువల్ల ఈ పద్ధతి, ఇదివరకే ఈ electricity ఫలితమును అనుభవిస్తున్నటువంటి భాగ్యవంతమైన ప్రదేశాలకే ఇంకా ఎక్కువగా ఉపయోగపడుతుందని చెప్పవలసి యున్నది. అందువల్ల దీనికి loan float చేయడం మంచిది. అయితే ఈస్కీము క్రింద కాకుంటే, మొత్తంమీద ఎక్కడైతే, ఎవరైతే electricity వల్ల ఆదాయము పొందుతున్నారో వాళ్ళ దగ్గరనుంచి loan float చేసి ఎక్కడైతే electricity అవసరమో అక్కడ ఖర్చుపెట్టడం మంచిది. ఇంతవరకు, భాగ్యవంతమైనవారు, బాగా పలుకుబడిగలవారు మాత్రమే ఆ ప్రదేశాలలో electricity అవసరముండినా లేక పోయినా, ఈ electricity యొక్క సదుపాయాలను పొందగలిగారు. ఎక్కడైతే నిజంగా అవసరమున్నదో అటువంటి మెట్టప్రాంతాలు, బీద ప్రాంతాలు అట్లాగే మిగిలిపోయి ఉన్నాయి. వాటిని కావాలనేటప్పటికి, ప్రభుత్వము ఈ పద్ధతిని loan గాని, విరాళముగాని ఇచ్చినచోట్లకే ప్రాధాన్యత ఇస్తామనే పద్ధతిని తీసుకువచ్చారు. సమితులలో, జిల్లాపరిషత్‌లలో ఇస్తున్నారుకదా ఆ విధంగా పనిఅయితే సమితులలో జిల్లాపరిషత్‌లలో భావులకొరకుగాని, roads వేయటంకొరకుగాని estimate చేయడము, అందులోనాల్గవవంతు విరాళంగా ఇస్తామని statement ఇవ్వడము జరుగుతూ ఉన్నది. కాని వాస్తవంగా ఆ estimate చేసినదాంట్లో 50% మాత్రమే పనిజరుగుతున్నది. ¼th contribution క్రింద జరిగిపోతుంది. ఇంకొక ¼th ఇతర

ఖర్చుల క్రింద జరిగిపోతున్నది. అందువల్ల ఎవరికేమీ ఇబ్బందిలేదు. ఎవరు ఏమీ ఇచ్చేపనిలేదు. ఇట్లా గేజరుగుతున్నదిగాని, ఏ సమితిలోగాని, జిల్లాపరిషత్ లోగాని విరాళంగా ఇస్తామని వాగ్దానం చేసినడబ్బు ఎవరైనాసరే ఇచ్చిందేమీలేదు. అట్లా ఎవరైనా ఇచ్చిఉంటారని నాకు నమ్మకంకూడలేదు. ఎందుకంటే, అట్లాజరుగుతున్న పనులు ఏమీలేవు. అటువంటి estimates లేవు. ఏమిజరుగుతుంది.? Wire, poles అయినా ప్రభుత్వము supply చేస్తుందని; అందువల్ల రైతులు శ్రమదానంలోగాని, ఇంకొకరూపములోగాని ఏ మాత్రం సహాయం చేయడానికి వీలుంటే, రైతులుఏదైనా చేసుకోడానికి వీలుందేది. మూడవవంతైనా, నాల్గవవంతైనా ఆ విధంగా పెట్టడానికి వీలుందేది. ఇందులో ఆ విధంగాఏమీ వీలులేదు. కాకపోతే స్థంభాలు పాతవచ్చు. కాని అది ఎంతోపనికాదు. ఒక line వేయాలంటే, ఒకనూరుమంది కూలీలు 4 రోజులలో పాతేస్తారు. అందువల్ల, శ్రమదానంవల్ల మూడవవంతు చెల్లించుకొంటా నన్నా వీలులేకుండా ఉన్నది. అందువల్ల ఈ స్కీముల ఖరీదు ఎక్కువైతే అప్పుగా ఇస్తారో లేక one-third of the amount విరాళంగా ఇస్తారో అక్కడే ఇస్తాము అనేటటువంటి పద్ధతి ప్రకారంఅయితే, వాస్తవంగా మెట్టప్రాంతాలలో భావులమీద ఆధారపడి వ్యవసాయం చేసుకొనేవాళ్ళకు electricity వచ్చే అవకాశం కన్పడటం లేదు. అందువల్ల ఆ పద్ధతిని మార్చవలసిందిగా మంత్రిగారిని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎ. కృష్ణయ్య :-(వెంకటగిరి):-అధ్యక్షా, Irrigation మంత్రిగారు ప్రవేశపెట్టిన demandను బలపరుస్తూ నేను కొన్నిసూచనలు మీద్వారా వారికి చేయ దలచుకొన్నాను. మనము మూడవ ప్రణాళికలో ప్రవేశించినాము. ఆంధ్రరాష్ట్రము ముఖ్యంగా వ్యవసాయానికి ప్రసిద్ధిచెందిన రాష్ట్రము. అటువంటి ఈ రాష్ట్రానికి ముఖ్య ఆధారమైనటువంటి 1, 2 నదులు, అనగా కృష్ణా, గోదావరి, ఈ నదులనీటి పంపకం విషయంలో పేచీపడి ఈ రోజు 3 కోట్ల 30 లక్షల ఆంధ్రులయొక్క భవిష్యత్తు అంతాకూడ ఆ పేచీ పరిష్కారంమార్గంమీద ఆధారపడి ఉన్నది. అటువంటి సమయంలో, కేవలం మాజిల్లావారము చాలాకాలంగా నాగార్జునసాగర్ right channel వస్తుందని, తద్వారా సోమశిలవస్తుందని, జిల్లాలోని దక్షిణ తాలూకాలలో అంతా నీటికొరత తీరుతుందని ఎక్కువగా ఆశపెట్టుకొన్నాము. అటువంటి ఆశ నెరవేరే సమయం ఆసన్నమయ్యేటప్పటికి, ఇటువంటి విపత్తువచ్చింది. అందుచేత ముఖ్యంగా నాతోటి శాసనసభ్యులు కోరిన కోరికకూడా జరగటం అసంభవమని నిజంగా జిల్లాలోఉండే ప్రజలందరికి నిరుత్సాహంగా ఉన్నది. ఇటువంటిసమయంలో నా నియోజకవర్గంలో చిన్న నీటివనరులను గురించి చెప్పడం ధర్మమని నేను భావిస్తున్నాను.

మూడవ ప్రణాళికలో చేర్చబడిన స్వర్ణముఖి left channelకు పైగా కావలమందార స్కీమును, కలవకుంట స్కీమును వీటిన్నైనా మంత్రిగారు దయతో ఆలకించి అందులో చేర్చడానికి సహాయంచేయాలని మనవి చేస్తున్నాను. మా ప్రాంతమంతా back ward area కాబట్టి నీటి స్కీముక్రింద సాగుదల అయ్యే భూములు చాలా తక్కువ. అంతాకూడ చెరువులమీద ఆధారపడి ఉన్నది. ఎప్పుడో పూర్వము జమిందారీకాలంలో ఆ చెరువులు repair చేయబడినవి. చెరువులుమాత్రం repair చేయబడినవి. గాని వరవలు repair చేయడంఎప్పుడూజరగలేదు. ఆ వరవలు repair చేయకపోతే, అవినిండే అవకాశంలేదు. Minor irrigationలో,వరవలకుమాత్రం 15% contribution చెల్లించనిదే వాటిని repair చేయడంజరగదనిప్రభుత్వానికి ఒకపద్ధతి ఉన్నది. అటువంటప్పుడు, ఆ రైతులు అనైక్యతవల్లనో, పేదరికమువల్లనో, చైతన్యంలేకనో, ప్రతిచెరువుకు ఆ వరవలు repairs కావడం జరగలేదు. అందువలన ప్రతిచెరువుక్రింద ఉండే రైతాంగం ప్రతి సంవత్సరం కరువుకు గురి కావలసివస్తున్నది. అందుచేత ఈ 15 percent contribution అనేది ఆ పనులు పూర్తిచేసినతరువాత ఆ రైతుల దగ్గరనుంచి వసూలు చేసుకోడం మంచిదని నేను మనవిచేస్తున్నాను. ఉదాహరణకు వెంకటగిరికి సంబందించినచెరువుకు ఆ supply channelకు estimate 40 వేలు అయినందున, దానికి సరిఅయిన contribution పూర్తిగా వసూలుచేయనిదే, ఆపనికి పూనుకోలేదు. ఇప్పుడు ఆ collection పూర్తిఅయిపోయినది. ఈ మధ్యనే ఆ పని ప్రారంభించారు.

అయితే 1951 నుండి ఈ చెరువులన్నీ మైనర్ ఇరిగేషన్ డిపార్టుమెంట్ తాలూకా వ్యాపితంగా రిపేర్ చేయించారుకాని, వెంకటగిరి చెరువుమాత్రం మొన్ననే రిపేర్ చేయించటానికి తగు ఉత్తరువు ఇచ్చారు. దాని విషయంలో జాప్యం ఏర్పడుతున్నది. కంట్రిబ్యూషన్ సిస్టమ్ తొలగించాలని నేనువారికి మనవిచేస్తున్నాను. నా కాన్‌స్టిట్యుయన్సీకి సంబంధించిన సైదాపురం ఫిర్కాలో ముఖ్యమైన పెద్ద నీటి వనరులకు అందుబాటులోలేని పెద్ద గ్రామాలు ఏడెనిమిది ఉన్నవి. కుంటికాలువ అనేది ఆగ్రామాలమీదుగా పోతున్నది. దానికి చిన్నడామ్ కడితే, ఆ ఏడెనిమిది గ్రామాలకు నీటి సౌకర్యం కలుగుతుంది. అందుకు ప్రభుత్వానికి అక్కడ రైతుల తరఫున ప్రత్యేకంగా ఒక రిప్రజెంటేషన్‌లో నేను కూడ అధికారులను కలుసుకొని చెప్పాను. ఇప్పటికీ ఈవిషయంలో తగు చర్యలు తీసుకొన్నట్లు కనబడదు. అటువంటి ప్రాంతంలో చిన్న చిన్న నీటివనరులు కల్పించటం అవసరమని మనవి చేస్తున్నాను. కైవల్యనదికి ఎలిగండి ఏరుదగ్గర అలపాయి రివర్స్ స్కీము అని ఒకటి మూడు సంవత్సరాలక్రితం నిర్మాణము మొదలు పెట్టి ఇప్పటికి పూర్తికావస్తున్నది. అయితే మా దురదృష్టవశాత్తు అది కొద్దిపాటి వర్షాలకే బ్రీచ్ అయింది. అందువల్ల అది రైతులకు

ఏమాత్రం ఉపయోగంగా లేదు. ఇకమీదటనైనా అధికారులు ఎక్కువ శ్రద్ధతీసుకొని, ఆస్కీమ్సు నిర్మించే కంట్రాక్టర్స్‌పై ప్రాపర్ సూపర్‌విజన్ ఏర్పాటు చేసి, అవి సక్రమంగా పూర్తిచేయించి, ఆ ప్రాంతంలోని రైతులకు వ్యవసాయ అభివృద్ధి కొరకు తోడ్పడాలని మనవి చేస్తున్నాను. కోటాలవాగు అనే స్కీము చాలా రోజుల క్రిందట ప్రారంభం కాబడింది. పనికూడ పూర్తయినది. కాని దానివల్ల ఏ మాత్రం లాభం లభించటం లేదు. నేను తెల్పిన స్కీము లన్నీ మంత్రిగారు మనసులో ఉంచు కొని తగు సహాయపడగలరని విశ్వసిస్తూ ఈ అవకాశం ఇచ్చిన తమకు కృతజ్ఞతలు తెలుపు కొంటున్నాను.

శ్రీ కె. రంగదాస్:–(కొల్లాపూరు) అధ్యక్షా, గా. పవర్ అండ్ ఇరిగేషన్ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్స్ బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచు కొన్నాను. వారు ప్రవేశపెట్టిన డిమాండ్స్‌లో తెలంగాణానుండి ఆదాయం 45 కోట్ల రూపాయ లు ఉన్నట్లు చూపించారు. వారు ప్రవేశ పెట్టిన ఇరిగేషన్ డిమాండ్‌లో పోచంపాడు ప్రాజెక్టు నిమిత్తం 50 లక్షల రూపాయలు మిగులు ఉంటే, ఆ మిగులు అట్లా ఉంచి, తెలంగాణా రీజినల్ కమిటీ ఫండ్ నుండి 50 లక్షల రూపాయలు కోరటంలో మంత్రిగారి యొక్క ఉద్దేశ్యం ఏమిటో బోధపడటంలేదు. తెలంగాణాలో 4 కోట్ల రూపాయలు ఏవైతే మిగులు ఉన్నదో, అది జనరల్ ఫండ్‌కు చేర్చాలనేది ప్రభుత్వఉద్దేశ్యం కాబోలు. తెలంగాణా ఆదాయంలో మిగులు ఉన్న 4 కోట్ల రూపాయలలో నుంచి పోచంపాడుకు 50 లక్షలు కావలసివస్తే కేటాయించు కొని, మిగతా మూడున్నర కోట్ల రూపాయలు చాలా వెనుకబడిఉన్న తెలంగాణా ప్రాంతానికి మైనర్ ఇరిగేషన్ కొరకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. "ఘర్ ఘర్ మె దివాలీ—మేరీ ఘర్ మె అంధేరా— అన్న సామెతగా మా ప్రాంతం జాగీర్ ప్రాంతంగా ఉండి, చెరువులు కుంటలు మరమ్మతులు కాకుండా చాలా వెనకబడి ఉన్నప్పటికీ, పన్నులు మాత్రం అధికంగా చెల్లిస్తున్నారు. గోరుచుట్టుపై రోకలిపోటు అన్న సామెతగా ఇప్పుడు మనం పెంచిన అధికభూమి శిస్తువల్ల జాగీర్దారీ ప్రాంతంలో ఇంకా అధికంగా పన్ను చెల్లించవలసి వస్తున్నది. మా మహబూబ్‌నగర్ జిల్లాలో జాగీర్ ప్రాంతాల్లో మెట్టభూములకు ఎకరానికి 1¼ రూపాయలు వరకు కూడ చెల్లించవలసిన దుస్థితి ఏర్పడింది. మా ప్రాంతంలో ఎలాంటి ఇరిగేషన్ సౌకర్యాలు లేవని చెప్పటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఒకటి రెండు తాలుకాలలో, కోయిలసాగర్, రాజోలిబండస్కీము సరళాసాగర్ వంటి కొన్ని చిన్న చిన్న స్కీములు మాత్రం ఉన్నవి. మిగతా తాలుకాలలో ఎలాంటి మైనర్ ఇరిగేషన్ స్కీములు కూడ లేవు. కనీసం

మా మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న వాగులకు ఆనకట్టలు చిన్నచిన్న ప్రాజెక్టులు అయినా కట్టవలసిందని దాదాపు ఎనిమిది, పది సంవత్సరాలనుండి ప్రభుత్వం దగ్గర మొరపెట్టుకోవడం జరుగుతున్నది. కాని ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వెనుకబడిన ప్రాంతాలు ఎప్పటికి వెనుక బడిఉంటూ, అభివృద్ధి చెందిన ప్రాంతాలు ఇంకా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో—ఎవరైతే ఎక్కువ అల్లరి, ఆందోళన చేస్తారో వాళ్లకే సౌకర్యాలు కలుగుతాయా—అని అనుకోవలసిన దుస్థితి ఏర్పడు తున్నది. మా మహబూబ్‌నగర్ జిల్లాలోని వాగులపై ఆనకట్టలు చిన్న తరగతి రిజర్వాయర్స్ కట్టటానికి అవకాశాలు ఉన్నవి. మంత్రిగారు దయచేసి వెంటనే వాటిని చేపట్టటానికి ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను.

మొదటి, రెండవ పంచవర్ష ప్రణాళికలలో కొల్లాపూర్ తాలూకాకు చెందిన లక్ష్మణసాగర్ ప్రాజెక్టు చేర్చబడింది. శ్రీశైలం ప్రాజెక్టు వస్తుందనే కారణంచేత, దాంట్లో సబ్‌మర్జ్ అవుతుందని దానిని తొలగించివేశారు. దానికి కేటాయించిన డబ్బుతో అదే తాలూకాలో బలపాలవార ప్రాజెక్టు దిల్దాతిప్ప ప్రాజెక్టు– ఈ రెండూ నిర్మించవలసిందని 8, 10 సంవత్సరాలనుండి ప్రభుత్వానికి మొరపెట్టుకోవటం జరుగు తున్నది. నేను 8, 10 సంవత్సరాలనుండి ఆ ప్రాజెక్టుల కొరకు పైరవి జరుపు తున్నప్పటికీ– వాటి విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవటంలేదు. వాటికొరకు నాచేతనైనంత పైరవీ చేస్తూనే ఉన్నాను. ఆ పైరవి నాకంటె మించినదిగా ఉన్నది. కాబట్టి మంత్రిగారు సహృదయంతో వాటి నిర్మాణానికి తోడ్పడవలసిందిగా కోరు తున్నాను. లంబాడీలు, చెంచులు, చాలా వెనుకబడిన తరగతులవారు జీవించే ఆ తాలూకాలను దృష్టిలో పెట్టుకొని, దయతో ఆ రెండు తాలూకాలలో ప్రాజెక్టులు మంజూరుచేయిస్తారని ఆశిస్తున్నాను. చిన్నచిన్న వాగులపై ఆనకట్టలు నిర్మించటానికి గాను కొన్ని స్కీమ్సు డిపార్టుమెంటు దృష్టికి తేబడినవి. అవి ఇంతవరకు కాలేదు. మంత్రిగారు వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని మా తాలూకాకు, జిల్లాకు న్యాయం చేకూర్చాలని ప్రార్థిసున్నాను. తెలంగాణా ప్రాంతంలో ప్రజలు మూడోవంతు కంట్రిబ్యూషన్ చెల్లించి ఎలక్ట్రిసిటీ తీసుకోమంటే– అది "ఎలక్ట్రిసిటి మేము మీకు ఇవ్వము" అనే దానికి మారుపదంగా– ఈ కంట్రిబ్యూషన్ ఇవ్వాలనేది మంత్రిగారు ప్రవేశపెట్టినట్లు ఉన్నది. తెలంగాణాలో మాత్రం ప్రజలు ముందుకువచ్చి మూడో వంతు కంట్రిబ్యూషన్ చెల్లించి మేము ఎలక్ట్రిసిటీ తీసుకొంటామనే స్థాయిలోలేరు. ఏ గ్రామానికైనా ఎలక్ట్రిసిటీ తీసుకురావాలంటే, కనీసం లక్ష రూపాయలైనా ఖర్చు చేయవలసివస్తుంది. లక్ష రూపాయలలో మూడవవంతు రు. 33 వేలు చెల్లించమంటే– తెలంగాణాలో ఏ గ్రామంలోకూడ ప్రజలు అందుకుసిద్ధంగా ఉంటారని నేను అనుకోను.

ఒక బావికి రెండువేల రూపాయలుఖర్చుపెట్టవలసినచోట మూడోవంతు కంట్రిబ్యూషన్ చెల్లించాలంటేనే ప్రజలు గోలపెడుతున్న పరిస్థితులలో– తెలంగాణాలో మూడోవంతు కంట్రిబ్యూషన్ ఇచ్చి, ప్రజలు ఎలక్ట్రిసిటీ తెచ్చుకోవాలంటే– అది శక్తికి మించిన మాట. మంత్రిగారు భాగ్యవంతమైన కొన్నిజిల్లాలకొరకు ఆ పథకం (ప్రజలు మూడోవంతు కంట్రిబ్యూషన్ ఇవ్వాలనేది) పెట్టారేమోగాని– మా తెలంగాణా ప్రాంతానికి మాత్రం అది పెట్టవద్దని మనవిచేస్తున్నాను. మంత్రిగారు తెలంగాణాను ఒక ప్రత్యేకదృష్టితో చూసి, తమ ప్రాంతపుస్థాయికి తీసుకువస్తారని ఆశిస్తూ ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి. రామారావు (చేవెళ్ళ) : అధ్యక్షా, మన రాష్ట్ర నీటిపారుదల శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన demands ను నేను బలపరుస్తున్నాను. Budget general discussion అయిన తరువాత ముఖ్యమంత్రిగారు ప్రాజెక్టులగురించి ఎంత చెప్పవలెనో అంత చెప్పారు. మనరాష్ట్రం అన్ని రాష్ట్రాలకన్న వెనుకబడిఉన్న సంగతి మన అందరికి బాగా తెలుసు. Electricity ఎప్పుడు అభివృద్ధి అవుతుందో అప్పుడే మన agriculture అభివృద్ధి, industries యొక్క అభివృద్ధి, మనదేశం అభివృద్ధి కావడానికి మార్గం ఏర్పడుతుంది. కేంద్రప్రభుత్వం Techno Economic Survey అని అనేక ప్రదేశాలలో చేసినది. అందులో Techno Economic Survey, Andhra Pradesh అనే Blue print కూడ ఉన్నది. ఈ report చదివితే మన ఆంధ్ర దేశానికి గొప్ప భవిష్యత్ ఉన్నదని, ఎన్నో resources ఉన్నాయని తెలుస్తుంది. 1961 నుంచి 1971 వరకు అది వ్రాయబడింది. అప్పుడు భారతదేశంలో ఎంతో ముందంజ వేయడానికి మనకు మార్గం ఉన్నది. చుట్టుప్రక్కల దేశాలకన్న ముందుకు పోయి, భారతదేశంలో రెండవస్థానంలోనో మూడవ స్థానంలోనో ఉంటాము. ప్రతివారికి దేశాభిమానం ఉంటుంది. అదే ప్రకారంగా రాష్ట్రాభిమానం ఉంటుంది. అదే ప్రకారంగా జిల్లా అభిమానం ఉంటుంది. నేను నా జిల్లా విషయాలు కొన్ని ప్రభుత్వ దృష్టికి తేవాలి అనుకుంటున్నాను. నేను హైదరాబాద్ జిల్లాయొక్క ప్రతినిధిని. మన రాష్ట్రంలో అన్ని జిల్లాలకన్న హైదరాబాద్ జిల్లా అధమస్థితిలో ఉన్నదని, ఇది అంటరాని జిల్లా అని ఇదివరకు Deputy Chief Minister గా ఉన్న రంగారెడ్డిగారు అనేవారు. ప్రభుత్వం కేటాయించిన major, medium projects యొక్క budgetను జిల్లాలవారీగా చూస్తే మా జిల్లాయొక్క పరిస్థితి చాల దుఃఖకరంగా, చాలవిచారంగా ఉన్నది. తెలంగాణా ప్రాజెక్టులన్నీ study చేశాను. తెలంగాణలో ప్రాజెక్టుల development కొరకు రు. 35,42,00,000 ఉన్నది. అందులో అదిలాబాద్ జిల్లాకు, అక్కడి పోచంపాడు, కడం మొదలైనటువంటివి ఉండడంవల్ల,

రు. 20,54,00,000 చిల్లర కేటాయించారు. నల్లగొండకు, పెద్దప్రాజెక్టు upper pennar project ఉన్నది, రెండుకోట్ల చిల్లర ఈ ప్రకారంగా కేటాయించారు. First, Second, Third planలలో ఈ డబ్బు ఖర్చు అయింది. ఖర్చు కాబోతుంది. ఈ మూడు planలలో, irrigation facilities కొరకు గాని, medium projects కొరకుగాని, హైదరాబాద్ జిల్లాలో 44 లక్షల రూపాయలలోనే నిలబడి ఉన్నది. రంగారెడ్డిగారు శ్రీ సంజీవరెడ్డిగారి హయాములో cabinetలో ఈ జిల్లా సంగతులు చెబితే ఈ జిల్లాకు ప్రత్యేకంగా 80 లక్షల రూపాయలు district developmentకు ఇవ్వాలని అనుకున్నట్లుగా నాకు తెలిసింది. అందులోనుంచి 20 లక్షల రూపాయలు ఇచ్చారు. తక్కినది ఇవ్వలేదు. మళ్ళీ నిలబడిపోయిందని తెలిసింది. వెలుతురుక్రింద చీకటి ఉన్నట్లుగానే ముఖ్యపట్టణానికి తగులుకొని ఉన్నది ఈ జిల్లా, ఈ జిల్లా ఇదివరకు నైజాముకు జేబిడబ్బుగా చూడటంవల్ల ఈ జిల్లాలో development కాలేదు. ఈ జిల్లాకు జంట చెరువులు ఉన్నాయి. ఉస్మాన్ సాగర్ అని హిమాయత్ సాగర్ అని. ఈ జంట చెరువులు ఉండటం వల్ల ప్రాజెక్టులు కట్టడానికి గాని, కుంటలు చెరువులు మరమ్మత్ కుగాని మార్గం లేకపోయింది. ఈ జిల్లా అన్ని జిల్లాలకన్న వెనుకబడిఉన్నది. బావులు నిర్మాణం కాలేదు. నీళ్ళు తీసుకోలేము. పొలాలకు పెట్టుకోలేము, కనుక special staffను నియమించి ఈ జిల్లాకు కావలసిన డబ్బు, electricity యిచ్చి ఈ జిల్లాను కూడ ఇతర జిల్లాలతో సమానంగా చేయవలెనని ఇరిగేషన్ మినిస్టర్ గారిని, ప్రభుత్వమును ప్రార్థిస్తూ విరమించుకుంటున్నాను.

*Sri V. Ramaswami Reddy* (*Punganoor*) :- Mr. Speaker, Sir, while rising to support the Demands moved by the hon. Minister for Irrigation and Power, may I just bring the following for consideration of the Government. Some of the big projects are under execution now. But I think we have got to depend more on the smaller projects, like minor irrigation works, which have got to be improved very much. The zamindari areas have been badly neglected, and most of the tanks are in a bad state and all the channels have broken. All these have got to be repaired. The one river in Chittoor district is the only source for our irrigation purposes. And the one way of improving our irrigation is to stop the water of that river getting out, by constructing anicuts here and there so that

there may be stoppage of water. That is the only way we find of improving our district.

Then, Sir, I would like to speak about electricity. When all the ryots have got agreements with the department for supply of power for agricultural purposes, a circular letter is issued from the department to all the consumers to the effect that the terms and conditions are altered. I do not see any reason why these terms and conditions should be revised more often. I am sure, Sir, villagers and specially agriculturists, are finding it very difficult to cope even with the present rates. Every consumer, whether he consumes energy or not, has to pay elctricity charges at the rate of Rs. 5/– per H. P. every month. At the present moment, the ryots are paying at 8 nP per K. W. for agricultural supply. We have been paying, say, 9 nP, 8 nP or 6 nP whereas now we are asked to pay 8 nP for all. Only the minimum charges have been increased from Rs. 20 to Rs. 45/ per H. P. I am sure this is far too high. In these districts though we depend for nine months for irrigation on our channels or rivers or tanks, for the remaining three months we depend on these little pumpsets which serve as standbys in the three summer months when we do not have sufficient water in the wells. Now, the minimum has been raised from Rs. 20 to Rs. 45 per H. P. Mr. Speaker, Sir, permit me to say that the ryots have got to leave off their pumpsets and sell away their lands. Again, some of the rates on meters have been increased, and application forms have got to be stamped Three Rupees and Five Rupees. Service charges have been increased; charges for renewing missing seals and cut-out meters have also been increased. I do not see any reason why all these should be done now, because Electricity department is no business

concern. We have to give all facilities on the agricultural side and we do not need any profits. If, as our hon. Minister has been saying that there has been heavy loss on the electricity side, something must be done, or probably current must be supplied to the agriculturists at a subsidised rate: and this subsidy should be made good by the Agriculture Department to the Electricity Department. That is the only way of helping our districts and making the ryots happy. Otherwise, it may be difficult for the ryots, and they may have to sell away their pumpsets and stop agriculture. And that would be a ruin for the country. Thank you, Sir.

*Mr. Speaker*:- The House will now adjourn and meet at 8–30 a. m. tomorrow.

The House then adjourned till Half Past Eight of the clock on Wednesday, the 13th March, 1963.

1–30 P. M.